


చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**Voice of the leader**

పట్టభద్రుల లో ఆంధ్రప్రదేశ్ అత్యధికంగా 35.1 శాతం నిరుద్యోగిత నమోదైంది. అవినీతి, విఫలమైన సిఎం ద్వారా, ప్రభుత్వ ప్రాయోజిత ఉగ్రవాదం ద్వారా కంపెనీలను తరిమికొట్టిన ఫలితం ఇది. లక్షలాది యువకుల భవిష్యత్ ను నాశనం చేస్తున్నారు.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# వైసీపీ అడ్డాలో చంద్ర (ద్రు) నిప్పులు



వైసీపీ అధినేత సొంత జిల్లా కడప గడ్డపై తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సింహనాదం చేశారు. పార్టీ శ్రేణులు చంద్రబాబుకు బ్రహ్మరథం పట్టాయి. దారిపొడవునా మహిళలు, యువకులు ఘనస్వాగతం పలికారు. తెలుగుదేశం పార్టీ జోన్ 5 సమీక్షా సమావేశంలో చంద్రబాబు అధికార పార్టీ పై తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. కడపలో మంగళవారం జరిగిన ఈ సమీక్షా సమావేశంలో 35 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని పార్టీ శ్రేణులు విస్తృత స్థాయిలో పాల్గొన్నాయి. వివేకా హత్యకేసులో చోటుచేసుకుంటున్న పరిణామాలు పై చంద్రబాబు

**కడప గడపలో చంద్రబాబుకు బ్రహ్మరథం**
**టార్గెట్ పులివెందుల దిశగా కార్యాచరణ ప్రారంభం**
**అగ్నికి వాయువులా బీటెక్ రవికి జతగా భూమిరెడ్డి**
**వివేకా హత్యలో వెలుగుచూస్తున్న వాస్తవాలు.. విస్తుపోతున్న జనం**

ప్రశ్నించారు. వివేకా హత్యలో వాస్తవాలు ఒక్కటొక్కటిగా వెలుగు చూస్తుండడంతో అప్పటివరకు ఆ ప్రాంతంలో పెత్తనం చలాయించిన నాయకుల నిజస్వరూపం తేటతెల్లమైంది. కడప ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర రెడ్డిని అరెస్ట్ చేసిన సమయంలో పార్టీ వర్గాల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురుకాగలదని III లో



## వివేకా హత్య కేసు ... పెద్ద కేస్ స్టడీ

చంద్రబాబు నాయుడు

**రాష్ట్రంలో ధర్మం, న్యాయం లేవా?**
**వివేకా కేసు దేశమంతా ప్రచారం చేయాలి**
**కష్టాల్లో వున్నవారికి టిడిపి జండా ఒక భరోసా**
**వైనాట్ పులివెందులను సాధ్యం చేయొచ్చు**
**బాబాయిని చంపిన వారు భవిష్యత్ ఆశాజ్యోతులా?**
**కడప జోనల్ సమావేశంలో చంద్రబాబు**



ప్రపంచంలోని పోలీస్ అధికారులకు, న్యాయవాదులకు, మర్డర్ చేసే వారికి వివేకా హత్యకేసు ఒకపెద్ద కేస్ స్టడీ అని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు చెప్పారు. ముక్కలు ముక్కలుగా నరికి, గుండె పోటుగా, రక్తపువాంతులుగా చిత్రీకరించడానికి ప్రయత్నించారు. చివరకు సాక్షుల్ని కూడా బెదిరిస్తు న్నారు.సీబీఐని కూడా బెదిరించే స్థితికి వచ్చారు. రాంసింగ్ అనే అధికారి ని బెదిరించి ఆయనపై తప్పుడు కేసులు పెట్టి, అరెస్ట్ వారెంట్ ఇచ్చారు. II లో

## అబ్బాయిలిద్దరికీ చంచల్ గూడా జైలు ఖాయం

నారా లోకేష్ వెల్లడి

- సిబిఐ దెబ్బకు ప్యాలెస్ లో కూర్చుని వెంట్రుకలు పీక్కుంటున్నాడు
- నాడు బాబాయిని చంపి, నేడు క్యారెక్టర్ ను చంపేస్తున్నారు!
- కథలెన్ని చెప్పినా గూగుల్ టేకవుట్ కు చిక్కిన జగన్ డ్రామా ట్రూప్
- ఒక్క ఛాన్స్ తో రాష్ట్రాన్ని అడ్డంగా దోచేస్తున్న లూటీ మోహన్
- ఆలూరులో గుమ్మనూరు సోదరుల కబ్జాలు, సెటిల్మెంట్లు
- వలగొండ బహిరంగసభలో యువనేత నారా లోకేష్

ఒక బాబాయ్ ని చంపిన కేసులో ఇంకో బాబాయ్ జైలుకి వెళ్లడం. అది కూడా జగన్ జైలు చంచల్ గూడాకి వెళ్లడం ఖచ్చితంగా దేవుడి స్క్రిప్టే నని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఘాటువ్యాఖ్యలు చేశారు. ఆలూరు నియోజకవర్గం వలగొండ క్రాస్ వద్ద యువగళం పాదయాత్రలో భాగంగా ఏర్పాటుచేసిన బహిరంగసభలో యువనేత లోకేష్ మాట్లాడుతూ వివేకా హత్య కేసులో జగన్ డ్రామా ట్రూప్ చిన్న లాజిక్ మిస్సైయింది. వివేకా గారిని ఒప్పిస్తే అవినాష్ ఎంపీ అవుతాడు. వివేకాని చంపేస్తే నేరస్తులు అవుతారు. ఇంత చిన్న లాజిక్ ఎలా మిస్ అయ్యావ్ జగన్. అరు IV లో









కడప పెద్ద దర్గాలో మంగళవారం రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు, టిడిపి నాయకులు.

చైతన్యరథం

# ఉత్సాహంగా సాగుతున్న యువగళం పాదయాత్ర



యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 74వరోజు ఆలూరు నియోజకవర్గంలో ఉత్సాహంగా ముందుకు సాగుతోంది. అడుగడుగునా మహిళలు యువనేతకు హారతులు పట్టి నీరాజనాలు పలికారు. మండుటెండల్లో సైతం వివిధ వర్గాల ప్రజలు యువనేతను



కలిసి సమస్యలు విన్నవించారు. పల్లె దొడ్డి లో లోకేష్ ని కలిసిన మహిళలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేశారు. గ్రామంలో రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ అధ్వానంగా ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. తాగునీటి



సమస్య తో ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు తెలిపారు. యువనేత లోకేష్ మాట్లాడుతూ... టీడిపి హయాంలో గ్రామాల్లో 25 వేల కిలోమీటర్ల సిసి రోడ్లు



వేసాం. ఇప్పుడు జగన్ పంచాయతీ నిధులు కాజేసి కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం లేదు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే మీ గ్రామంలో ఉన్న తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం. డ్రైనేజ్ ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు. దేవనకొండలో ప్రజలు, కార్యకర్తలు,





నాయకులు యువనేతకు ఘన స్వాగతం పలికారు. లోకేష్ ని చూసేందుకు మహిళలు, యువత, వృద్ధులు పెద్దఎత్తున రోడ్లపైకి వచ్చారు. అందరినీ ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలు తెలుసుకున్నారు. నిత్యావసర సరుకుల ధరలు, విద్యుత్ ఛార్జీలు, పన్నులు విపరీతంగా పెంచారు. చెత్త పన్ను కూడా ముక్కు పిండి వసూలు



చేస్తున్నారని మహిళలు వాపోయారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పన్నుల భారం తగ్గిస్తాం. నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తామని హామీ ఇచ్చారు. దేవనకొండలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించి తమ సమస్యలను యువనేత దృష్టికి తెచ్చారు.



టీడిపి అధికారంలోకి వచ్చాక విద్యార్థుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని, మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని చెప్పి ముందుకు సాగారు. వలగొండ క్రాస్ వద్ద జరిగిన బహిరంగసభకు నియోజకవర్గం నలుమూలల నుంచి భారీగా జనం హాజరయ్యారు.

దేవరకొండ చెరువు వద్ద సెల్ఫీచాలెంజ్

ఆలూరు నియోజకవర్గంలోని దేవనకొండ చెరువు వద్ద యువనేత లోకేష్ సెల్ఫీ చాలెంజ్ విసిరారు. ఒకప్పుడు దేవనకొండ చెరువు ఎండిపోయి ఉండేది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక హంద్రీ నీవా జలాలతో చెరువును లింక్ చేశాము. దీని వల్ల దేవనకొండ పట్టణానికి తాగునీరు సహా పల్లెదొడ్డి, గెద్దరాళ్ల గ్రామాల్లో భూగర్భ జలాలు పెరిగి బోర్లకు పుష్కలంగా నీరు అందుతున్నాయి. ఇది మా ప్రభుత్వం ఘనత. ఇలా సెల్ఫీ దిగే దమ్ము నీకుందా జగన్ అంటూ సవాల్ విసిరారు.



# వివేకా హత్య కేసు ... పెద్ద కేస్ స్టడీ

(మొదటిపేజీ తరువాయి)

ఈ రోజువరకు జరిగిన సంఘటన లు అన్నీ చూస్తేనే అర్థమవుతోంది అని చంద్రబాబు వివరించారు. కడపలో మంగళవారం జరిగిన తెలుగుదేశం పార్టీ జోన్-5 సమావేశంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. నన్ను కూడా అడ్డుకోవాలనిచూశారు. మీలాంటి రౌడీలతోకలు కత్తిరిస్తాం. దళితబిడ్డ సుబ్రహ్మణ్యాన్ని చంపిన ఎమ్మెల్సీని పార్టీనుంచి సస్పెండ్ చేయకుండా ఊరేగింపుల తో ర్యాలీలు చేస్తారా? ఇక్కడేమో వివేకాహత్యకేసులో విచారణకుపిలిస్తే, వారికి మద్ధతుగా శాంతియుత ర్యాలీలు చేస్తారా? శవర్యాలీలు చేయండి. శవాన్ని తీసుకొచ్చి ప్రజల్ని బెదిరించండి. ఈరాష్ట్రంలో ధర్మం, న్యాయం లేవా? తన తండ్రిని చంపినవాడు ఎవడో దేశానికి తెలియచేయాలని ఒక ఆడబిడ్డ పోరాడుతుంటే ఆమెకు సంఘీభావం తెలియచేయరా? ఆ అమ్మాయి పోరాడుతోంది తనతండ్రి ఆత్మశాంతికోసం. ఇంత చేసి కూడా ఈ కేసునుంచి దుర్మార్గులు తప్పించుకుంటే ఇంకేమైనా ఉందా? అని ఆవేశపూరితంగా ప్రశ్నించారు. ఈ కేసు వ్యవహారాన్ని దేశవ్యాప్తంగా ప్రచారం చేయాలి అని పిలుపునిచ్చారు. ప్రజలు ఓట్లేసి ప్రజాపాలన చేయమంటే హత్యలు, దోపిడీలు, దుర్మార్గాలు చేస్తారా? రాష్ట్రంలో తీవ్రవాదాన్ని, ఫ్యా క్షనిజాన్ని కట్టడిచేసంది తెలుగుదేశంపార్టీనే. రౌడీయిజాన్ని, గూండాయిజాన్ని తొక్కి పెట్టింది తెలుగుదేశంపార్టీనే. ఇదే పోలీసులు టీడీపీప్రభుత్వంలో ఖాకీచొక్కా గర్వపడే లా పనిచేశారు. ఇప్పుడేమో మాట్లాడేవారిపై తప్పుడు కేసులు పెడుతున్నారు. ఈ ప్రభుత్వంపై, ప్రజాసమస్యలపై పోరాడుతున్న తెలుగుదేశానిదే తుదివిజయం.అని ధీమా వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు నుంచి కిందిస్థాయి సెషన్స్ కోర్టు వరకు ఈ కేసులో ఎన్నిదారులుంటే అన్నిదారుల్ని వాడుతున్నారు. ఈ కేసుని ఎక్కడికి తీసుకుపోతున్నారు. దోషుల్ని కాపాడటానికి, అధికారంతో డబ్బుతో వ్యవస్థల్ని మేనేజ్ చేస్తున్నారు. మీరే చంపి, మీరే వేరేవారిపై నేరారోపణలు చేశారు. ఈరోజుకాకపోతే రేపు అయినా తప్పుచేసిన వారికి శిక్షపడక తప్పదని చంద్రబాబు హెచ్చరించారు. ఇలాంటిదారుణం ప్రపంచంలో ఎక్కడాజరిగి ఉండదు.హత్యజరిగిన నాడు గుండెపోటు అన్నారు. తరువాత రక్తపువాంతులని చెప్పారు. చనిపోయిన వ్యక్తి కూ తురు పోస్టు మార్టమ్ చేయాలంటే, ఆక్కడినుంచి నారాసుర రక్తచరిత్ర అని నాపై వేసి తప్పించుకోవాలని కులిలరాజకీయాలు చేశారు. ఆ సంస్కృతి పులివెందులనుంచే ప్రారంభమైందన్నారు. అక్కడినుంచి రాష్ట్రపోలీస్ విచారణపై నమ్మకంలేదన్నారు. కోర్టుకెళ్లి గ్యాగ్ ఆర్డర్ తెచ్చుకున్నారు. సీబీఐ విచారణ కావాలని కోర్టులో పిటిషన్ వేశారు. చివరకు సొంత కుటుంబసభ్యుల్నే మాయమాటలతో మోసపుచ్చారు. ఊసరవెల్లిని మించి రంగులు మార్చారు. ఎన్నికల్లో గెలవడానికి నాకు నాన్నలేడు. ఉన్నచిన్నాన్నను కూడా చంపేశారు అని నాటకాలుఆడాడు. కోడికత్తి డ్రామా ఆడాడు. అంతా చేసిఎన్నికల్లో గెలిచాక సీబీఐ విచారణ కావాలంటూ కోర్టులో వేసిన పిటిషన్ వెనక్కు తీసుకున్నారు. వివేకా కూతురు మాత్రం చనిపోయిన వ్యక్తులు ఎవరో తేలేవరకు రాజీలేని పోరాటం చేస్తానని ముందుకెళ్లింది. ఆమెధైర్యాన్ని అభినందిస్తున్నాను అని చంద్రబాబు పేర్కొన్నారు.

### పనిచేసే వారికి గుర్తింపు రావాలి

ఎవరైతే పార్టీకోసం బాగా పనిచేస్తున్నారో వారికే గుర్తింపు రావాలి. అప్పుడే మిగతావారు ఉత్సాహంతో బాగాపనిచేస్తారు. బాగాపనిచేసేవారే నాకుదగ్గరగా ఉంటారు. మాటలు చెప్పే వాళ్లను మొహమాటానికి కూడా దగ్గరకు రానివ్వను అని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వనిర్వాకంతో ఇబ్బందులు, బాధలుపడేవారికి భరోసా ఇవ్వాలి. కష్టంలో ఉన్న వాడికి తెలుగుదేశం జెండా భరోసాగా నిలవాలి. 100 కుటుంబాలకు ఒక పురుషుడు, మహిళ అందుబాటులో ఉండాలి. వారే కుటుంబసారథులు. వారే భవిష్యత్ లో



తెలుగుదేశంపార్టీ సైన్యంగా పనిచేస్తారు అని చంద్రబాబు వెల్లడించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రామ్ గోపాల్ రెడ్డి పనిచేసిన విధానం చాలా గ్రేట్. అసాధ్యమనుకున్నదాన్ని సాధ్యంచేసిన వ్యక్తి రామ్ గోపాల్ రెడ్డి. ఎప్పుడూ గెలవలేదు అనుకున్ననియోజకవర్గాన్ని కూడా గెలవగలమని రామ్ గోపాల్ రెడ్డి, ఇక్కడి టీడీపీ నేతలు నిరూపించారు. వైనాట్ పులివెందులను కూడా సాధ్యం చేయొచ్చు. గెలుపు ఎప్పుడూ ఒకకిక్, జోష్ ని ఇస్తుంది. రాయలసీమలో రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీస్థానాలు, ఉత్తరాంధ్రలో ఒకటిగెలిచి 108 నియోజకవర్గాల్లో టీడీపీ బ్రహ్మాండంగా ముందుకుపోతోంది అని చెప్పారు. ఈ ప్రభుత్వం వచ్చి 4ఏళ్లు అయ్యింది. ప్రజల్ని ఇబ్బందిపెడుతూ, ప్రజాహంతకపాలన తో ముందుకుపోతోంది. దేశంలో ఎక్కడాలేని ధరలు ఈరాష్ట్రంలోనే ఉన్నాయి. గ్రామ గ్రామాన బాదుడేబాదుడు కార్యక్రమంతో ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చాము. బియ్యం నుంచి వంటనూనెలు, పప్పులధరలు విపరీతంగా పెరిగాయి. దేశంలో ఎక్కువధరకు ఏపీలో పెట్రోల్ డీజిల్, గ్యాస్ అమ్ముతున్నారు. ఈ మూడుసామాన్యప్రజానీకానికి చాలాచాలా అవసరం. అవేకాకుండా ప్రజలపై ఆర్టీసీఛార్జీలభారం, విద్యుత్ ఛార్జీలు, ఇంటిపన్నుతోపాటు, ఆఖకిరి చెత్తపైకూడా పన్నువేసిన చెత్తప్రభుత్వం ఈ ప్రభుత్వం అని చంద్రబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇసుకను టీడీపీప్రభుత్వం ఉచితంగా ఇస్తే విమర్శించిన దొంగలు, ఇప్పుడు 40లక్షల మంది కార్మికులకు తిండిలేకుండా చేసి రోడ్డునపడేశారు. ఇసుకతోపాటు, సిమెంట్ , ఇనుమును కూడా సిండికేట్ చేశారు. ఎక్కడికక్కడ భవననిర్మాణాలు నిలిచిపోయాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. మరోపక్క మద్యం అమ్మకాలు, తయారీ, సరఫరా అంతా ప్రభుత్వమే చేస్తోంది. మద్య పాన నిషేధం అనిచెప్పిన వ్యక్తి మద్యంఅమ్మకాలపై వచ్చే సొమ్ముని తాకట్టుపెట్టి అ ప్పులు తెచ్చాడు. పేదలు పగలంతా కష్టపడి, సాయంత్రానికి ఒక క్వార్టర్ కొనాలంటే జేబులు, ఒళ్లు గుల్లచేసుకోవాల్సిన పరిస్థితి. అవినీతికి కక్కుర్తిపడి ప్రజాజీవితాల్ని నాశనంచేస్తున్నారు అని విమర్శించారు.

### ప్రతి కుటుంబం పైనా అప్పు

రాష్ట్రంలో అప్పులేని మనిషి, కుటుంబం ఉందా? ప్రతిఒక్కరి జీవనప్రమాణాలు పడిపోయి, ప్రతి కుటుంబం అప్పులపాలైంది అని చంద్రబాబు చెప్పారు. మరోపక్క ఎటుచూసినా నేరాలు-ఘోరాలు. రాష్ట్రంలో ఏ కుటుంబం ఆనందంగా లేదు. ప్రతిరోజూ బటన్ నొక్కుతున్న ముఖ్యమంత్రి, బటన్ బొక్కడుతో ఎంతతింటున్నాడో సమాధానంచెప్పాలి. జగన్ అవినీతి ఈ4ఏళ్లల్లో రూ.2లక్షలకోట్లు, అతని మంత్రులు, ఎమ్మెల్యేల అవినీతి మరో రూ.2లక్షలకోట్లు. రాష్ట్రంలో ప్రజలపైవేసిన పన్నులభారం రూ.5లక్షలకోట్లు. మీరుచేసిన అప్పులు రూ.10లక్షలకోట్లు. ఈ డబ్బంతా ఎవరిజేబుల్లోకి పోయింది? ఈ విధంగా దోచేసి పేదలపై భారంవేశారా లేదా? ఇదేవిషయం ప్రతి కుటుంబానికి అర్థమయ్యేలా చెప్పాలి అని సూచించారు. కేజీబియ్యం రూ.2లకే పేదలకు అందించి, ఆహారభద్రతకునాంది పలికిన వ్యక్తి స్వర్గీ య ఎన్టీఆర్ గారు. ఈ ప్రబుద్ధులు పేదలకు ఇచ్చే బియ్యాన్ని కూడా దోచుకుం టున్నారు. నిరుద్యోగం పెంచారు. టీడీపీప్రభుత్వంలో నిరుద్యోగశాతం 3శాతమైతే, ఇప్పుడు 13.5శాతానికి పెరిగింది. విభజనతో రాష్ట్రం అనేకసమస్యలు ఎదుర్కొం టోందని, యువతకు ఉద్యోగాలు రావాలని ప్రపంచమంతా తిరిగి రాష్ట్రానికి రూ.16 లక్షలకోట్ల పెట్టుబడులు తీసుకొచ్చాం. ఈజ్ఆఫ డూయింగ్ లో రాష్ట్రాన్ని మూడేళ్లు నెంబర్ 1గా నిలిపాం. రూ.5.50లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చాం అని వివరించారు. అధికారంలోకి వచ్చి 5ఏళ్లు కావస్తోంది. మీరు ఏంచేశారో చెప్పగలరా? రాష్ట్రానికి కియా మోటార్స్ తీసుకొచ్చాం. రూ.20వేలకోట్ల ప్రత్యక్ష, పరోక్ష పెట్టుబడి తీసుకొచ్చాం . నీళ్లులేని ప్రాంతానికి నీళు తీసుకొచ్చి, కియాను తీసుకొచ్చాం. టీడీపీఅధికారంలో ఉంటే కడప ఉక్కుఫ్యాక్టరీ పూర్తయ్యేది. ఈ ముఖ్యమంత్రి ఎన్నిసార్లు ఫౌండేషన్ వేస్తా డు? కోడికత్తి డ్రామాలాగా ఎన్నిడ్రామాలు ఆడతారు? అని ప్రశ్నించారు. జాబు రావాలంటే బాబురావాలన్నదే ప్రతి ఒక్కరి నినాదంకావాలి. యువత భవిష్యత్ బాగుండాలంటే టీడీపీనే గెలవాలి. ఇప్పటికే గంజాయి యువతజీవితాల్ని నాశనం చే స్తోంది. జగనన్న స్టిక్కర్లు వచ్చాయి. జగన్మోహన్ రెడ్డికి రంగులపిచ్చి, ప్రచారపిచ్చి, వైఎస్సార్ కాంగ్రెస్ దొంగలముఖాన స్టిక్కర్లు వేస్తే, వారుదొంగలని తెలుస్తుంది. భూమి ప్రజలది అయితే పట్టాదార్ పాస్ పుస్తకాలపై, సర్వేరాళ్లపై జగన్ బొమ్మలా? నువ్వే మా భవిష్యత్. నువ్వే మానమ్మకం అంటూ బాబాయ్ ని చంపేసిన వారు భవిష్యత్ ఆశాజ్యోతులు అవుతారా? అని చంద్రబాబు ప్రశ్నించారు.

### జగనే రాష్ట్రానికి దరిద్రం

ఈ జగనే రాష్ట్రానికి దరిద్రం. ఒక సైతాన్. రాష్ట్రానికిపట్టిన శని. రాష్ట్రాన్ని పట్టి పీడిస్తు న్న భూతం. 4ఏళ్లనుంచి ఎవరూ కంటినిండా నిద్రపోయింది లేదు. ప్రభుత్వఉద్యోగులు , పోలీసులు, ప్రజలు ఎవరూ సంతోషంగా లేరు. నెలలో మొదటితారీఖున జీతాలు వచ్చే పరిస్థితి లేదు. ఎప్పుడుజీతాలు వస్తాయోతెలియదు. ఒకప్పుడుజీతాలు పెంచ మని డిమాండ్ చేసినవారు.. ఇప్పుడు జీతాలువస్తే చాలంటున్నారు. భూమి మాది అంటే వారికి రాసిచ్చేయాలి. లేకపోతే ఆభూమిని 22జాబితాలోకి చేర్చి మాదిఅని కొట్టేస్తున్నారు. అని చంద్రబాబు ఆరోపించారు. సంక్షేమానికి మారుపేరు తెలుగుదేశంపాలన. అన్నాక్యాంటీన్, విదేశీవిద్య, చంద్రన్న బీమా ఏమయ్యాయి? రంజాన్ తోఫా ఉందా? ఎస్సీఎస్టీలు, బీసీలకు సబ్ ప్లాన్ ఉందా ? బెస్ట్ అవైలబుల్ స్కూళ్లు ఏమయ్యాయి. గర్భిణులకు ఇచ్చే పౌష్టికాహారం, ఉచిత వైద్యసేవలు ఇప్పుడున్నాయా? మహాప్రస్థానం సేవలు ఉన్నాయా? రాష్ట్రంలో ఏ రైతు అయినా ఆనందంగా ఉన్నాడా? రాయలసీమలో 90శాతం సబ్సిడీపై టీడీపీప్రభుత్వం మైక్రో ఇరిగేషన్, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు అందించింది. విత్తనాలు, సూక్ష్మపోషకాలు, ఎరువులు అందించాము. ట్రాక్టర్లుఇచ్చాము. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మార్చడానికి ఇరిగేషన్ కోసం టీడీపీపనిచేసింది. రాష్ట్రంలో ఇరిగేషన్ రంగానికి రూ.64వేల కోట్లు ఖర్చుపెడితే, రాయలసీమలో రూ.8.500కోట్లు ఖర్చుపెట్టి, అన్ని ప్రాజెక్ట్ ల పనుల్ని పరుగులుపెట్టించింది. ఈ ప్రభుత్వం నాలుగన్నరేళ్లలో ఒక్క ప్రాజె క్ట్ పూర్తిచేసిందిలేదు. రూ.2వేలకోట్లు కూడాఖర్చుపెట్టలేదు. గండికోట పూర్తిచేసి లిఫ్ట్ లతో పులివెందులకు నీళ్లిచ్చి, చీనిపంటల్ని కాపాడింది తెలుగుదేశం ప్రభుత్వమే అని వివరించారు. పట్టిసీమను పూర్తిచేసి 120టీఎంసీలను కృష్ణాడెల్టా నుంచి శ్రీశైలానికి రప్పించి, రాయ లసీమకు నీళ్లిచ్చింది తెలుగుదేశంప్రభుత్వమే. మరలా అధికారంలోకి వచ్చిఉంటే, పోలవరం పూర్తి అయ్యేది. రాష్ట్రం సస్యశ్యామలం అయ్యేది. రాయలసీమ రతనాల సీమ అయ్యేది. ఈ ప్రభుత్వంలోఇరిగేషన్ పూర్తిగా దెబ్బతిన్నది. అప్పర్ భద్ర ప్రాజెక్ట్ పూర్తైతే శ్రీశైలానికి నీళ్లురావు. ఈ ముఖ్యమంత్రి ఉంటే పోలవరం పూర్తికాదు. పోల వరం పూర్తికాక, శ్రీశైలానికి నీళ్లురాకపోతే రాయలసీమ ఎడారి అవుతుంది. రాయల సీమకు తీరని ద్రోహంచేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి. అప్పర్ భద్రప్రాజెక్ట్ పై ముఖ్యమం త్రి ఒక్కమాటకూడా మాట్లాడటంలేదన్నారు.

చైతన్యరథం

# వివేకా హత్య కేసు ... పెద్ద కేస్ స్టడీ

II పేజీ తరువాయి..

### టిడిపి రాగానే ఉద్యోగాలు

కర్నూలుజిల్లాలోని ఓర్వకల్లులో రూ.90కోట్లతో, 16నెలల్లో విమానాశ్రయాన్ని పూర్తిచేసింది తెలుగుదేశం పార్టీనే. ఓర్వకల్లులో సుమారు 10వేలఎకరాల్లో ఇండస్ట్రియ ల్ ఎస్టేట్ పూర్తిచేసింది తెలుగుదేశంప్రభుత్వమే. సోలార్ విద్యుత్ కోసం మెగాప్రాజెక్ట్ ను పూర్తిచేసి, 6వేలమందికి ఉపాధి కల్పించాము. జైన్ ఇరిగేషన్ వ్యవస్థ ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ ను రూ.3,600కోట్లతో ప్రారంభించాము. ప్రపంచానికే మంచి సీడ్ అందించేలా మెగాసీడ్ పార్క్ కు శ్రీకారంచుట్టాము. రామ్ కో గ్రీన్ ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ సిమెంట్ ప్రాజెక్ట్ ను టీడీపీ తీసుకొస్తే, మనకు ఉద్యోగాలు ఇవ్వకుండా చేశారు. టీడీపీ రాగానే మనవాళ్లకే ఉద్యోగాలుఇప్పిస్తాం అని చంద్రబాబు హామీ ఇచ్చారు. ముచ్చుమర్రి నిర్మాణానికి రూ.549కోట్లువెచ్చించి, 90వేలఎకరాలకు నీళ్లిచ్చాం. సిద్ధా పురం ఎత్తిపోతల పథకాన్ని రూ.120కోట్లతో పూర్తిచేశాం. పులకుర్తి ప్రాజెక్ట్ కు రూ.64 0 కోట్లు. గోరుకల్లు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పూర్తిచేశాం. పులికనుమకు రూ.294 కోట్లు, అవుకు టన్నెల్ కు రూ.452కోట్లు ఖర్చుపెట్టాం. ఇన్నికార్యక్రమాలు టీడీపీ ప్రభుత్వమే కర్నూలుజిల్లాలోచేసింది. ఈ ప్రభుత్వం ఏంచేసిందో, మనం ఏంచేశామో ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని కోరారు. వెలుగోడు రిజర్వాయర్ ద్వారా ఇప్పుడు ఒకపంటకే నీళ్లిస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక రెండు పంటలకు చివరిభూములకు కూడా నీళ్లిస్తుంది అని స్పష్టం చేస్తున్నాం. మిడ్తూరుమండలం అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి తాగు




నీరుఇవ్వడానికి రూ.110కోట్లు కేటాయించిపనులు చేపడితే, అవికూడా నిలిపేశారు. గ్రామాల్లో సిమెంట్ రోడ్లువేసి, ఎల్.ఈ.డీ బల్బులువేసింది తెలుగుదేశం ప్రభుత్వం. మరుగుదొడ్లనిర్మాణంతో పాటు, అంగన్ వాడీ భవనాలు, సామాజిక భవనాలు నిర్మిం చింది మనప్రభుత్వమే. వీటన్నింటిపై సెల్ఫీ ఛాలెంజ్ లు విసరండి అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

### పిట్టకథలకే పరిమితం

అనంతపురంజిల్లాలో కియామోటార్స్ తీసుకొచ్చాం. సెంట్రల్ యూనివర్శిటీ పెట్టాం. హంద్రీనీవా పూర్తిచేశాం. తుంగభద్రప్రాజెక్ట్ హైలెవల్ కెనాల్ పనులు రూ.310కోట్లతో పూర్తిచేశాం. మిడ్ పెన్నాసౌత్ కెనాల్ ఆధునీకరణ కోసం రూ.124కోట్లు ఇచ్చాం. గుం తకల్లు బ్రాంచ్ కెనాల్ ఆధునీకరణ కోసం రూ.111కోట్లు ఇచ్చాం. ఇవన్నీ ఏమయ్యా యి? ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నట్టుంది. జాకీ కంపెనీని తీసుకొస్తే, దాన్ని కూడా తరిమేశారు. అనంతపురం జిల్లాలోని కల్యాణదుర్గంలో మంత్రి చెరువులు అక్ర మిస్తూ, అన్యాక్రాంతంగాభూములు కొంటున్నారు. ధర్మవరం ఎమ్మెల్యేభూబాగోతంపై యువగళం పాదయాత్రలో మాట్లాడితే, ఆయన ప్రజలపై పడ్డాడు. ఎగిరెగిరిపడ్డాడు. కథ తేల్చడంతో నోరెత్తకుండా ఉండిపోయాడు అని విమర్శించారు. ఇక్కడున్న బుగ్గన పిట్టకథలకే పరిమితమయ్యాడు. అవినీతినిప్రశ్నించిన ధర్మవరం సుబ్బారెడ్డిపైచాలా కేసులుపెట్టారు. గ్రానైట్ వ్యాపారులపై విజిలెన్స్ దాడులు చేయిం చి, రూ.140కోట్ల జరిమానాలు వేయించారు. మురళీకృష్ణ గౌడ్ ఇంటి కాంపౌండ్ వాల్ ను కూలగొట్టారు. జగన్నాథగుట్టనుంచి ఎర్రమట్టిని తవ్వుతూ, అక్రమార్జన చేస్తున్నారు. విచ్చలవిడిగా ఎవరికివారు అవినీతిలో మునిగితేలుతున్నారు. వైసీపీఎమ్మెల్యేల అవినీతిని ఎండగట్టి, వారిని ఉతికిపారేయాల్సిన బాధ్యత తెలుగుతమ్ముళ్లదే. ఆదాయం పెరగలేదని, ఖర్చులుపెరిగాయని ప్రజలు ఆవేదనతో ఉన్నారు. నేరాలు, ఘోరాలపై కూడా తీవ్రంగా కలతచెందుతున్నారు. వివేకాహత్యే పెద్దఉదాహరణ. ఇవన్నీకూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఉద్యోగాలులేక యువత, వ్యవసాయం సరిగా లేక రైతులు తీవ్రంగా బాధపడుతున్నారు. అన్నివర్గాలకు ధైర్యంచెప్పి, తామున్నా మనే భరోసాకల్పించి, ప్రజావ్యతిరేక కార్యక్రమాలను ఎదుర్కొనేలా వారిని చైతన్యవం తుల్నిచేయాల్సిన బాధ్య మీపైనే ఉంది అని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. నేను మీకు దగ్గరకావాలనే చూస్తాను. పనిచేసేవారిని గుర్తించే బాధ్యతనాది. ప్రజలకు అండగా ఉండాల్సిన బాధ్యతమీది. మీకుఉన్న పట్టుదలపై నాకు అనుమానంలేదు. మనం వచ్చేఎన్నికల్లో బ్రహ్మాండమైన మెజారిటీతో గెలుస్తాం అని ధీమా వ్యక్తం చేశారు.

---

# వైసీపీ అడ్డాలో చంద్ర (ద్ర) నిప్పులు

మొదటిపేజీ తరువాయి...

అనుమానాలు వ్యక్తం అయ్యాయి. అయితే అటువంటి అవాంఛనీయ పరిణామాలు చోటుచేసుకోక పోవటం, మారుతున్న తాజా రాజకీయ పరిస్థితికి దర్పణం పడుతుందని చెప్పవచ్చు. దీనికి తోడు అధికార పార్టీకి వ్యతిరేకంగా గళం విప్పేవారి సంఖ్య పెరుగుతోంది. అధినేత సొంత జిల్లాలోనే అధికార పార్టీ ప్రతిష్ట మసకబారుతున్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కొద్దిరోజుల క్రితం జరిగిన శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికలలో టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రామ్ గోపాలరెడ్డి అద్భుత విజయం సాధించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కడప లో టిడిపి జయకేతనం ఎగురవేయడం రాజకీయంగానూ ప్రాధాన్యత సంతరించుకున్నది. వైసీపీ అధినేత సొంత నియోజకవర్గానికి చెందిన టిడిపి అభ్యర్థి ఎన్నికలలో విజయం సాధించటం అధికారపార్టీ నాయకులకు మింగుడుపడటం లేదు. ఇప్పటికే సిఎం సొంత నియోజకవర్గంలో టిడిపి ఎమ్మెల్సీ బిటెక్ రవి అధికార పార్టీ కి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. ఈ స్థితికి అగ్నికి వాయువు తోడైనట్టు భూమిరెడ్డి జత కలిశారు. వీరిరువురి దూకుడు, అధినేత చంద్రబాబు వ్యూహం, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పోరాటం ఫలితంగా కడప జిల్లా టిడిపి లో మంచి జోష్ వచ్చింది. ఈ నేపథ్యంలోనే సిఎం సొంత నియోజకవర్గం అయిన పులివెందులపై టిడిపి ఫోకస్ పెట్టింది. నాయకులంతా సమిష్టిగా పోరాట పటిమతో ముందుకు సాగితే పులివెందులలో టిడిపి పతాకం ఎగురవేయడం తథ్యమని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.





# గొర్రెల ఫారం షెడ్‌ల కోసం సబ్సిడీ రుణాలు

### నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే సబ్సిడీతో షెడ్ల నిర్మాణం కోసం రుణాలు అందించి గొర్రెల ఫామ్ నిర్వహణ కు సహకారం అందిస్తాం. మందులు, ఫీడ్ అన్ని తక్కువ ధరకు అందించి గొర్రెల పెంపకంలో రైతులకి లాభం వచ్చేలా చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా మంగళవారం ఆలూరు నియోజకవర్గం పల్లెదొడ్డి గ్రామంలో మహిళా రైతు నాగమ్మ నిర్వహిస్తున్న గొర్రెల ఫామ్ ని లోకేష్ పరిశీలించారు. రైతు నాగమ్మ, ఆమె భర్త కృష్ణన్న గౌడ్ తో మాట్లాడి గొర్రెల పెంపకం లో వారు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రెండేళ్లుగా షెడ్ ఏర్పాటు చేసుకొని గొర్రెల ఫామ్ నిర్వహిస్తున్నాం. షెడ్ నిర్మాణానికి రెండున్నర లక్షల ఖర్చు అయ్యింది. మొదటి ఏడాది 50 గొర్రెల తో ఫామ్ ప్రారంభించాం. రెండేళ్ల లో రెండు లక్షల నష్టం రావడంతో ప్రస్తుతం 30 గొర్రెలు మాత్రమే పెంచుతున్నాం. ఏడాదికి మేత, దాణా, మందులు, ఇతర ఖర్చులు సుమారుగా రెండు లక్షలు అవుతుంది. ఇంత కష్టం చేస్తే రోజు కూలీ మాత్రమే మిగులుతుంది. ప్రభుత్వం నుండి షెడ్ నిర్మాణం, మేత, దాణా, మందులు కొనడానికి ఎటువంటి సహాయం, సబ్సిడీలు రావడం లేదని నాగమ్మ కన్నీరు పెట్టుకున్నారు. అధైర్య పడొద్దు అంటూ నాగమ్మకు లోకేష్ ధైర్యం చెప్పారు. అవగాహన లేని ముఖ్యమంత్రి రాష్ట్రానికి ఎంత ప్రమాదమో కళ్లారా చూస్తున్నాను. గొర్రెల పెంపకం కోసం టిడిపి పాలనలో అనేక చర్యలు తీసుకున్నాం. గొర్రెలు కొనడానికి సబ్సిడీ రుణాలు అందించాం. మేత, దాణా, మందులు అన్ని సబ్సిడీ ధరకి అందించాం. ఇప్పుడు జగన్ ప్రభుత్వం గొర్రెల పెంపకానికి ఎటువంటి ప్రోత్సాహం ఇవ్వడం లేదు. టిడిపి హయాంలో షెడ్ల నిర్మాణానికి సబ్సిడీ రుణాలు అందించాం. ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేసి మినీ గోకులంలు ఏర్పాటు చేశాం. ఇప్పుడు కనీసం గొర్రెల పెంపకం కోసం తాగునీరు అందించలేని పరిస్థితి నెలకొంది అని ఆవేదన వ్యక్తం చేశారు.

చైతన్యరథం

# అబ్బాయిలిద్దరికీ చంచల్ గూడా జైలు ఖాయం

(మొదటిపేజీ తరువాయి)

రకాల కథలు చెప్పినా గూగుల్ టేక్ అవుట్ లో దొంగలు మొత్తం దొరికిపోయారు. చంచల్ గూడా జైలుకి జగన్ కి చాలా అనుబంధం ఉంది. త్వరలో అబ్బాయిలు కూడా చంచల్ గూడాకి పోవడం ఖాయం. జగన్ డ్రామా ట్రూప్ కి వచ్చే ఐడియాలు డెకాయిట్లకు కూడా రావు. ముందు బాబాయ్ ని చంపేసారు. ఇప్పుడు ఆయన క్యారక్టర్ ని చంపేస్తున్నారు. జగన్ డ్రామా ట్రూప్ ఎంత డేంజరో చెప్పడానికి ఈ ఒక్క ఉదాహరణ చాలు. అందుకే ఇది జగనాసుర రక్త చరిత్ర. నా వెంట్రుక కూడా పీకలేరు అన్నాడు ఇప్పుడు సీబీఐ కొట్టిన దెబ్బకి పర్యటనలు రద్దు చేసుకొని తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చుని వెంట్రుకలు పీక్కుంటున్నాడు అని లోకేష్ ఎద్దేవా చేశారు.

### ఆలూరులో సైకో పనైపోయింది

ఆలూరులో ప్రజల ఉత్సాహం చూసిన తరువాత సైకో పనైపోయిందని ఫిక్స్ అయిపోయా అని లోకేష్ చెప్పారు. ఆలూరు పేరు మాత్రమే సాఫ్ట్ కానీ ఇక్కడ ప్రజలు చాలా స్ట్రాంగ్. బ్రిటీషు పాలకులనే గడగలాడించిన చరిత్ర ఆలూరు ప్రజలది. మీకు సైకో ఒక లెక్కా? చిప్పగిరి ప్రాంతంలో శ్రీ కృష్ణ దేవరాయలు చెన్నకేశవ స్వామి ఆలయం నిర్మించారు. తెర్నెకల్ లో బ్రిటీష్ వారిపై తిరుగుబాటు చేసిన యోధుడు ముత్తుకూరు గౌడప్ప ఇక్కడే జన్మించారు. ఎల్లార్తి దర్గా, దేవరగట్టు మాలమల్లేశ్వర స్వామి ఆలయం ఉన్న పుణ్య భూమి ఆలూరు. ఎంతో ఘన చరిత్ర ఉన్న ఈ ఆలూరు గడ్డ పై పాదయాత్ర చెయ్యడం నా అదృష్టం. నేను ఏం మాట్లాడినా దాన్ని వైసీపీ పేటీఎం బ్యాచ్ వక్రీకరించి ట్రోల్ చేస్తున్నారు. మా కార్యకర్తలపై దాడులు చేసిన వాళ్లకు, అక్రమ కేసులు పెట్టిన వాళ్లకు అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లిస్తాం. నాపై 20 కేసులు ఉన్నాయి. అయినా తగ్గే ప్రసక్తే లేదు. భయం మన బయోడేటాలో లేదు. వచ్చే ఎన్నికల యుద్ధానికి ఆలూరు ప్రజలు సిద్ధమా? ఆలూరులో పసుపుజెండా ఎగిరి 25ఏళ్లు అయ్యింది. వచ్చే ఎన్నికల్లో ఆలూరులో పసుపుజెండాను భారీ మెజార్టీతో ఎగరేయండి. మీ అవసరాలన్నీ నేను తీరుస్తా అని హామీ ఇచ్చారు.

### నాడు నియంత...నేడు కమెడియన్

యువగళం. మనగళం. ప్రజాబలం. యువగళం పాదయత్రకి ముందు జగన్ కి పాదయాత్ర ప్రారంభం అయిన తరువాత జగన్ కి తేడా ఏంటో తెలుసా? యువగళం పాదయత్రకి ముందు జగన్ ఒక నియంత. నన్ను అడ్డుకోవడానికి విశ్వప్రయత్నాలు చేసాడు నియంత. ఇంతకంటే పెద్ద నియంతలను ఫుట్ బాల్ ఆడిన పార్టీ తెలుగుదేశం పార్టీ. మనం తగ్గుతామా? లారీల్లో వస్తారో, రౌడీలతో వస్తారో రండి తేల్చుకుందాం అని సవాల్ చేస్తే తోకముడిచి పారిపోయారు. పాదయాత్ర ప్రారంభం అయిన తరువాత అన్ని వర్గాల ప్రజలు నియంతని నిలదీయడం మొదలు పెట్టారు. యువత ఎమ్మెల్సీ ఎన్నికల్లో నియంత కొమ్ములు వంచారు. పాదయాత్ర ప్రారంభం అయిన 74 రోజులకే జగన్ కమిడియన్ గా మారిపోయాడు. ఆఖరికి కుక్కలు, కోతులు కూడా ఆయన స్టిక్కర్ చూసి అసహ్యించుకుంటున్నాయి అని లోకేష్ విమర్శించారు. జగన్ నన్ను ఏమి పీకలేక ఏకంగా భారతీ రెడ్డిని రంగంలోకి దింపారు. ఆవిడ ఒక ఫేక్ వీడియో తయారు చేసి లోకేష్ దళితుల్ని అవమానించాడు అని సాక్షి మీడియాలో హడావిడి చేసారు. జగన్ దళితులకు పీకింది, పొడిసింది ఏంటి అని అన్న వీడియోని ఫేక్ ఎడిట్ చేసారు. నేను భారతీ రెడ్డికి సవాల్ విసిరాను. ఇప్పటి వరకూ సమాధానం రాలేదు. దళితుల్ని అవమానపర్చిన భారత రెడ్డి క్షమాపణ చెప్పి తీరాల్సిందే. జగన్ డ్రామా ట్రూప్ మొత్తం అడ్డంగా బుక్కైపోయింది.

### ఒక్క ఛాన్స్ తో దోచేస్తున్న లూటీ మోహన్

జనం జగన్ కి ఒక్క ఛాన్స్ ఇస్తే జగన్ జనాన్ని లూటీ చేసాడు. అందుకే ఆయన పేరు మార్చాను. జగన్ మోహన్ కాదు లూటీ మోహన్ అని లోకేష్ పేర్కొన్నారు. వెయ్యి రూపాయిలు ఖర్చు దాటిన ఏ జబ్బుకైనా ఆరోగ్యశ్రీ



అన్నాడు. ఇప్పుడు ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీ గా మార్చేసాడు. బిల్లులు బకాయి పెట్టడంతో ఆరోగ్యశ్రీ సేవలు నిలిపేస్తాం అని ప్రైవేట్ హాస్పిటల్స్ అంటున్నాయి. ఇక ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీసం దూది, మందులు లేని పరిస్థితి. లూటీ మోహన్ పెద్ద ఫిట్టింగ్ అండ్ కట్టింగ్ మాస్టర్. ఆయన ఫిట్టింగ్ ఎలా ఉంటుందో చెబుతాను. లూటీ మోహన్ కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్. రెండోవది రెడ్ బటన్. బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్ లో 10 రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుంది. అది ఎలాగో మీకు చెబుతా. విద్యుత్ ఛార్జీలు 8 సార్లు బాదుడే బాదుడు. ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బాదుడే బాదుడు. ఇంటి పన్ను బాదుడే బాదుడు, చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు. నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. మీకు ఇంకో ప్రమాదం కూడా ఉంది త్వరలోనే వాలంటీర్ వాసు మీ ఇంటికి వస్తాడు. మీరు పీల్చే గాలిపై కూడా పన్నేస్తాడు. లూటీ మోహన్ కట్టింగ్ మాస్టర్. అది ఎలాగో చెబుతాను. అన్న క్యాంటిన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబర్స్మెంట్ కట్, 6 లక్షల పెన్షన్లు కట్, డ్రిప్ ఇరిగేషన్ కట్. 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన మొదటి సీఎం ఈ లూటీ మోహన్ అని లోకేష్ వివరించారు.

### యువత, మహిళలను చీట్ చేశాడు

లూటీ మోహన్ యువతని చీట్ చేసాడు. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు, 2.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు, ప్రతి ఏటా 6,500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదు. గ్రూప్2 లేదు, డిఎస్సీ లేదు. ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బీసీ స్టడీ సర్కిల్స్ మూసేసాడు. జిఓ77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్న వారికి ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దు చేసాడుఅని లోకేష్ ఆరోపించారు. ఖైదీలకు 2 వేల రూపాయల మెస్ ఛార్జీలు ఇస్తుంటే, విద్యార్థులకు మాత్రం వెయ్యి రూపాయలు మాత్రమే ఇస్తున్నాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది నోటిఫికేషన్ ఇస్తాం. జగన్ విశాఖ, అనంతపురం, గుంటూరు లో మూసేసిన స్టడీ సర్కిల్స్ తిరిగి ప్రారంభించడంతో పాటు అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తాం. లూటీ మోహన్ మహిళల తాళిబొట్లు తాకట్టు పెడుతున్నాడు. మద్యపాన నిషేధం తరువాతే ఓట్లు అడుగుతా అన్నాడు. ఇప్పుడు మద్యాన్ని ఏరులై పారిస్తున్నాడు. మహిళల తాళిబొట్లు తాకట్టు పెట్టి 25వేల కోట్లు అప్పు తెచ్చాడు. 45 ఏళ్లకే బీసీ, ఎస్సి, ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులు 2500 కోట్లు కొట్టేసాడు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మ ఒడి ఇస్తా అని మోసం చేసాడు. టిడిపి అధికారంలోకి వచ్చాకా పన్నుల భారం తగ్గిస్తాం. నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తాం అని లోకేష్ హామీ ఇచ్చారు.

### రైతులను కోలుకోలేని దెబ్బతీశాడు

లూటీ మోహన్ రైతుల్ని కోలుకోలేని దెబ్బతీసాడు అని ధ్వజమెత్తారు. లూటీ మోహన్ పరిపాలనలో పురుగుల మందులు పనిచేయవు. జగన్ బ్రాండ్లు ప్రెసిడెంట్ మెడల్, గోల్డ్ మెడల్, ఆంధ్రా గోల్డ్ కొడితే మాత్రం పురుగులు చస్తాయి. రైతుల్ని ఆదుకోకపోగా ఇప్పుడు మీటర్లు పెడుతున్నాడు. రాయలసీమ లో 1000 అడుగుల వరకూ బోర్లు వేస్తే కానీ నీళ్లు రావు....మరి కరెంట్ బిల్లు ఎంత వస్తుందో ఆలోచించండి. మోటార్లకు మీటర్లు రాయలసీమ రైతులకు ఉరితాళ్లు. లూటీ మోహన్ ఉద్యోగస్తులను కూడా వేధించాడు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదు. పెన్షనర్ల కు సమయానికి పెన్షన్ కూడా ఇవ్వడం లేదు. పోలీసులకు 4 సరెండర్స్, 8 టిఎ, డీఏలు పెండింగ్ పెట్టాడు. ఆఖరికి జిపిఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదు. మీకు తెలియకుండా మీ వస్తువు దొంగిలిస్తే దొంగ అంటాం. ఏకంగా పోలీసుల డబ్బులే కొట్టేసాడు లూటీ మోహన్. పోలీసులు దాచుకున్న జిపిఎఫ్ డబ్బు సైతం కొట్టేసాడు అని ఆరోపించారు.

### బిసిల శాశ్వత కులధృవీకరణ పత్రాలిస్తాం

బీసీలకు బ్యాక్ బోన్ విరిచాడు లూటీ మోహన్. పేరుకే బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసారు. నిధులు కేటాయించలేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 10 శాతం రిజర్వేషన్ కట్ చేసి 16,500 మందిని పదవులకు దూరం చేసాడు. బీసీలను అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల అక్రమ కేసులు బీసీల పై పెట్టాడు అని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు శాశ్వత కుల ధృవ పత్రాలు అందిస్తాం. బీసీలమని ఆరు నెలలకోసారి కుల ధృవపత్రాలు తీసుకోవాల్సిన దుస్థితి లేకుండా చేస్తాం. మొబైల్ లో ఒక్క బటన్ నొక్కగానే ఇంటికి బిసి కుల ధృవ పత్రాలు వచ్చే ఎర్పాటు చేస్తాం.అవి శాశ్వత కుల ధృవ పత్రాలు గా ఉపయోగపడేలా చట్టం లో మార్పులు తీసుకొస్తాం. దామాషా ప్రకారం బీసీ ఉపకులాలకు నిధులు, రుణాలు ఇస్తాం అని వెల్లడించారు.

### వైసిపి పాలనలో దళితులపై దమనకాండ

దళితులపై వైసిపి పాలనలో దమనకాండ కొనసాగుతూనే ఉందని లోకేష్ చెప్పారు. డాక్టర్ సుధాకర్ దగ్గర మొదలైంది. ఇప్పుడు డాక్టర్ అచ్చెన్న వరకూ వచ్చింది. ఇసుక అక్రమాలను ప్రశ్నించినందుకు వరప్రసాద్ కి గుండు కొట్టించారు. మాస్క్ పెట్టుకోలేదని కిరణ్ ని కొట్టి చంపారు. జగన్ లిక్కర్ స్కామ్ పై పోరాడినందుకు ఓం ప్రతాప్ కి చంపేసారు. పెద్దిరెడ్డి అవినీతి పై పోరాడినందుకు జడ్జ్ రామకృష్ణ ని హింసించారు. ఒక్క కేసులో అయినా దళితుల పై దాడి చేసిన వారికి శిక్ష పడిందా? సుబ్రహ్మణ్యం అనే దళిత యువకుడిని చంపేసిన ఎమ్మెల్సీ అనంతబాబు కి సన్మానం చేసి ఊరేగించారు. వైసిపి పాలనలో దళితులను చంపడానికి జగన్ స్పెషల్ లైసెన్స్ ఇచ్చారన్నారు.

### మైనారిటీలనూ మోసగించిన జగన్

మైనార్టీ సోదరులకు పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు. మైనారిటీలను వైసిపి ప్రభుత్వం దారుణంగా మోసం చేసింది. దుల్హన్, రంజాన్ తోఫా వంటి పథకాలు రద్దు చేశాడు అని లోకేష్ ఆరోపించారు. మసీదు, ఈద్గా, ఖబర్ స్తాన్ ల అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కేటాయించలేదు. ఆత్మహత్య చేసుకోవడం మైనార్టీలు మహా పాపంగా భావిస్తారు. జగన్ రెడ్డి సీఎం అయ్యాక నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. కేవలం వైసీపీ నాయకుల వేధింపుల వల్లే వాళ్లు ఆత్మహత్య చేసుకున్నారు. ఇబ్రహీం అనే ముస్లిం నేతను నరసరావుపేటలో దారుణంగా నరికి చంపేశారు. పలమనేరులో మిస్బా అనే పదో తరగతి చెల్లిని వైసీపీ నాయకుడు సునీల్ టీసీ ఇప్పించి, బలవంతంగా వేధించడంతో, చదువుకు దూరం చేయడంతో ఆత్మహత్య చేసుకుంది. కర్నూలు లో హాజీరాని అత్యాచారం చేసి చంపేశారు. ఆమె తల్లికి కనీసం పోస్టుమార్టం రిపోర్ట్ ఇవ్వకుండా ప్రభుత్వం వేధించింది. టీడీపీ హయాంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసాం. హజ్ యాత్రకు సహాయం చేసాం. ఆనాడు బిజెపీ తో పొత్తు ఉన్నా మైనార్టీల పై ఒక్క దాడి జరగలేదు, ఒక్క సంక్షేమ కార్యక్రమం ఆపలేదు అని లోకేష్ వివరించారు.

చైతన్యరథం

# అబ్బాయిలిద్దరికీ చంచల్ గూడా జైలు ఖాయం

( IV తరువాయి )

**రాయలసీమకు పట్టిన క్యాన్సర్ గడ్డ**

లూటీ మోహన్  నేను రాయలసీమ బిడ్డ అంటాడు కానీ ఆయన రాయలసీమ కు పట్టిన క్యాన్సర్ గడ్డ అని లోకేష్ విమర్శించారు. అప్పర్ తుంగభద్ర కోసం కేంద్రం 5300 కోట్లు కేటాయించింది. ఆ ప్రాజెక్టు పూర్తి అయితే రాయలసీమ ఎడారిగా మారిపోతుంది. టిడిపి ప్రభుత్వం రాయలసీమ ప్రాజెక్టుల కోసం ఖర్చు చేసింది 11 వేల కోట్లు. జగన్ 4 ఏళ్లలో ఖర్చు చేసింది 2,700 కోట్లు మాత్రమే. రాయలసీమ రైతులకు టిడిపి హయాంలో ఇచ్చిన డ్రిప్ ఇరిగేషన్ రద్దు చేసాడు జగన్ రెడ్డి. ఎస్సి,ఎస్టీలకు 100 శాతం సబ్సిడీ, మిగిలిన వారికి 90 శాతం సబ్సిడీ తో డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చాం. అన్నమయ్య ప్రాజెక్టు గేట్లు మరమత్తు కూడా మర్చిపోయాడు. ప్రాజెక్టు మొత్తం కొట్టుకుపోయి 61 మంది చనిపోయారు. రిలయన్స్, అమరరాజా, జాకీ  వెళ్లిపోవడం వలన రాయలసీమ యువత ఉద్యోగ అవకాశాలు కోల్పోయారు అని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు.

**గుమ్మనూరి వల్ల ఒరిగిందేమిటి?**

ఆలూరు ఎమ్మెల్యే పేరు గువన్నునూరు జయరాం. మీరు రెండు సార్లు ఎమ్మెల్యే గా గెలిపించారు. 2019లో 40 వేల మెజారిటీతో గెలిపించారు. ఆయన మంత్రి కూడా అయ్యారు.  కానీ ఆలూరు 10 ఏళ్ల క్రితం ఎక్కడ ఉందో ఇప్పుడు అక్కడే ఉండిపోయింది. అభివృద్ధికి ఆలూరు ఆమడ దూరంలో ఉంది అని లోకేష్ చెప్పారు. గుమ్మనూరు జయరాం వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి. గుమ్మనూరు జయరాం , ఆయన తమ్ముడు మరో ఆరు కుటుంబాలు తప్ప ఒక్క వాల్మీకి కుటుంబానికైనా న్యాయం జరిగిందా? ఆయన వందల ఎకరాల అధిపతి అయ్యారు. ఎకరం భూమి కొనే స్థితిలో ఇక్కడ వాల్మీకులు ఉన్నారా? ఆయన బెంజ్ లో తిరుగుతున్నారు. ఇక్కడ ఉన్న వాల్మీకులు కనీసం సైకిల్ కొనుక్కునే పరిస్థితిలో అయినా ఉన్నారా? ఈఎస్ఐ మందుల కొనుగోలు స్కాం లో ఆయన బెంజ్ కారు గిఫ్ట్ గా తీసుకున్నారు. అందుకే ఆయనని అందరూ బెంజ్ మంత్రి అంటున్నారు. ఈ పేరు నేను పెట్టింది కాదు ఆయన అవినీతి ఏ రేంజ్ లో ఉందో చూసిన తరువాత ప్రజలే ఆయన్ని బెంజ్ మంత్రి అని పిలవడం మొదలు పెట్టారు. బెంజ్ కారులో ఆలూరు రోడ్ల మీద తిరిగే దమ్ముందా బెంజ్ మంత్రి గారూ? మీ బెంజ్ ఏమి గాల్లో



వెళ్ళదు కదా! ఆలూరులో రెండు రోజులుగా తిరుగుతున్నా అమ్మో రోడ్లు దారుణం. అని విమర్శించారు.

**ఆ డబ్బు మేం చెల్లిస్తాం... రిజిస్ట్రేషన్ చేయండి**

బెంజ్ మంత్రి భార్య రేణుక, కుటుంబ సభ్యులు, సన్నిహితులు పేర్లపైన ఆస్పరి మండలంలో ఇటీనా కంపెనీ నుంచి 180 ఎకరాలు కొనుగోలు చేశారు అని లోకేష్ ఆరోపించారు. ఈ భూములు బినామి పేర్లతో లెక్కల్లో చూపని ఆదాయంతో కొన్నారని, ఇవి అక్రమాస్తులే అని ఆదాయ పన్ను శాఖ నోటీసులు జారీ చేసింది. తాత్కాలిక అటాచ్ చేసింది. ప్రభుత్వ ధర ప్రకారం ఎవరైనా రిజిస్ట్రేషన్ కి డబ్బులు చెల్లిస్తే ఆ భూములు రైతుల పేరిట రిజిస్ట్రేషన్ చేస్తానని బెంజ్ మంత్రి హామీ ఇచ్చారు.  ప్రభుత్వ ధర ప్రకారం ఆ రిజిస్ట్రేషన్ డబ్బు మేము చెల్లిస్తాం. రైతుల పేరిట రిజిస్ట్రేషన్ చెయ్యడానికి సిద్ధమా అని సవాల్ చేస్తున్నాను. బెంజ్ మంత్రి స్వగ్రామం గుమ్మనూరులో సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు అంతర్రాష్ట్ర  రాష్ట్ర పేకాట క్లబ్ నిర్వాహిస్తున్నారు. ఆ క్లబ్ పై దాడులు చేసిన పోలీస్ అధికారులపైనే దాడులు చేశారు అని చెప్పారు. బెంజ్ మంత్రి సోదరులు గుమ్మనూరు నారాయణ, శ్రీనివాసులు, వైసీపీ నేతలు నియోజకవర్గంలో భూ కబ్జాలు, భూ సెటిల్మెంట్స్ చేస్తున్నారు.  కర్ణాటక మద్యం రోజుకి ఒక లోడ్ ఆలూరు లో దిగుతుంది. అవే బళ్లలో రేషన్ బియ్యం కర్ణాటక కు పంపుతున్నారు బెంజ్ మంత్రి, ఏకంగా ఆలూరు చెరువునే మింగేయడానికి స్కెచ్ వేసారు బెంజ్ మంత్రి, జేసీబీలు పెట్టి చెరువు భూమిని చదును చేస్తుంటే అధికారులు అడ్డుపడ్డారు. దేవనకొండ మండలం గుడిమిరాళ్ల, యలమకూరులో ప్రభుత్వ భూములు 150 ఎకరాలు వైసీపీ నాయకులు కొట్టేసారు. వేదవతి నది నుండి పెద్ద ఎత్తున ఇసుక లేపేస్తున్నారు బెంజ్ మంత్రి, ఆయన అనుచరులు. ఆఖరికి ఈయన అవినీతి గురించి రాసిన జర్నలిస్టుల మీద కూడా బెంజ్ మంత్రి దాడిచేయించారుఅని ఆరోపించారు.

**పత్తికొండ, నగరడోనా రిజర్వాయర్లు పూర్తిచేస్తాం**

2014 లో ఇక్కడ టిడిపి గెలవక పోయినా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది టిడిపి. సిసి రోడ్లు, సాగు, తాగునీటి ప్రాజెక్టులు నిర్మించాం. కానీ మీరు ఏమి చేసారు పాలిచ్చే ఆవుని వద్దనుకుని తన్నే దున్నపోతుని తెచ్చుకున్నారుఅని లోకేష్ పేర్కొన్నారు. ఇక్కడ ప్రజలు సాగునీటి, తాగునీటి కోసం పడుతున్న కష్టాలు చూస్తుంటే నాకు కన్నీరు వస్తుంది. నియోజకవర్గంలో రోడ్లు చూసిన తరువాత అసలు బెంజ్ మంత్రికి మంత్రి పదవి అవసరమా అనిపించింది. వేదవతి  ఎత్తిపోతల పథకం ద్వారా అలూరు, ఆదోని నియోజకవర్గాల్లో 80 వేల ఎకరాలకు సాగునీరు, 196 గ్రామాలకు తాగునీరు ఇవ్వాలని గత టీడీపీ ప్రభుత్వంలో ఆనాటి సీఎం చంద్రబాబు రూ.1,942.38 కోట్లు మంజూరు చేసి పనులు మొదలు పెట్టారు. జగన్ వచ్చిన తరువాత ఆ ప్రాజెక్టును అటక ఎక్కించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన పూర్తిచేస్తాం.  వైసిపి ప్రభుత్వం ఆపేసిన పత్తికొండ రిజర్వాయర్, నగరడోన రిజర్వాయర్ లను పూర్తిచేస్తాం అని హామీ ఇచ్చారు. ఆలూరు పట్టణం సహా మెజార్టీ గ్రామాలు తాగునీటి సమస్యతో తల్లడిల్లుతున్నాయి. వారం పది రోజులకు ఒకసారి కూడా తాగునీరు అందడం లేదు. తాగునీటి శాశ్వత పరిష్కారం కోసం చంద్రబాబు ప్రభుత్వంలో వాటర్ గ్రిడ్ కు రూపకల్పన చేస్తే.. జగన్ ప్రభుత్వం వచ్చాక అతీగతి లేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతిఇంటికి నీటి కుళాయి ద్వారా సురక్షిత తాగు నీరు అందిస్తాం అని లోకేష్ వెల్లడించారు. రోడ్లు అయితే ఘోరంగా ఉన్నాయి. కొత్త రోడ్లు మేము వేస్తాం. టమాటో, ఉల్లి, పత్తి, మిరప, బెంగాల్ గ్రామ్ రైతుల కష్టాలు నాకు తెలుసు. పెట్టుబడి ఖర్చు తగ్గించి, గిట్టుబాటు ధర కల్పిస్తాం.  ఆలూరులో ప్రభుత్వ డిగ్రీ ఐటీఐ కాలేజ్, ప్రభుత్వ ఆసుపత్రులకు సొంత భవనాలు లేవు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే సొంత భవనాలు ఏర్పాటు చేస్తాం. కార్మికశాఖ మంత్రి బెంజ్ మంత్రి గారి నియోజకవర్గంలో యువతకి ఉద్యోగాలు లేవు. ఉపాధి లేక ఎంతో మంది ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేసి వలసలు ఆపుతాం అని లోకేష్ హామీ ఇచ్చారు.

---

## దేవనకొండ లో మోడల్ స్కూల్ ఏర్పాటు

నారా లోకేష్ హామీ



టీడీపీ అధికారంలోకి వచ్చాక దేవన కొండలో మోడల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా మంగళవారం దేవనకొండలో ఆలూరు నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ విద్యార్థి సంఘ ప్రతినిధులు లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. రాష్ట్రంలో అన్ని మండలాల్లో మోడల్ స్కూళ్లు ఉన్నాయి. దేవనకొండలో మోడల్ స్కూల్ లేకపోవడంతో పక్క మండలాలకు వెళ్లాల్సి వస్తోంది. తమ గ్రామంలో మోడల్ స్కూలు ఏర్పాటుచేస్తే పేద విద్యార్థులకు నాణ్యమైన ఉచితవిద్య అందుబాటులో ఉంటుంది. టిడిడి అధికారంలోకి వచ్చాక దేవనకొండలో మోడల్ స్కూళ్లు ఏర్పాటు చేయాలి అని వారు కోరారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. గత ప్రభుత్వంలో మోడల్ స్కూళ్లు, బెస్ట్ అవెయిలబుల్ స్కూళ్లతో పేద విద్యార్థులకు నాణ్యమైన ఉచితవిద్య అందించాం. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బెస్ట్ ఎవైలబుల్ స్కూళ్లు రద్దు చేసి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను దూరం చేసింది. స్కూళ్ల విలీనంతో 4 లక్షల మంది పేద విద్యార్థులు బడులకు దూరమయ్యారు అని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు.



## ఎస్సీ కాలనీలు అభివృద్ధి చేస్తాం

నారా లోకేష్

టిడిపి అధికారంలోకి వచ్చాక ఎస్సీ కాలనీలను అభివృద్ధి చేస్తాం. దేవనకొండలో దళితులకు కమ్యూనిటీ హాలు, ఎస్సీ హాస్టల్ నిర్మాణం చేపడతాం అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర లో భాగంగా మంగళవారం ఆలూరు నియోజకవర్గం దేవనకొండ దళితులు లోకేష్ ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. మండల కేంద్రం దేవనకొండ ఎస్సీ కాలనీలో 600 కుటుంబాలున్నాయి. శుభకార్యాలు చేసుకు నేందుకు కమ్యూనిటీ హాలు ఏర్పాటుచేయండి. దేవనకొండలో ఎస్సీ, బీసీ హాస్టళ్లులేక విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారు. అధికారంలోకి వచ్చాక ఎస్సీ బాలికలకు హాస్టల్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో ఎస్సీలకు చెందాల్సిన రూ.28,149కోట్ల సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించిన దళితద్రోహి జగన్మోహన్ రెడ్డి. గత ప్రభుత్వంలో దళితులకు అమలు చేసిన 27సంక్షేమ పథకాలు రద్దుచేశారు. గత టిడిపి ప్రభుత్వంలో ఎస్సీ కాలనీల్లో సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, కమ్యూనిటీ హాళ్ల నిర్మించాం అని వివరించారు.

## పల్లెదొడ్డి పైపులైను నిర్మాణం పూర్తి చేస్తాం

నారా లోకేష్



టీడీపీ అధికారంలోకి రాగానే పల్లెదొడ్డిలో పైపులైను నిర్మాణం సత్వరమే పూర్తి చేసి, ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించి తాగునీరు అందిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా మంగళవారం ఆలూరు నియోజకవర్గం పల్లెదొడ్డి గ్రామస్తులు లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. తమ గ్రామానికి టీడీపీ హయాంలో గాజులదిన్నె ప్రాజెక్టు నుండి నీళ్లు తెచ్చేందుకు గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం తలపెట్టారు. ఈ ప్రభుత్వం పెండింగ్ పనులపై శ్రద్ధపెట్టడం లేదు. మీ ప్రభుత్వం వచ్చాక మా గ్రామానికి తాగునీరు అందించాలని వారు లోకేష్ ను కోరారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. ధనదాహంతో కొట్టుమిట్టాడుతున్న వైసీపీ నేతలకు ప్రజల దాహార్తి కనిపించడం లేదు. ప్రతి ఇంటికీ తాగునీరివ్వాలన్న లక్ష్యంతో జల జీవన్ మిషన్ పనులు వేగంగా చేశాం. జల్ జీవన్ మిషన్ నిధుల్ని జగన్ ప్రభుత్వం సద్వినియోగం చేసుకోవడంలో విఫలమైంది. పకడ్బందీగా అమలు చేసి ఉంటే నేడు ప్రతి ఇంటికీ కుళాయి నీళ్లు వచ్చేవి అని చెప్పారు.



## హంద్రీనీవా, పందికోన రిజర్వాయర్ల నుంచి సాగునీరు

నారా లోకేష్ వెల్లడి

టీడిపి అధికారంలోకి వచ్చాక హంద్రీనీవా, పందికోన రిజర్వాయ్ నుండి రైతులకు సాగునీరు అందించే చర్యలు తీసుకుంటాం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా మంగళవారం ఆలూరునియోజకవర్గం. గద్దెరాళ్ల గ్రామస్తులు లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. తమ గ్రామంలో రైతులు కాలువలు,పిల్లకాలువలు లేక ఇబ్బందులు పడుతున్నారు. మా గ్రామం మీదుగా 8 గ్రామాల ప్రజలు తిరుగుతుంటారు. మా గ్రామంలో రోడ్డు సదుపాయం లేదు. కర్నూలు-బళ్లారి హైవే దగ్గర మా గ్రామంలో బస్టాండ్ ఏర్పాటు చేయాలి. గద్దెరాళ్ల మారెమ్మ దేవస్థానం పునరుద్ధరణ చేయాలి అని వారు కోరారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. జగన్ పాలనలో రైతులు తీవ్ర సంక్షోభంలో మునిగిపోయారు. రైతులకు సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను నిలిపేశారు. గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు లేవు. రోడ్లు నిర్మాణాలు లేవు. గ్రామాల్లో అవసరమైన రోడ్లు నిర్మిస్తాం. అవసరమైన ప్రదేశాల్లో బస్టాండ్ నిర్మిస్తాం. గద్దెరాళ్ల మారెమ్మ దేవాలయ పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటాం అని చెప్పారు.

## మైలవరంలో కేశినేని నాని పర్యటన



ద్వారకాతిరుమల వంశపార్యపర్య ధర్మకర్త, పాలకమండలి చైర్మన్ రాజా ఎస్వీ సుధాకర్ రావు (ఎస్వీఎస్) ఇచ్చిన తేనేటి విందులో పాల్గొన్న ఎంపీ కేశినేని నాని. కేశినేని నానిని దుశ్శాలువాతో సత్కరించిన మైలవరం రాజా ఎస్వీఎస్. అనంతరం ఇటీవల మృతి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ ఖాజా, గొట్టం వెంకట సూర్య ప్రసాద్. తమ్మిశెట్టి లక్ష్మయ్య గార్ల నివాసాలకు వెళ్లి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి తెలుగుదేశం పార్టీ ,తాను ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు... ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ కీలక నేతలు ఖాజా రాజ్ కుమార్, ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు విజయ బాబు, మాజీ జడ్పీటీసీ దొండపాటి రాము .రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి రాయల లీలా ప్రసాద్,ఉయ్యూరు నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు.



## పల్లెల్లో తాగునీటి సమస్యకు పరిష్కారం

నారా లోకేష్ భరోసా

టిడిపి అధికారంలోకి వచ్చాక ప్రతి పల్లెలో తాగు నీటి సమస్య లేకుండా చేస్తాం. ధైర్యంగా ఉండండి. రాబోయే చంద్రన్న ప్రభుత్వంలో అన్ని సమస్యలు తీరుతాయి అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ భరోసా ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా మంగళవారం ఆలూరు నియోజకవర్గం దేవనకొండ శివార్లలో యువనేత లోకేష్ శనగచేలో దిగి అక్కడి రైతుకూలీల సాధకబాధకాలు తెలుసుకున్నారు. రోజంతా కష్టపడితే రూ. 200 కూలీ వస్తోంది. పెరిగిన నిత్యావసర ధరలతో బతుకుబండి లాగలేకపోతున్నాం. కరెంటుబిల్లులు భారీగా పెరిగాయి. వ్యవసాయ రంగం పూర్తిగా నాశనం అయింది. పల్లెల్లో తాగడానికి నీళ్లు కూడా ఉండడం లేదు. కుటుంబసభ్యులు అద్దెకు ఆటోలు నడుపుకుంటుంటే పింఛను తీసేస్తున్నారని రైతుకూలీలు వాపోయారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ ను పీకిపారేయడమే కరెంటుబిల్లుకు పరిష్కార మార్గం. టిడిపి హయాంలో రూ. 200 ఉన్న పింఛనును రూ.2వేలకు పెంచాం. సంక్షేమ కార్యక్రమాలు తెచ్చింది. వాటిని కొనసాగించేది చంద్రబాబే. జగన్ ప్రభుత్వం కుంటిసాకులతో తొలగించిన పెన్షన్లు పునరుద్ధరిస్తాం. చంద్రబాబు హయాంలో ఉల్లి రైతులకు రాయితీ అందించాం అని చెప్పారు.

## దర్యాప్తు సంస్థలను దొంగలు తప్పు పట్టడమా ?

గజదొంగే దొంగా దొంగా అని అరుస్తున్న చందంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతున్నారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఎద్దేవా చేశారు. వివేకా హత్యలో అసలు నిందితులెవరో తేలాక కూడా సజ్జల సిగ్గు శరం వదలి అచ్చోసిన ఆంబోతులా మీడియాపై విషం కక్కడం దుర్మార్గం. హత్యతో సంబదంల లేని చంద్రబాబు నాయుడి చేతిలో కత్తిపెట్టి నారాసుర రక్త చరిత్ర అంటూ వార్తలు రాసిన మీరా జర్నలిజం విలువల గురించి మాట్లాడేది? సాక్షిలో రాసేవే సత్యాలు మీరు మాట్లాడేవే నీతులా? సాక్షి మీడియా పెట్టి జర్నలిజం విలువలు దిగజార్చిన వాళ్లే జర్నలిజంలో విలువల గురించి మాట్లాడితే ప్రజలు నవ్వుకుంటున్నారు .నిజాలు నిక్కచ్చిగా చెప్పే మీడియాపై జగన్ రెడ్డికి, సజ్జలకి అంత అక్కసు ఎందుకు ? వివేకానందరెడ్డిని చంపిందెవరో మీడియా చెబితే సహించలేని సజ్జలకు..సాక్షిలో వివేకానందరెడ్డి విటుడు అంటూ ప్రచారం చేస్తే సంతృప్తిగా ఉందా? వివేకానందరెడ్డి హత్యను మొదట చంద్రబాబుకు, తర్వాత సునీతారెడ్డికి అంటగట్టారు. వివేకా వ్యక్తిత్వాన్ని కించపరిచేలా అక్రమ సంబంధాలంటూ కధలు అల్లారు. జగనాసుర రక్త చరిత్ర క్లైమాక్స్ కి వచ్చే సరికి సీబీఐ దర్యాప్తును తప్పుపడుతున్నారు. సీబీఐ ఎలా దర్యాప్తు చేయాలో సజ్జల చెబుతారా? అని అన్నారు.

చైతన్యరథం

# ఐటిడిపి నేత కుటుంబానికి పార్టీ ఆర్థిక సాయం



ఇటీవల చనిపోయిన కడప పార్లమెంట్ ఐటిడిపి ప్రధాన కార్యదర్శి నరసింహం కుటుంబానికి టీడీపీ ఆర్థిక సాయం అందించింది. కడప జోన్ 5 సమావేశ వేదిక పై నరసింహం కుటుంబ సభ్యులకు ఐటిడిపి నుంచి రూ.2 లక్షలు సాయం గా అందించారు. జిల్లా పార్టీ నేతలు మరో 2లక్షల సాయం ప్రకటించగా కేంద్ర పార్టీ నుంచి రూ.5 లక్షలు ఇవ్వనున్నట్లు టీడీపీ అధినేత చంద్రబాబు వేదికపై ప్రకటించారు. నరసింహం భార్యకి ఉపాధి కల్పించడం తో పాటు కూతురుని చదివించే బాధ్యత కూడా తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. టీడీపీ అంటే ఒక కుటుంబం అని...ఒకరి ఇంట్లో వచ్చిన కష్టం పై మంచి స్ఫూర్తి తో స్పందించి సాయం అందించిన ఐటిడిపిని అధినేత అభినందించారు.





# చదలవాడ అరవింద్‌బాబు ఇఫ్తార్ విందు: ముఖ్య అతిధిగా కన్నా లక్ష్మీనారాయణ

పల్నాడు జిల్లాలోని నరసరావుపేట పట్టణంలో నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు పవిత్ర రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ నాయకులు కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడపా నాగేంద్ర . కొమిరిశెట్టి సాంబశివరావు, కర్ణ అమర సైదారావు, పెండ్యాల శ్రీనివాస్, గంధం కోటేశ్వరరావు, నర్రా బాబురావు, అంచుల నరసింహారావు, షేక్ బాబు, వందన నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

మైలవరం నియోజకవర్గం కొండపల్లి మున్సిపాలిటీలో పురపాలక ప్రధాన కార్యదర్శి రావి మణి రాజ్ (ఫణి) ఆధ్వర్యంలో ముస్లింలకు ఇచ్చిన ఇఫ్తార్ విందులో మాజీ మంత్రి దేవినేని ఉమమహేశ్వరరావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.



# కడప ఇఫ్తార్ విందులో చంద్రబాబు













## ఆరు గంటలు ఆశీర్వాదాల: బుచ్చిరాం ప్రసాద్

విజయ్ రమార్ స్వామి గురించి దుష్ప్రచారం చేస్తున్నారన్న వైవీ సుబ్బారెడ్డి వ్యాఖ్యలు సిగ్గుచేటని, 6 గంటల సేపు స్వామితో ఎవరైనా ఆశీర్వాదం తీసుకుంటారా? ఇది లాబీయింగ్ కాకపోతే మరేంటని టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి శ్రీరాం ప్రసాద్ ప్రశ్నించారు. వివేకా హత్య కేసులో అన్ని వేళ్లు తాడేపల్లి ప్యాలెస్ వైపే చూపిస్తున్నాయి. తాడేపల్లికి త్వరలో సీబీఐ రాబోతోందన్న భయంతోనే జగన్ ఉన్నారు. డిల్లీలో లాబీయింగ్ అయిపోయింది, ఇప్పుడు స్వాములతో లాబీయింగ్ మొదలెట్టారు. విజయ్ కుమార్ వచ్చింది రామోజీరావు వియ్యంకుడి తమ్ముడి విమానం అంటున్నారు. కానీ రామోజీరావు వియ్యంకుడికి అతని తమ్ముడికి విభేదాలున్నది వాస్తవం కాదా? వారి మధ్య గొడవలు పెట్టింది వైసీపీ నేతలు కాదా? జగన్ రెడ్డికి స్వాముల పట్ల అంత భక్తి ఉంటే శ్రీరామ నవమికి ఒంటి మిట్ట వెళ్లకుండా కాలి నొప్పి సాకుతో ఎందుకు ఎగ్గొట్టారు ? కాలు నొప్పి అయితే ఆ మరుసటి రోజే చిలకలూరి పేట సభకు ఎలా వెళ్లారని ఆయన నిలదీశారు.

## ముస్లింలపై జగన్ ప్రభుత్వం కక్ష కట్టింది

- ఇఫ్తార్ విందులో ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ -



ముస్లింలపై జగన్ ప్రభుత్వం కక్ష కట్టిందని, వైసీపీ అధికారంలోకి వచ్చాక ముస్లింలపై దాడులు పెరిగాయని టీడీపీ సీనియర్ నేత, పొన్నూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పొన్నూరు మండలంలోని మన్నవ గ్రామంలో రంజాన్ మాసం పర్వదినం సందర్భంగా షేక్ ఇస్మాయిల్ ఏర్పటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్న నరేంద్ర స్థానిక ముస్లిం సోదరి సోదరమనులకు నూతన వస్త్రాలను అందజేసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జరిగిన విందు కార్యక్రమంలో పాల్గొని స్వయంగా భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబురావు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మాదాల వెంకటేశ్వరరావు, గుంటూరు పార్లమెంట్రీ రైతు విభాగ ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు, చలంశెట్టి సీతారామయ్య, మండల తెలుగుయువత అధ్యక్షులు మువ్వ వెంకటక్రిష్ణ, గ్రామ పరిశీలకులు మండవ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



మూడున్నరేళ్ల పాలనలో విద్యుత్ చార్జీలు పెంచి పేద ప్రజల నడ్డి విరిచారు. నిత్యావసర సరుకుల ధరలు పెరిగిపోవడంతో సామాన్య ప్రజలు ఏమి కొనలేని పరిస్థితి దాపురించింది.

– కూన రవికుమార్, మాజీ ఎమ్మెల్యే

# ప్రజలకు చేస్తున్న అన్యాయాలను తెలిపే బ్రోచర్ల పంపిణీ : కోళ్ల లలిత కుమారి





పేద, మధ్య తరగతి ప్రజలకు చేస్తున్న అన్యాయాలను తెలిపే బ్రోచర్‌లను శృంగవరపుకోట నియోజకవర్గ ఇంఛార్జి శ్రీమతి కోళ్ల లలితకుమారి పంపిణీ చేశారు. కొత్తవలస మండలం అప్పన్నదొరపాలెం,రెల్లి గ్రామాలలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కనకాల శివ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సమక్షంలో రెల్లి గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం సోమవారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట నియోజకవర్గ ఇంఛార్జి శ్రీమతి కోళ్ల లలితకుమారి మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి కోళ్ల రాంప్రసాద్ . మండల నాయకులకు అడుగడుగున మహిళలు హారతులిస్తూ నీరాజనం పలికారు.

అనంతరం ర్యాలీగా బయలుదేరి ఇంటింటా ప్రచారం చేస్తూ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమములో భాగంగా రెల్లి గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె ఇంటింటికి వెళ్లి జగన్ మోహన్ రెడ్డి పథకాల పేరుతో  రోజు రోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువులు ధరలు, విద్యుత్ చార్జీలు, ఆర్టీసీ మోతలతో సామాన్య పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ప్రజలకు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి చేసిన సంక్షేమ అభివృద్ధిని వివరిస్తున్న గిడ్డి ఈశ్వరి



వైసిపి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ తెలుగుదేశం ప్రభుత్వంలో చేసినటువంటి సంక్షేమ అభివృద్ధిని ప్రజలకు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి వివరించారు. కొయ్యూరు మండలం యూచిడి పాలెం, మఠం భీమవరం పంచాయతీలలో మండల అధ్యక్షులు గొలిసింగి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి తోట సత్యనారాయణ (దొరబాబు) ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.  అనంతరం గ్రామ స్తులతో కలిసి బూడిద గడ్డ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ అధికారంలో ఉన్నప్పుడు ఈ రోడ్డు మంజూరు చేయడం జరిగిందని 25% పనులు జరగలేదని నిలుపుదల చేసి వంద లాది గ్రామాల ప్రజలకు వర్షాకాలం రాక పోకలకు నానా ఇబ్బందులు పడుతున్నారని అబద్ధాలు మాట్లాడుతూ నెల రోజుల్లో బ్రిడ్జి నిర్మాణం రెండు కోట్లతో నిర్మిస్తామని కొట్ట గుల్లి భాగ్యలక్ష్మి ఎమ్మెల్యే చెప్పడం చాలా సిగ్గు చేటుగా ఉందని ఆమె హామీ ఇచ్చి మూడు నెలలు గడుస్తున్నా నేటికీ చిన్న పిక్కే కూడా వేయలేని స్థితిలో ఉందని ఎద్దేవా చేశారు.

## చంద్రబాబు జన్మదినం ఘనంగా జరపాలని పాశర్ల పిలుపు



చంద్రబాబు జన్మదినోత్సవం ఘనంగా జరపాలని జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాశర్ల ప్రసాద్  విశాఖ పార్లమెంట్ అనుబంధ సంఘాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాశర్ల మాట్లాడుతూ గురువారం తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అనుబంధ సంఘాలు సేవా కార్యక్రమాల ద్వారా జన్మదిన వేడుకలు జరపాలని కోరారు. అధిష్టానం ఇచ్చే కార్యక్రమాలు అనుబంధ సంఘాలన్నీ సమిష్టిగా విజయవంతం చేయాలని చెప్పారు ఈనెల చివరి వారం నుండి అనుబంధ సంఘాల ప్రమాణ స్వీకారోత్సవాలు ఉంటాయని తెలిపారు. ఇటీవల మధురవాడలో జరిగిన సదస్సు విజయవంతంగా జరిగిందని ఆ సదస్సు విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పార్టీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు.



పార్వతిపురం నియోజకవర్గంలో 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి'  కార్యక్రమం ఈరోజు పార్వతీపురం మండలం కవిటిభద్ర గ్రామంలో నిర్వహించడం జరిగింది.

## వైసిపికి సెల్ఫీ చాలెంజ్ విసిరిన బొబ్బిలి చిరంజీవులు



వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమని గత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన గవర్నమెంట్ పార్వతీపురం పాలిటెక్నికల్ కాలేజ్ దగ్గర నుండి వైకాపా నాయకులకు మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇన్చార్జ్ బొబ్బిలి చిరంజీవులు సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. వైసీపీ ప్రభుత్వంలో నియోజకవర్గంలో ఇటువంటి గవర్నమెంట్ కాలేజీలు గాని లేదా విద్యాసంస్థలు గాని నెలకొల్పారా అని ప్రశ్నించడం జరిగింది. వైకాపా నాయకులకు దోచుకోవడం దాచుకోవడం తప్ప నియోజకవర్గంను అభివృద్ధి బాటలో నడిపే ఆలోచన లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




గుమ్మలక్ష్మీపురం మండలం చినగీసాడ పంచాయతీ మంత్రజోల గ్రామంలో ఇదేంఖర్మ మనరాష్ట్రానికి అనే కార్యక్రమం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కిల్లక.దాసు యూనిట్ ఇంచార్జి కోటేశ్వరరావు , సోమేశ్వరరావు, తెలుగు మహిళా సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

చైతన్యరథం

సాగు నీటి కష్టాలు పోవాలని. ఇరిగేషన్‌కు టిడిపి హయాంలో 64 వేల కోట్లు ఖర్చు చేశాం. రైతులకు గిట్టుబాటు ధరలు ఇవ్వడం లేదు. మోటార్లకు మీటర్లు పెట్టి రైతుల మెడకు ఉరితాళ్లు వేస్తున్నారు.

- బండారు సత్యానందరావు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు



https://www.telugudesam.org/

## వికలాంగులను నమ్మించి మోసం చేసిన జగన్ : వనమాడి కొండబాబు



జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలతో పాటు వికలాంగులను కూడా మోసపూరిత వాగ్దానాలతో మాయ మాటలతో నమ్మించి మోసం చేసాడని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో వికలాంగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై సోమవారం స్పందన కార్యక్రమంలో జిల్లా విభిన్న ప్రతిభావంతుల హక్కుల పోరాటం సభ్యులతో కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో వికలాంగులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి వికలాంగుల అభివృద్ధికి తోడ్పాటు జరిగిందని. మోసపూరిత మాయమాటలతో అధికారం చేపట్టిన జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో వికలాంగులకు ఇచ్చిన హామీలను ఈ నాలుగు సంవత్సరాల కాలంలో ఒక్కటీ నెరవేర్చలేదని. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వికలాంగులకు 1500 వున్న పింఛన్ 3000 రూపాయలకు పెంచి. వికలాంగులకు సబ్సిడీ రుణాలు, త్రై సైకిల్లు. సకలాంగులు వికలాంగులను వివాహం చేసుకుంటే 1,00,000 ఆర్థిక సహాయం అందించి. ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించి ప్రోత్సహించడం జరిగింది. నాడు పాదయాత్ర లో జగన్ రెడ్డి వికలాంగులకు అందిస్తున్న 3,000 పింఛన్ ను 10,000 చేస్తానని నమ్మించి మోసం చేశాడని. పింఛను సొమ్ము ను పెంచకపోగా వికలాంగు లకు ఎన్నో ఏళ్లుగా అందుతున్న పింఛలను పలు సాకులు చూపి తొలగిస్తున్నారు. రాబోయే కాలంలో టిడిపి అధికారం చేపట్టిన వెంటనే వికలాంగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## డ్రైనేజీ వ్యవస్థను అటకెక్కించిన వైసిపి : అయితాబత్తుల



గత ప్రభుత్వ హయాంలో ఈదరపల్లి గ్రామానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడం కోసం ప్రతిపాదనలు పంపించామని. కానీ నేడు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆ ప్రతి పాదనలను అటకెక్కించిందని అయితాబత్తుల ఆనందరావు తెలిపారు. అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం అమలాపురం రూరల్ మండలం ఈదరపల్లి గ్రామంలో అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ అయితాబత్తుల ఆనందరావు అధ్యక్షతన జరిగిన "ఇదేం కర్మ మన రాష్ట్రానికి" అనే కార్యక్రమం జరిగింది. అనంతరం ఆనందరావు రచ్చ బండ కార్యక్రమంలో మాట్లాడుతూ బొంతు వారి పేటలోని నిర్మించిన కమ్యూనిటీ హాల్ తమ ప్రభుత్వ హయాంలోనే జరిగిందని. సుమారు కోటి రూపాయలు పైగా నిదులు వేచించి కమ్యూనిటీ హాల్ నిర్మించామని.ఈ ప్రభుత్వం ఏర్పడ్డాక మిగిలిన కొంత పనులు కూడా చేయకుండా అలాగే వదిలేసారని మరలా నారా చంద్ర బాబు నాయుడు సీఎం చేయాలని తద్వారా రాబోయే రోజుల్లో కమ్యూనిటీ హాల్ మరింత సుందరంగా తీర్చిదిద్దామని గ్రామ ప్రజలకు తెలియ జేశారు. అలాగే గ్రామంలో రోడ్లు గాని డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందన్నారు.

## వైవీ సుబ్బారెడ్డి వ్యాఖ్యలు సిగ్గుచేటు : కెఎస్ జవహర్



విజయ్ కుమార్ స్వామి గురించి దుష్ప్రచారం చేస్తున్నారన్న వైవీ సుబ్బారెడ్డి వ్యాఖ్యలు సిగ్గుచేటని మాజీ మంత్రి కె.ఎస్ జవహర్ మండి పడ్డారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ. టీటీడీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి పడుతున్న అవాస్తలు అంతా ఇంతా కాదు. జగన్ రెడ్డికి శ్రీవారి దర్శనం కావాలో లాబీయిస్ట్ ల దర్శనం కావాలో ఈరోజు చూస్తున్నాం. చేసిన పాపం మనిషిని మిగేస్తుంది. జగన్ రెడ్డి చేస్తున్న పనులు చూస్తే అలాగే అనిపిస్తుంది. విజయకుమార్ స్వామి విజయవాడ వేరే పనిమీద వస్తే అతని యొక్క అశీర్వవచనం తీసుకోవడం కోసమే జగన్ రెడ్డి దగ్గరకు పంపానని వైవి సుబ్బారెడ్డి చెప్పడానికి ఆశ్చర్యానికి గురిచేస్తుంది. 6 గంటల సేపు స్వామితో ఎవరైనా ఆశీర్వాదం తీసుకుంటారా, ఇది లాబీయింగ్ కాకపోతే మరేంటి. సీఎం జగన్ దంపతులు శ్రీవారికి పట్టు వస్త్రాలు ఇచ్చిన సందర్భాలు లేవు. కేవలం రాజకీయ లబ్ధికోసం స్వాములను, పూజారులను వాడుకుంటున్నారు. ఇది హిందూవులను అవమానించడమే. విజయ్ కుమార్ స్వామి వ్యక్తిగత నిమిత్తం విజయవాడకు వస్తే కలవమన్నానని వైవి సుబ్బారెడ్డి చిలక పలుకులు పలకడం విచిత్రంగా ఉంది. ఈ రోజుల్లో ప్రదానంగా రాష్ట్రపతి, ప్రధానమంత్రి వచ్చినప్పుడు ధ్వజస్థంభదర్శనం చేయడం ఆనవాయితీ. కానీ రహస్యంగా లాబీయింగ్ కోసమే విజయ్ కుమార్ స్వామి వచ్చాడని అర్థమవుతోంది. ఈ విషయం రాష్ట్రంలోని ప్రజలకు కూడా అర్థమయింది. విజయకుమార్ స్వామి కేవలం వైఎస్ వివేకానంద రెడ్డి హత్యలోనుండి అవినాష్ రెడ్డి తప్పించడం కోసం చేస్తున్న కుట్ర తప్ప మరొకటి లేదని జవహర్ అన్నారు.

## రాష్ట్ర పరిస్థితి ఆగమ్య గోచరంగా మారింది : యనమల రామకృష్ణుడు



మన రాష్ట్ర పరిస్థితి ఆగమ్య గోచరంగా తయాంయిందని దానికి వైసీపీ ప్రభుత్వం జగన్ కారణం అని ఎక్కడ చూసిన రాష్ట్రమంతటా అవినీతి మయమైందని మాకు ఇదేం కర్మ అని తలలు కొట్టుకుంటున్నారని యనమల రామకృష్ణుడు అన్నారు. తుని నియోజకవర్గం కోటనందూరు మండలం తాటిపాక బొద్దవరం గ్రామాల్లో మండల అధ్యక్షులు గాడి రాజాబాబు అధ్యక్షతన " ఇదేమి కర్మ మన రాష్ట్రానికి "కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసన మండలి ప్రతిపక్ష నాయకులు పోలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు, తుని నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ యనమల దివ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ యనమల కృష్ణుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ ఏపీ అభివృద్ధి చెందాలి అంటే టీడీపీ రావాలని. రానున్నది తెలుగుదేశం ప్రభుత్వం అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా దివ్య గారు మాట్లాడుతూ ఈ వైసీపీ ప్రభుత్వం లో కేసులు పెట్టి భయ భ్రాంతులను చేయడం తప్ప అభివృద్ధి శూన్యం అని వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వం అని తుని నియోజకవర్గం అభివృద్దే ధ్యేయం గా పని చేస్తాను అని ఆమె అన్నారు.

## ఎస్సీల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం



టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఆదేశాల ప్రకారం కైకలూరు నియోజకవర్గ ఎస్సీల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర లో భాగంగా డోన్ నియోజకవర్గంలో దళితులతో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జగన్ దళితులకు చేసిందేమీ లేదు పీకిందేమీ లేదు అని అనడం జరిగింది. ఈ మాటను వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా మరియు సాక్షి దినపత్రికలు నారా లోకేష్ అనని మాటను అన్నాడని విచ్చలవిడిగా వీడియోలు మార్ఫింగ్ చేసి తప్పుడు ప్రచారాలు కథనాలు సృష్టించి, ప్రమరించడం జరిగింది. లోకేష్ అనని మాటను అన్నట్లుగా ఫేక్ ప్రచారం చేస్తున్నారు. అ తప్పుడు ప్రచారాలు చేసిన సజ్జల.భార్గవ్ రెడ్డి రాష్ట్ర సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ను అరెస్ట్ చెయ్యాలని. సాక్షి దినపత్రిక యాజమాన్యం పై తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర.జిల్లా, నియోజకవర్గ, మరియు 4 మండలాల టిడిపి ఎస్సీ నాయకులు అన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలను ఇంటింటికి వివరిస్తున్న మాజీ ఎమ్మెల్యే వంతుల రాజేశ్వరి



రంపచోడవరం మండలం, వేముల కొండ పంచాయితీ, చోకుల గుడెం గ్రామంలో మండల అధ్యక్షులు కారం సురేష్ బాబు అధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి, రచ్చబండ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీమతి వంతల రాజేశ్వరి పాల్గొన్నారు. రాజేశ్వరి మాట్లాడుతూ వైఎస్సార్సీపీ ప్రభుత్వం చేస్తున్న ప్రభుత్వ వై ఫల్యాలను ఇంటికి ఇంటికి వెళ్లి చెబుతూ.అప్పుడు గత ప్రభుత్వంలో తెచ్చిన రోడ్లు కానీ సీసీ రోడ్లు గానీ ప్రతి గ్రామాలలో అర్ధాంతరంగా ఆగిపోయి ఉన్నాయని ఈ ప్రభుత్వానికి పూర్తి చేసే చిత్తసుద్ధి లేదని.ఈ ఆగిపోయిన అన్ని పనులు పూర్తి కావాలన్న.మన గిరిజన గ్రామాలు అభివృది బాటలోనడవలంటే మళ్ళీ తెలుగుదేశం ప్రభుత్వం అధికారం రావాలని అందుకు ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ కి అండగా నిలవాలని ఆమె అన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# దక్షిణ కోస్తా

చైతన్యరథం

https://www.telugudesam.org/


వైసిపి ప్రభుత్వంలో ఏడుసార్లు కరెంట్ బిల్లులు పెంచారు. చెత్త పన్నులతో జగన్ చేస్తున్న చెత్త పాలనకు జనం బుద్ధి చెబుతారు. యువతను జగన్ దగా చేసి, మైక్రో ఇరిగేషన్ పథకం నిర్వీర్యం చేశాడు.

– దామచర్ల జనార్దన్, మాజీ ఎమ్మెల్యే



## బిసి సమావేశం ఏర్పాట్ల పరిశీలన

నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు షేక్. అబ్దుల్ అజీజ్



ఈ నెల 19న కస్తూరి గార్డెన్స్‌లో నిర్వహించనున్న బీసీ ఐక్య కార్యాచరణ రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాట్లను సోమవారం నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి అబ్దుల్ అజీజ్, టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు జెడ్ శివప్రసాద్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాలు బీసీలను అణిచి వేయుటం, రాజకీయ పరంగా, సంక్షేమం పరంగా బీసీలకు జరుగుతున్న అన్యాయాల పై రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని విమర్శించడంతో పాటు, వచ్చే ప్రభుత్వాలకు కూడా బీసీల తరపున ఒక అజెండా తయారు చేస్తున్నా మని, రాజకీయ పరంగా, సంక్షేమం పరంగా బీసీలకు రావాల్సిన హక్కులను కాపాడు కోవడం కోసం అన్ని పార్టీలు కలిసి పోరాడతా మని తెలిపారు. 19 న కార్యక్రమానికి విపక్షాలను, బీసీ సంఘాలను, అందరినీ ఆహ్వానిస్తున్నా మని, రాబోవు ప్రభుత్వాల దగ్గర నుంచి బీసీలు ఏం కోరుకుంటున్నారో మేధావులు దగ్గర నుంచి సలహాలు తీసుకోవడమే, కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. పోరాటం చేస్తుంది వైసీపీ తో కాబట్టి, ఈ కార్యక్రమం వైసీపీ పై ఒత్తిడి తెచ్చేది కాబట్టి వైసీపీ మినహా అన్ని పార్టీల, బీసీ సంఘాల వారు పాల్గొంటారని, టీడీపీ తరపున రాష్ట్ర అధ్య క్షులు కింజారపు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రులు అయ్యన పాత్రుడు కొల్లు రవీంద్ర పాల్గొంటారన్నారు.

## వెంకటగిరిలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం



మన వెంకటగిరి-మన కురుగొండ్లలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా వెంకటగిరి పట్టణములోని 1వ వార్డ్, బంగారుపేట నందు మాజీ శాసన సభ్యులు, నియోజకవర్గ ఇంఛార్జీ కురుగొండ్ల రామకృష్ణ పాల్గొన్నారు. టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటి ఇంటికి తిరుగుతూ ఇదేమి కర్మ-మన రాష్ట్రానికి కార్యక్రమంపై ప్రజా అభిప్రాయాన్ని సేకరించారు. అనంతరం జరిగిన రచ్చబండ కార్యక్రమంలో ప్రజలు అనేక సమస్యల పై మాట్లాడినారు.

## బిసిలందరం ఏకమవుదాం - వైసిపిని గద్దె దించుదాం

– టిడిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పిలుపు



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీసీలకు అడుగడుగునా అన్యాయం జరుగుతుందని అన్ని రంగాల్లో బీసీలు అణిచివేతకు గురవుతున్నారని టిడిపి నెల్లూరు సిటీ కోటంరెడ్డి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. ఈనెల 19న కస్తూరి గార్డెన్లో నిర్వహించనున్న బీసీ ఐక్య కార్యాచరణ రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటును ఆయన పరిశీలించారు. సిటీ నియోజకవర్గ నుంచి భారీ స్థాయిలో బీసీలు ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరు అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి విపక్షాలను బీసీ సంఘాలను మేధావులను అందర్నీ ఆహ్వానిస్తున్నామని వారి వద్ద నుంచి సూచనలు సలహాలు తీసుకోవడమే ఈ కార్యక్రమం యొక్క లక్ష్యమని వెల్లడించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో బీసీలకు అగ్ర తాంబూలం కేటాయించామని.. జగన్ ప్రభుత్వం మాత్రం వారిని అట్టడుగు స్థాయికి దిగజార్చి వేసిందని మండిపడ్డారు.

## జగన్ పాలన, రాష్ట్ర ప్రజల పాలిట ఖర్మ : ప్రత్తిపాటి



జగన్ పాలన, రాష్ట్ర ప్రజల పాలిట ఖర్మ అంటూ అధికార వైసీపీ ప్రజా వ్యతిరేక పాలన గురించి ప్రతి ఒక్కరికి తెలియజేసేలా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంతటి అసమర్ధ పాలన అందిస్తాడని అవగాహన లేక పొరపాటుగా, గత ఎన్నికలలో వైసీపీకి ఓట్లు వేశామని అటువంటి తప్పు మరోమారు చేయబోమని పలువురు ప్రత్తిపాటి వద్ద ప్రస్తావిందారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ, ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో వచ్చిన అపూర్వ స్పందనే జగన్ ప్రభుత్వంపై ప్రజలకు ఎంతటి వ్యతిరేకత ఉందో అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, వైకాపా ప్రభుత్వం ఏర్పడి మూడున్నరేళ్లు గడిచిన ఏ వర్గానికి సరైన న్యాయం చేయలేదు. వైకాపా నాయకులు పంచభూతా లను దోచుకుంటున్న ఇవేమీ పట్టనట్లు అధికారులు వ్యవహరించడం సిగ్గుచేటని, జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఎన్నో హామీలు ఇచ్చాడు. మేనిఫెస్టోలో ఎన్నో హామీలు అమలు చేస్తానని అబూత కల్పనలు కల్పించి ఈ రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడంతో ప్రజలలో వ్యక్తమౌతున్న తీవ్రమైన వ్యతిరేకతని "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి పేరుతో ప్రజల ముందుకు వస్తున్నామని ఆయన అన్నారు.

## సుచేతనగర్‌లో తాగునీటి సమస్యను పరిష్కరించండి : మాలేపాటి



కావలి పట్టణ 31వ వార్డు సుచేతనగర్‌లో తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బనాయుడు ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో మమేకమై వార్డులోని సమస్యలపై దృష్టి సారించారు. అక్కడి ప్రజలు త్రాగునీటికి తీవ్ర అవస్థలు పడుతున్నామని, రోడ్డు సౌకర్యం లేదని విన్నవించుకున్నారు. స్పందించిన సుబ్బానాయుడు కాలనీ మొత్తం తిరిగి త్రాగునీటికి వారు పడుతున్న అవస్థలను తెలుసుకున్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు ఇక్కడి త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని సూచించారు. అలాగే అక్కడ రిపేరులో ఉన్న బోరు, కుళాయి లని తన సొంత నిధులతో మరమ్మత్తులు చేయిస్తానని వారికి హామీ ఇచ్చారు.

## ప్రతి గ్రామాన్ని సందర్శించిన అడుసుమిల్లి



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మార్కాపురం పర్యటన సందర్భంగా తర్లుపాడు మండలం రాష్ట్ర అబ్జర్వర్ రాష్ట్ర టిడిపి భిన్న ప్రతిభా వంతుల ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి తర్లుపాడు మండలంలోని ప్రతి గ్రామాన్ని విజిట్ చేస్తూ జన సమీకరణ కోసం అక్కడ లోకల్ లీడర్స్ తో రాష్ట్ర అబ్జర్వర్ అడుసుమల్లి చర్చించారు. తర్లుపాడు మండలం సీతా నాగుల వరంలో మాజీ ఎంపీటీసీతో గోపీనాథ్ చౌదరితో మాట్లాడడం జరిగింది. ఈ సమావేశంలో తర్లపాడు తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు ఉడుములు చిన్నపరెడ్డి, మాజీ ఎంపీపీ పులి వేముల ఏసుదాస్, క్లస్టర్ ఇంచార్జ్ కుందూరు కాశి రెడ్డి, పాల్గొన్నారు.

## పల్లె పలకరింపు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన డాక్టర్ మస్తాన్ యాదవ్



పల్లె పలకరింపు కార్య క్రమంలో భాగంగా వెంకటగిరి టౌన్ 1వ వార్డ్, 2వ వార్డ్ (బంగారు పేట)లో ప్రజలను పలకరించి రెండు వార్డుల్లో తిరిగి పలు సమస్యలను వెంకటగిరి నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్" అడిగి తెలుసుకున్నారు. అనంతరం మన డాక్టర్ మస్తాన్ "గ్రామీణ ఆరోగ్యం" శిబిరాన్ని బంగారు పేట 1వ, 2వ వార్డ్ కలిపి చావిడి దగ్గర ఏర్పాటు చేసి కీళ్ల నొప్పులు, మెడ నొప్పులు, తలనొప్పి మరియు పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 200 పై చిలుకు ప్రజలకు వైద్య సలహాలతో పాటుగా ఉచితంగా మందులను డాక్టర్ మస్తాన్ యాదవ్ అందజేశారు.

### పేద మహిళలకు చీరలు పంపిణీ : కొమ్మాలపాటి



మండల కేంద్రమైన బెల్లంకొండలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం పేద మహిళలకు పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ ఆధ్వర్యంలో 500 చీరలు పంపిణీ చేయడం జరిగింది. టీడిపి అధికారంలో ఉన్నప్పుడు, ప్రతి ముస్లింలకు రంజాన్ తోఫా అందించిన ఘనత తెలుగుదేశం పార్టీదని, ముస్లింలకు అండగా ఉన్న పార్టీ ఏకైక పార్టీ అది టీడిపి అని ఆయన అన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

రాయలసీమ

చైతన్యరథం

https://www.telugudesam.org/



ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ అవార్డులలో ఒకటికూడా
ఏపికి రాకపోవడం విచారకరం. జగన్ పాలనలో
పంచాయితీ పాలన ఏలా వుందో దీనిని బట్టి తెలుస్తోంది.
- ఎమ్మెల్సీ దొరబాబు

## ఏపికి ఒక్క అవార్డు రాకపోవడం సిగ్గు చేటు: వైవీబీ.రాజేంద్రప్రసాద్




రాష్ట్రపతి చేతుల మీదగా న్యూఢిల్లీలో ఇచ్చిన పంచాయతీ రాజ్ జాతీయ 46 అవార్డుల్లో ఆంధ్రప్రదేశ్‌కి ఒక్క అవార్డు కూడా రాకపోవడం అనేది జగన్ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలని, ఏపి పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవిబి.రాజేంద్రప్రసాద్ అన్నారు. చిత్తూరు జిల్లా, చిత్తూరు టౌన్, ఏపీ పంచాయతీరాజ్ ఛాంబర్, ఉమ్మడి చిత్తూరు జిల్లా సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి చిత్తూరు జిల్లా సర్పంచ్‌ల సమావేశంలో ముఖ్య అతిథులుగా వై.వీ.బీ.రాజేంద్రప్రసాద్, లక్ష్మీ ముత్యాలరావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వై.వీ.బీ. రాజేంద్రప్రసాద్ ప్రసంగిస్తూ నిన్న న్యూఢిల్లీలో జరిగిన జాతీయ పంచాయతీరాజ్ అవార్డుల ప్రధానోత్సవములో ఆంధ్ర రాష్ట్రానికి ఒక్క అవార్డు కూడా రాకపోవడం గ్రామపంచాయతీల పట్ల, సర్పంచుల పట్ల నిర్లక్ష్యానికి నిదర్శనమని. మన పక్క రాష్ట్రం తెలంగాణాకు 13 అవార్డులు వస్తే, మన రాష్ట్రానికి మాత్రం ఒక్క అవార్డు కూడా రాకపోవడం మన రాష్ట్రంలోని సర్పంచులు, గ్రామపంచాయతీలు, పంచాయతీరాజ్ వ్యవస్థ ఏ విధంగా నిర్వీర్యం అయిపోతుందో ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరుచుకోవాలని, మన రాష్ట్రం పరువు గల్లీలోనే కాదు ఢిల్లీలో కూడా తీసివేయడం ఈ జగన్ ప్రభుత్వానికే చెల్లిందని, ఈ రాష్ట్ర ప్రభుత్వం వల్ల 12918 మంది సర్పంచులు తలదించుకోవలసిన పరిస్థితి వచ్చిందని రాజేంద్రప్రసాద్ అన్నారు. లక్ష్మీ ముత్యాలరావు మాట్లాడుతూ ఎంతో కష్టపడే మనస్తత్వం, తెలివితేటలు ఉన్న సర్పంచులు మన రాష్ట్రంలో ఉన్నా కూడా రాష్ట్ర ప్రభుత్వ చేతకాని పాలన వలన మన రాష్ట్రానికి ఒక్క అవార్డు కూడా రాలేదని, ఈ రాష్ట్ర ప్రభుత్వం మా సర్పంచులను పూర్తిగా నిధులు, విధులు లేకుండా ఉత్సవ విగ్రహాలు లాగా మార్చి వేసిందని, మా నిధులు మా గ్రామ పంచాయతీల ఖాతాల్లో జమ చేయకుంటే, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని డిమాండ్ చేశారు. ఈ సర్పంచుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య, ఉమ్మడి చిత్తూరు జిల్లా పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు చుక్క ధనుంజయ యాదవ్, ఉమ్మడి చిత్తూరు జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షులు కోకా ప్రకాష్ నాయుడు, సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కుప్పాల మురళి, పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర నాయకులు రాఘవ రాజు మణిరాజ్, సర్పంచుల సంఘం రాష్ట్ర సెక్రెటరీ రెడ్డి రాము, పంచాయతీరాజ్ ఛాంబర్ స్టేట్ సెక్రటరీ వానపల్లి ముత్యాలరావు, చిత్తూరు జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు రెడ్డివారి ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లె నియోజకవర్గంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి మాజీ శాసన సభ్యులు శంకర్ యాదవ్ ఆదేశాల మేరకు మొలకల చెరువు మండలం, మద్దినాయునిపల్లి పంచాయితి గుట్టకిందపల్లిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం మండల కన్వీనర్ పాలగిరి సిద్దా, మండల తెలుగుయువత అధ్యక్షుడు యూనిట్ ఇంచార్జ్ మద్దె సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుయువత అధ్యక్షుడు యూనిట్ ఇంచార్జ్ సుధాకర్ జెసిబి గ్రామ కమిటీ అధ్యక్షులు చెన్నకేశవ నాయుడు బూతు కమిటీ కన్వీనర్లు కే.రమణారెడ్డి, పి.రెడ్డెప్ప, సి.సురేంద్ర, ఎం.పెద్ద వెంకటరమణ, ఎం. లక్ష్మీపతి, ఎం.చంద్రప్ప, ఏ.జగన్నాథ



రాజు, పి.శివన్న, ఆర్.చలపతి నాయుడు, పి.ఈశ్వరప్ప, కే.సత్యన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న దొమ్మలపాటి రమేష్



రామసముద్రం మండలం కమ్మవారిపల్లి, ఎలకపల్లి పంచాయతీలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించిన మదనపల్లి మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇన్చార్జ్ దొమ్మలపాటి రమేష్, యువ నాయకులు దొమ్మలపాటి యశస్వి రాజ్, మండల అధ్యక్షులు విజయకుమార్ గౌడ్, ఈ కార్యక్రమంలో భాగంగా పంచాయతీలో గల గ్రామాలలోని సమస్యలు ప్రజల ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పంచాయతీలో గల గ్రామాల్లో ఇంటింటా పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుని ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామసముద్రం మండల క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



పుంగనూరు నియోజకవర్గ చౌడేపల్లి మండలం దిగువపల్లి పంచాయతీ నందు మన రాష్ట్రానికి ఇదేమి కర్మ అనే కార్యక్రమాన్ని నిర్వహించిన ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది



నిలకాంత్రావు పేట చెందిన నియాజ్ ఇచ్చిన ఇఫ్తార్‌లో మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి పాల్గొని విందు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కలాడి ప్రభాకర్ రెడ్డి ,గాలివిటి నరేంద్ర రెడ్డి , నియాజ్ ,వైస్ సర్పంచ్ మహబూబ్ భాష, క్లస్టర్ ఇంచార్జ్ రామక్రిష్ణ గౌడ్ సాహదేవ రెడ్డి .క్రిష్ణయ్య ఈసాక్,భాష వలి,అబ్దుల్ సలామ్, మునవర్, రెడ్డి భాష, రాజారావు, రవి శంకర్ రెడ్డి, గణేష్, అన్నయ్య,రవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కురబలకోట మండలం అంగళ్లు గ్రామ పంచాయతీలో గుర్రాల వారి పల్లి గ్రామం ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం. ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యల గురించి, అక్రమ ఇసుక విధానం గురించి, విద్యుత్ ఛార్జీలు ఆర్టీసీ చార్జీలు నిత్యవసర ధరలు పెంపు వంటి అనేక సమస్యల గురించి ప్రజలకు వివరించి వారి వద్ద ఈ ప్రభుత్వ పనితీరు గురించి సమాచారం సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు, రెడ్డివారి గురవా రెడ్డి గారు,మండల పార్టీ అధ్యక్షులు వై జి సూరి క్లస్టర్ ఇంచార్జ్ వైజి రమణ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రెడ్డి శేఖర్ యూనిట్ ఇంచార్జి లక్ష్మణ్ స్థానిక నాయకులు నాగరాజా భూపతి సేన , పాల్గొన్నారు.



హిందూపురం నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో భాగంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తన సొంత నిధులతో ఎన్టీఆర్ ఆరోగ్య సంజీవిని సేవలను హిందూపురం పట్టణంలోని అంబేద్కర్ నగర్ లో గల స్థానిక బాపూజీ పాఠశాల నందు టిడిపి సీనియర్ నాయకులు జిఎన్ జయసింహ మిత్రమండలి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బి ఎన్ జయసింహ, మాజీ కౌన్సిలర్ శశికళ, 27 వార్డ్ ఐటిడిపి ఇంచార్జ్ ఎం రవి, టిడిపి మాజీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు గణేష్,వార్డు ఇంచార్జ్ నాగార్జున,నాయకులు పాండురంగ, నరసింహులు,కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

రెండేళ్ళలో 2 లక్షలు నష్టపోయామని మహిళా రైతు కన్నీరు పెట్టుకుంటే మనసు తరుక్కుపోయింది. ఇన్నాళ్ళు ఆమె బాధను వినడానికి కూడా ఎవరూ రాలేదంటే ఎంత నిర్దయ పాలన ఇది!? ఎక్కడికి వెళ్లినా రైతు ఆవేదనే చూస్తున్నా. ఇది ప్రభుత్వానికి ఎందుకు కనబడదు?

- నారా లోకేశ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి



# జగన్ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు సిద్ధం



తుగ్లక్ నిర్ణయాలతో ప్రజలను అన్ని విధాల ఇబ్బందులకు గురి చేస్తున్న జగన్ ప్రభుత్వాన్ని 2024లో ఇంటికి సాగనంపేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రాజమండ్రిలోని 50వ డివిజన్‌లో గల ఆర్ అండ్ బి వాంబే గృహాల వద్ద రాజమండ్రి పార్లమెంట్ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి కొయ్యల రమణ, మాజీ కార్పొరేటర్ తాడి మరియు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ హాజరై ఇంటింటికి వెళ్లి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జగన్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించారు. అనంతరం ఎమ్మెల్యే భవానీ మాట్లాడుతూ జగన్ అధికారం చేపట్టినప్పటి నుంచి ప్రజలు అన్ని విధాలుగా పడరాని పాట్లు పడుతున్నారన్నారు. ఒక్క ఛాన్స్ ఇచ్చినందుకు జగన్ రాష్ట్రాన్ని అధోగతి పాల్జేస్తున్నారన్నారు. తాము ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు వెళుతుంటే 2019 ఎన్నికల్లో తెలియక జగన్ పార్టీకి ఓట్లు వేసామని, ఇప్పుడు ఇదేం ఖర్మ అంటూ బాధపడుతున్నామని అంటున్నారని తెలిపారు. జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ తీసుకురాకపోగా, టీడీపీ హయాంలో తీసుకువచ్చిన పరిశ్రమలను తుగ్లక్ నిర్ణయాలతో వెళ్లగొడుతున్నారని ఆరోపించారు. 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, బీసీ సాధికార సమితి శెట్టిబలిజ విభాగం రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు స్థానిక యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ‘జగన్‌కు సెంటిమెంట్స్ లేవు’



మంగళవారం కడప నగరంలోని పుత్తా ఎస్టేట్స్‌లో టీడీపీ జోన్ 5 సమీక్షా సమావేశంలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. సొంత బాబాయ్‌ని చంపి జగన్ అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. ఆయన బాబాయ్ వివేకాను చంద్రబాబు నాయుడు చంపాడని సానుభూతి కోసం మాట్లాడారని అన్నారు. వివేకాకు కుట్లు వేసి కవర్ చేయాలని అనుకున్నాడని అన్నారు.
జగన్‌కు చెల్లి, తల్లి అనే సెంటిమెంట్స్ లేవని, వివేకానంద రెడ్డి గురించి ఓ పత్రికలో రాసిన రాతలు చూస్తే అసహ్యం వేస్తోందన్నారు. పులివెందులలో శాసనమండలి ఎన్నికల్లో మొగుణ్ణి తీసుకొచ్చామన్నారు. ప్రస్తుతం జగన్‌కు ప్రజల తిరుగుబాటు మొదలైందని, రాయలసీమ బిడ్డ అయి ఉండి కడపకు ఉక్కు పరిశ్రమ లేదు.. విశాఖ ఉక్కు వెళ్లిపోయేలా చేసారని జగన్‌పై విరుచుకుపడ్డారు.

### అదనపు భద్రత కల్పించాలి

కడప, ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో జరిగే చంద్రబాబు పర్యటనకు అదనపు భద్రత కల్పించాలి టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు డిజిపికి లేఖ రాశారు. 18న కడప, 19న ప్రకాశం జిల్లా గిద్దలూరు, 20న మార్కాపురం, 21న ఎర్రగొండుపాలెంలో చంద్రబాబు పర్యట ఉందన్నారు. చంద్రబాబు సమావేశాలపై రాజకీయ ప్రత్యర్థులు, అసాంఘిక శక్తులు కుట్రకు పాల్పడే ప్రమాదం ఉందన్నారు. దీంతో అదనపు భద్రత కల్పించాలని లేఖలో పేర్కొన్నారు.

## లోకేశ్‌ను వక్రీకరించి పత్రికలో రాయడం హేయమైన చర్య

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు మరియు నారా లోకేష్ బాబును పై వక్రీకరించి సాక్షి పేపర్లో రాయడం హేయమైన చర్యఅని జిల్లా తెలుగుదేశం పార్టీ దళిత నాయకులు మండిపడ్డారు. చిత్తూరు నగరంలోని మంగళవారం స్థానిక గాంధీ విగ్రహం వద్ద దళిత నాయకుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియాతో వారు మాట్లాడుతూ సాక్షి దినపత్రిక పేపరు చెత్త పేపరు, పొట్లాలు కట్టే పేపరు అని హేళన చేశారు. రానున్న 2024 లో దళితుల ఐక్యంతో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేస్తామని సవాల్ విసిరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ దళిత నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు సీఎం కావాలి



రాష్ట్రం నుంచి సైకో పోతే తప్ప అభివృద్ధి జరగదని టీడీపీ కురుపాం నియోజకవర్గ ఇన్చార్జ్ తోయక జగదీశ్వరి అన్నారు. గుమ్మలక్ష్మీపురం మండలం చిన్నగీసాడ పంచాయతీ మంత్రజోల గ్రామంలో ఇదేమి కర్మా మన రాష్ట్రానికి కార్యక్రమంను ఇంచార్జ్ జగదీశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ఆమె అన్నారు. రానున్న ఎన్నికలలో టిడిపికి ప్రజలంతా మద్దతు ఇవ్వాలని కోరారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## యువగళంలో పాల్గొన్న దివాకర్ రెడ్డి



యువగళం పాదయాత్రలో యువనేత నారా లోకేష్ బాబు వెన్నంటే మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జ్ తిక్కారెడ్డి తనయుడు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి దివాకర్ రెడ్డి మంగళవారం అడుగులో అడుగు వేశారు. ఆలూరు నియోజకవర్గం దేవనకొండ మండలం పల్లెదొడ్డి గ్రామం నుండి పాదయాత్రలో భాగంగా ప్రజల సమస్యల్ని తెలుసుకుంటూ, పాలిచ్చే ఆవును కాదని బాగా తన్నే దున్నపోతును తెచ్చుకున్నారని, రాష్ట్రం ఇరవై సంవత్సరాలు వెనక్కి వెళ్లిందని, మళ్ళీ రాష్ట్రం పునర్నిర్మాణం జరగాలంటే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ప్రజలకు తెలిపారు.

## తెలుగుదేశం పాలనలో అభివృద్ధి



శ్రీకాళహస్తి నియోజకవర్గం సింగమల గ్రామంలో "ఇంటింటికి మీ బొజ్జల" కార్యక్రమంలో మంగళవారం నాడు తెలుగుదేశం నియోజకవర్గ ఇన్చార్జి బొజ్జల సుధీర్ రెడ్డి ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకుని మాజీ మంత్రివర్యులు గోపాల్ కృష్ణారెడ్డి మా నాన్నగారు అభివృద్ధి చేసిన పనులు శిలాఫలకంలో ఉన్నాయి. స్థానిక శాసన సభ్యులు మధుసూదన్ రెడ్డి పై బొజ్జల సుధీర్ రెడ్డి ఆరోపించారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

## ధరల జోరుతో ప్రజల లబోదిబో

జగన్ ప్రతిపక్షంలో ఉండి పాదయాత్ర చేస్తున్నప్పుడు టీడీపీ ప్రభుత్వం ప్రజలపై బాదుడే బాదుడుకార్యక్రమం మొదలుపెట్టిందని, అందులో భాగంగానే పెట్రోల్, డీజిల్ తో పాటు నిత్యవసర ధరలన్నీ పెంచేస్తున్నారని ప్రచారం చేశారు. నేను వస్తున్నాను. అన్ని వస్తువుల ధరలు తగ్గిస్తానని హామీల మీద హామీలు గుప్పించారు. అధికారంలో వచ్చిన తర్వాత మాట తప్పి, మడమతిప్పి రోజు రోజుకు నిత్యావసర వస్తువుల ధరలు పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తున్నారు. అభివృద్ధి పరుగులు పెట్టిస్తానని చెప్పి ప్రస్తుతం ధరలను పరుగులు పెట్టిస్తున్నారు. 2019 వైసీపీ అధికారంలోకి వచ్చేనాటికి కిలో బియ్యం 38 రూపాయలకు దొరికేవి. ఇప్పుడు వాటి ధర 55కు చేరింది. నాడు 80 రూపాయలుగా ఉన్న వంట నూనె ధర ఇప్పుడు 200లకు పెరిగింది. 75 రూపాయలుగా ఉన్న కందిపప్పు నేడు 120 రూపాయలైంది. 52 రూపాయలకు దొరికిన పెసరపప్పు ధర 150కి చేరింది. 65 రూపాయలుగా ఉన్న సె నగపప్పు 75 రూపాయలకు చేరింది. అప్పుడు 26 రూపాయలుగా ఉన్న చక్కెర ధర దాదాపు రెట్టింపు అయింది. కిలో బెల్లం ధర అప్పుడు 48 గా ఉంటే ఇప్పుడు 80 రూపాయలు పెట్టవలసి వస్తుంది. 125 రూపాయలు దొరికే చింతపండు ధర 400 రూపాయలకు ఏక బాకింది. ఇక కూరగాయల ధరల సంగతి చెప్పనక్కర్లేదు. నాడు 200 రూపాయలు పట్టుకొని మార్కెట్ కు వెళ్తే సంచి నిండా వారానికి సరిపోయే కూరగాయలు వచ్చేవి. నేడు 500 రూపాయలు తీసుకెళ్లినా సంచి నిండడం లేదు. ఇలా చెప్పుకుంటూ పోతే అల్లం నుంచి బెల్లం వరకు ఇంట్లో ఉపయోగించే ప్రతి వస్తువు ధర జగన్ హయాంలో పెరిగి ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. ఈ ధర భారంతో పేద, మధ్యతరగతి ప్రజానీకం ఇక్కట్లు చెప్పనలివి కాకుండా ఉన్నాయి. రాష్ట్రంలో వైసిపి అధికారంలో వచ్చేనాటికి కరెంట్ బిల్లు నెలకు 200 నుంచి 300 వస్తే, ఈరోజు 500 నుంచి 800 కు చేరింది. వీటన్నిటికీ తోడుగా ఇంటి పన్ను పెంచడంతోపాటు చెత్త పన్ను అదనంగా వసూలు చేస్తూ జగనన్న ప్రజలకు వాతలు పెడుతున్నాడు. పదివేల రూపాయలకు దొరికి లారీ ఇసుక ధర 40 వేలకు పెరిగి ప్రజలకు చుక్కలు చూపిస్తోంది. సంపూర్ణ మధ్య నిషేధం పేరుతో కల్లబొల్లి కబుర్లు చెప్పి అధికారంలోకి వచ్చి ఆ విషయాన్ని మర్చిపోయి మద్యం ధరలను విపరీతంగా పెంచేసి కుటుంబాల్లో చిచ్చు రేపారు. ధర ఎంత పెట్టి తాగుతున్న అది ఏ బ్రాండో తెలియదు. అది ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్న లిక్కరో. చీప్ లిక్కరో కూడా తెలియని పరిస్థితి. ఆఖరికి పేదవాడికి అందుబాటులో వినోదం అందించాలని సినిమా టికెట్ల ధరలు తగ్గిస్తే అందరూ రకరకాలుగా మాట్లాడుకుంటున్నారని ఇలాంటి వారంతా యాంటీ పూర్ అని కామెంట్ చేసిన జగన్ ఆ నిర్ణయం అమలు లోకి వచ్చిన మూడు నెలలకే యూటర్న్ తీసుకొని అమాంతం టికెట్ ధరలు పెంచేశారు. పేదల కోసం వినోదం అని చెప్పిన ప్రభుత్వం సినిమా టికెట్ల ధరలు ఎందుకు పెంచిందో అర్థం కాని విషయం. మూడు నెలల్లోనే ఆ పేదలంతా ధనవంతులైపోయారా అన్నది ముఖ్యమైన ప్రశ్న. దేశంలోనే అత్యంత ధనిక ముఖ్యమంత్రి అయిన జగన్ పదే పదే క్లాస్ వార్ (పేద,ధనిక ) గురించి మాట్లాడుతుంటే దయ్యాల వేదాలు చెల్లించినట్లు ఉంది. అందుకే ఆయన పేదోళ్ల నిత్యావసరాల విషయంలో తీసుకుంటున్న తుగ్లక్ నిర్ణయాలే నిదర్శనం. వైసిపి హయాంలో ఇలా ఇష్టారీతిన పెంచిన నిత్యవసర వస్తువుల ధరల వల్ల సామాన్యుల నెల ఖర్చు 50% పెరిగిందని వివిధ సర్వేలు తెలుపుతున్నాయి.

# ముస్లిం సమాజానికి జగన్ కుచ్చు టోపీ

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావానికి ముందు ముస్లిం మైనారిటీ వర్గాన్ని ఒక ఓటు బ్యాంకుగా చూసి మైనారిటీ వర్గాల సహకారంతో మెజారిటీ సీట్లు కైవసం చేసుకుని దేశాన్ని, రాష్ట్రాన్ని అప్రతిహతంగా పరిపాలించిన పార్టీలు ముస్లిం మైనారిటీల కోసం అమలు చేసిన పథకాలు శూన్యం. ఎటువంటి రాజకీయ, పాలనా అనుభవం లేనప్పటికీ 1983 లో నాటి ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ ఎప్పటినుంచో హైదరాబాద్ పాతబస్తీలో జరుగుతున్న మతపరమైన ఘర్షణలు అరికట్టి శాంతియుత వాతావరణం కల్పించారు. అలాగే తదుపరి చంద్రబాబు నాయుడు గారి పాలనలో మతసామరస్యానికి విఘాతం కలగకుండా అన్ని మతాల వారు శాంతియుత సహజీవనం సాగించే వాతావరణాన్ని కల్పించడం తెలుగుదేశం పార్టీ చిత్తశుద్ధికి నిదర్శనం. ఉర్దూను రెండవ అధికార భాషగా గుర్తింపు ఇచ్చింది కూడా తెలుగుదేశం ప్రభుత్వమే. మైనారిటీల జీవన ప్రమాణాలు పెంచేందుకు, స్వయం ఉపాధి అవకాశాల కల్పన కోసం దేశంలో మొట్టమొదటి సారిగా 1985 లో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ముస్లింల అభివృద్ధికి విశేష కృషి చేసింది తెలుగుదేశం.రాష్ట్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం ప్రస్తుతం రాష్ట్ర జనాభాలో మొత్తం మైనారిటీ వర్గాలు 43 లక్షల 46 వేల మంది (8.8%) . వీరిలో ఒక్క ముస్లిం మైనారిటీలు 36 లక్షల 18 వేల (7.3%) మంది. మైనారిటీలకు అండగా ఉన్నానని చెప్పుకునే స్వర్గీయ వై ఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 23 జిల్లాల మైనారిటీల కోసం 2004-2009 వరకు కేవలం రూ. 457.75 కోట్లు ఖర్చు చేస్తే, 13 జిల్లాల విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2014-2018 వరకు చంద్రబాబు ముఖ్యమంత్రిగా మైనారిటీల అభ్యున్నతి కోసం ఖర్చు చేసింది రూ.2346.65 కోట్లు. ఎన్నడూ లేనివిధంగా పెద్ద ఎత్తున 2018-19 బడ్జెట్లో మైనారిటీల అభివృద్ధికి రూ. 2300 కోట్లు కేటాయించి ఖర్చు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదైతే, దాదాపు 2 వేల కోట్లు మైనారిటీ నిధుల దారి మళ్లించిన చరిత్ర వైకాపా ప్రభుత్వానిది. నవ్వుకుందురు కాక నాకేటి సిగ్గు అన్నట్లు నాలుగేళ్లలో 46 లక్షల 57 వేల 779 మంది మైనారిటీలకు (ప్రభుత్వ లెక్క ప్రకారం వీరి సంఖ్య 43.46లక్షలు) రూ. 20 వేల కోట్లకు పైగా సాయం డిబిటీ ద్వారా చెల్లించామని చెబుతున్న జగన్మోహన రెడ్డి ఆయన ప్రభుత్వం నిజానికి మైనారిటీ సంక్షేమానికి చేసిన ఖర్చు మాట అటుంచి బడ్జెట్ కేటాయింపులే రూ. 5 వేల కోట్లు దాటలేదు. ఇక రూ. 20 వేల కోట్లు పైన ఖర్చు ఎలా చేసినట్లు? ఇంత గోబెల్స్ ప్రచారమా? జగన్మోసాలు : దుల్హన్ పథకం దూరం : పేదింటి ఆడపిల్లల పెళ్లి ఆ కుటుంబానికి ఆర్థికంగా భారం కాకూడదనే భావంతో చంద్రన్న 2015 ఏప్రిల్ 29 నుండి దుల్హన్ పేరుతో 32,722 మంది ముస్లిం మైనారిటీ వధువులకు రూ. 50 వేలు పెళ్లి కానుకగా అందిస్తే, తాను అధికారంలోకి వస్తే లక్ష రూపాయలు పెళ్లి కానుకగా అందిస్తానని నమ్మబలికిన జగన్ రెడ్డి ఇంతవరకు ఒక్కరికి కూడా ఇచ్చింది లేకపోగా, వై ఎస్ ఆర్ పెళ్లి కానుక లబ్ధి పొందేందుకు అనేక నిబంధనలు విధించారు. ఈ పథకం అమలు కాకపోవడంపై హైకోర్ట్ లో పిటిషన్ దాఖలైతే నిధులు లేనందువల్ల ఈ పథకాన్ని అమలు చేయలేమని సమాధానం ఇచ్చిన నిర్ధాక్షిణ్యమైన ప్రభుత్వం వై కా పా ప్రభుత్వం. స్వయం ఉపాధి.. నైపుణ్యాభివృద్ధి శిక్షణ : తెలుగుదేశం హయాంలో మైనార్టీ మహిళలకు, యువకులకు స్వయం ఉపాధి కోర్సులలో శిక్షణ ఇప్పించి ఉపాధి అవకాశాలు కల్పించారు. స్వయం ఉపాధి యూనిట్లు పెట్టుకునే వారికి బ్యాంక్ లింకేజీ ద్వారా ఒక్కో యూనిట్ కు రూ. 3 లక్షలు రుణం ఇప్పించి, అందులో సబ్సిడీగా లక్ష రూపాయలు ప్రభుత్వం భరించింది. 2014-19 వరకు సుమారు 55 వేల మంది స్వయం ఉపాధి, దుకాన్ మకాన్ పథకాల ద్వారా లబ్ధి పొందారు. తెలుగుదేశం ప్రభుత్వం మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 80 కోట్ల ఖర్చుతో మహిళలకు కుట్టు శిక్షణ ఇప్పించడమే కాక, శిక్షణ పొందిన వారికి 10 వేల కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగింది. ముస్లింల ఆర్థిక అభివృద్ధికి దోహదపడే ఇటువంటి పథకాలు అన్నిటిని నిర్వీర్యం చేసి, స్వయం ఉపాధి యూనిట్లకు స్వస్తి పలికి ముస్లిం, క్రైస్తవ మైనారిటీ యువత స్వావలంబనకు దారులు మూసేశారు జగన్మోహనరెడ్డి.రంజాన్ తోఫా : పేద, ధనిక తేడాలు లేకుండా అందరూ పండుగ ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో రేషన్ కార్డు దారులకు నిత్యావసర సరుకులను ఉచితంగా పంపిణీ చేసి 15 లక్షల ముస్లిం కుటుంబాలకు 'రంజాన్ తోఫా' అందించింది తెలుగుదేశం ప్రభుత్వం. ఇటువంటి పథకాన్ని రద్దు చేసి పేద ముస్లిం కుటుంబాలకు పండుగ సంతోషాన్ని దూరం చేసింది వై కా పా ప్రభుత్వం.విద్యా విధానంలో అన్యాయం : పవిత్ర ఖురాన్ పఠనానికి అత్యంత ప్రాముఖ్యతను ఇచ్చింది. చదువుల్లో వెనకబాటు తనమే ముస్లిం వర్గాల అభ్యున్నతికి ప్రధాన అవరోధంగా భావించి విభజిత ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా పేద ముస్లిం విద్యార్థులు ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్యలో రాణించేందుకు అప్పటికి ఉన్న 220 ప్రాథమిక ఉర్దూ పాఠశాలలను అప్పర్ ప్రైమరీ స్కూళ్లుగా పెంచి వాటికి అవసరమైన తరగతుల నిర్మాణం కోసం నిధులు కేటాయించి నిర్మాణాలు పూర్తి చేయించారు చంద్రబాబు. రాష్ట్రంలో ఉన్న 9 ఉర్దూ/ఇంగ్లీష్ రెసిడెన్షియల్ స్కూళ్లను 25 కు పెంచారు. ఎన్టీఆర్ విదేశీ విద్య పథకం ద్వారా ఒక్కో విద్యార్థికి రూ.15 లక్షలు సాయం అందించి 527 మంది పేద ముస్లిం విద్యార్థులను చంద్రన్న విదేశాల్లో ఉన్నత విద్యావకాశాలు కల్పిస్తే, విదేశీ విద్య, ఉన్నత విద్య పథకాలు, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ రద్దు చేసి ముస్లిం, క్రిస్టియన్ విద్యార్థులను ఉన్నత విద్యకు, విదేశీ విద్యకు దూరం చేసి వారికి తీరని ద్రోహం చేశారు జగన్. 2019-20 విద్యా సంవత్సరానికి వైఎస్ఆర్ విద్యా దీవెన అమలు చేయకపోగా, 2023 నాటికి 1,80,014 మంది మైనారిటీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ అందించకుండా వారిని ఉన్నత విద్యకు దూరం చేసింది వై ఎస్ జగన్.ఇస్లామిక్ బ్యాంక్ : ముస్లింలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చే విధంగా ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తానని ఎన్నికల ముందు వాగ్దానం చేసి గెలిచిన తరువాత కనీసం ఆ ఊసే లేకుండా మోసం చేశారు. జగన్మోహన రెడ్డి.గత తెలుగుదేశం ప్రభుత్వం మసీదులు,దర్గాలు, ఖబరస్తాన్లు, ఈద్గాలు, ముస్లిం ప్రార్థనా మందిరాలు, షాదీఖానాల నిర్మాణం కోసం ఒక్కో జిల్లాకు ఏడాదికి రూ.2.50 కోట్లు మంజూరు చేసి పనులు చేయిస్తే తదనంతరం నిధులు కేటాయించకుండా నిర్మాణాలను నిరుపయోగం చేసింది వైకాపా ప్రభుత్వం. ఇమామ్, మౌజన్ లకు గౌరవ వేతనాన్ని ప్రారంభించింది టిడిపి ప్రభుత్వమే. టిడిపి హయాంలో గుంటూరులో రూ.25 కోట్లతో హజ్ హౌస్ నిర్మాణం చేపట్టి 90 శాతం పూర్తి చేస్తే నాలుగేళ్లుగా మిగిలిన పనులు పూర్తి చేయలేని అసమర్థ ప్రభుత్వం ఇది. రూ.80 కోట్లతో విజయవాడలో చంద్రన్న నిర్మించ తలపెట్టిన హజ్ హౌస్ ఊసే లేదు. దూదేకుల సంక్షేమం కోసం బడ్జెట్లో వైకాపా ప్రభుత్వం పైసా కూడా కేటాయించలేదు.



లింగమనేని శివరామ ప్రసాద్

ఒక్క ఇళ్లుకూడా తీయకుండా కృష్ణానది రక్షణ గోడ నిర్మాణం పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. చంద్రబాబు నాయకత్వంలో ఇది ఇళ్ల కోసం ఏర్పాటు చేసిన రిటైనింగ్ వాల్. పక్కన 70 అడుగుల రోడ్డు రావాలి. - గద్దె రామ్మోహన్, ఎమ్మెల్యే



# చంద్రబాబుకు వైఎస్ భారతీరెడ్డి బహిరంగ క్షమాపణలు చెప్పాలి: ప్రణవ్ గోపాల్



మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య తర్వాత నారాసుర రక్తచరిత్ర అని సీఎం వైఎస్ జగన్ రెడ్డి తన "అసాక్షి" పత్రికలో విషప్రచారం చేశారని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం నాడు విశాఖలో మీడియాతో మాట్లాడుతూ.. నేడు సీబీఐ విచారణలో హంతకుల జాబితాలో మొత్తం జగన్ కుటుంబ సభ్యులే ఉన్నారన్నారు. జగన్ చిన్నాన్న వైఎస్ భాస్కర్ రెడ్డిని సీబీఐ అరెస్టు చేసిందని తెలిపారు. జగన్ తమ్ముడు వైఎస్ అవినాష్ రెడ్డి అరెస్టుకు ఆమడ దూరంలో ఉన్నారని... సీబీఐ విచారణకు జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్, భారతీరెడ్డి పీఏ నవీన్ వెళ్లివచ్చారన్నారు.

వివేకా హత్యకు సంబంధించిన రక్తపు మరకలు, ఆనవాళ్లు తాడేపల్లి నుంచి పులివెందుల వరకు సీబీఐకి కనిపించాయని.. దీనిపై జగన్మోహన్ రెడ్డి ఎప్పుడు ప్రెస్‌మీట్ పెడుతున్నారని ప్రశ్నించారు. నాడు నారాసుర రక్తచరిత్ర అని రాసిన సాక్షి పత్రిక డైరెక్టర్ భారతీరెడ్డి.. చంద్రబాబుకు, టీడీపీకి బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఏ పత్రికలో అయితే తాటికాయంత అక్షరాలతో నారాసుర రక్తచరిత్ర అని అచ్చు వేశారో...అ దే పత్రికలో బహిరంగ క్షమాపణలు చెబుతూ వార్త ప్రచురించాలని డిమాండ్ చేస్తున్నామని ప్రణవ్ గోపాల్ పేర్కొన్నారు.



## తాడేపల్లిలో టీడీపీ నేతల అరెస్టు.. తీవ్రఉద్రిక్తత

మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి మండలం ఉండవల్లి కొండ వద్ద టీడీపీ నాయకులు మంగళవారం ఆందోళన నిర్వహించారు. ఇక్కడ ఉన్న కొండను ఎమ్మెల్యే ఆర్కే అక్రమంగా తవ్వుతున్నారంటూ ఆందోళన చేపట్టారు. దీంతో రంగప్రవేశం చేసిన పోలీసులు నిరసన వ్యక్తం చేస్తున్న టీడీపీ నాయకులను అరెస్ట్ చేశారు.

తవ్వకాలకు సంబంధించిన పర్మిషన్లను చూపించమన్నందుకు అరెస్ట్ చేస్తున్నారంటూ పలువురు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్ట్ చేసిన టీడీపీ నాయకులను రెండు వాహనాలలో పోలీసులు స్టేషన్‌కు తరలించార. ఈ క్రమంలో పలువురు మహిళలు పోలీసులపై మట్టివిసిరారు.

## టీడీపీ జోనల్ సమావేశంలో టీడీపీ నాయకులు



శింగనమల మండల టిడిపి నాయకులు మంగళవారం జోనల్ 5 కడపలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు కాలువ శ్రీనివాసులు, ప్రధానకార్యదర్శి శ్రీధర్ చౌదరి, శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలంనరసానాయుడు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆదేశాల మేరకు జోనల్ 5 సమీక్ష సమావేశానికి హాజరైనట్లు వారు తెలియజేశారు. ఈకార్యక్రమంలో బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి యం. ఆదినారాయణ, క్లస్టర్ 3, క్లస్టర్ 4 ఇంచార్జ్ బండి పరుశురాం, నరేష్, యూనిట్ ఇంచార్జ్ లు మెండెం శివయాదవ్, దండుప్రకాష్, భాస్కర్, సూర్యనారాయణ, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దకడబూరు : కడపలో క్లస్టర్ యూనిట్ ఇంచార్జ్ జోనల్ మీటింగ్‌కు మంగళవారం పెద్దకడబూరు మండల టీడీపీ నేతలు హాజరయ్యారు. టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, మంత్రాలయం లీగల్ సెల్ తాలూకా అధ్యక్షులు బాబురావు, టీడీపీ మండల అధ్యక్షుడు బసలదొడ్డి ఈరన్న, టీడీపీ నాయకులు దశరథ రాముడు, తలారి అంజి, హనుమన్న తదితరులు క్లస్టర్ యూనిట్ ఇంచార్జ్ సమావేశంలో పాల్గొన్నారు.

ధర్మవరం : కడప నగరంలో టీడీపీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ 5 వ జోనల్ సమావేశంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి పురుషోత్తం గౌడ్ మాట్లాడుతూ. వచ్చే 2024 సంవత్సరం ఎన్నికల్లో ధర్మవరం నియోజక వర్గంలో అనుసరించాల్సిన వ్యూహంపై జోనల్ సమావేశంలో చర్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు కమతం కాటమయ్య, పరిసేసుధాకర్, పురుషోత్తంగౌడ్, గరుగువెంగప్ప, బాజ్జి రామాంజనేయులు, అనిల్, సురేష్ నాయుడు, దుర్గాప్రసాద్, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# మార్గదర్శిపై కక్ష సాధింపు దుర్మార్గం: ఏలూరి



ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకుంటామని కల్లబొల్లి కబుర్లు చెప్పి తీరా అధికారంలోకి వచ్చి నాలుగేళ్లవుతున్నా వారి సమస్యలు పట్టించుకోని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఒక్క ఖాతాదారుడూ ఫిర్యాదు చేయని మార్గదర్శిపై కక్షసాధింపు చర్యలకు దిగడం దుర్మార్గమని టిడిపి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. రాష్ట్రంలో ఏసీబీ, జేసీబీ, పీసీబీ పాలన నడుస్తోందనడానికి ఇదే నిదర్శనమన్నారు. జగన్ ప్రజా వ్యతిరేక విధానాలపై ఈనాడు కథనాలు ప్రసారం చేస్తోందనే అక్కసుతోనే మార్గదర్శిపై పడ్డారని, సీఐడీని అడ్డుపెట్టుకుని చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఏదైనా ఒక సంస్థ ప్రమాదంలో పడితే ఖాతాదారులు ఊరుకుంటారా? వెంటనే తమ డబ్బులు తిరిగి చెల్లించమంటారు. మార్గదర్శి విషయంలో అలా ఏమైనా జరిగిందా? మార్గదర్శిని కుప్పకూల్చడం ద్వారా ఈనాడు ఆర్థిక మూలాలను దెబ్బతీయొచ్చని జగన్ కుయుక్తులు పన్నుతున్నారన్నారు. మార్గదర్శి ఖాతాదారుల లిస్ట్ తీసుకుని స్వయంగా సీఐడీ అధికారులు వారికి ఫోన్ చేసి బెదిరింపులకు దిగుతుండటం జగన్ రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. మార్గదర్శిలో మా డబ్బులు భద్రంగా ఉన్నాయి. మేము గడువు ముగిశాకే డబ్బులు తిరిగి తీసుకుంటామని ఖాతాదారులు కుండబద్దలు కొడుతున్నా జగన్ అండ్ కోకు సిగ్గు రావడంలేదంటే వారిని ఏమనాలని ప్రశ్నించారు. ఒక కాల్ సెంటర్ ను ఏర్పాటు చేసుకుని మరీ మార్గదర్శి ఖాతాదారులకు ఫోన్లు చేసి బెదిరిస్తున్నారంటే జగన్‌లో ఎంతటి అరాచకవాది ఉన్నాడో అర్థమవుతోందన్నారు.

సోదాల పేరుతో మార్గదర్శి కార్యాలయాల్లో విలువైన డాక్యుమెంట్లు తరలించారు. బ్రాంచ్ మేనేజర్లను అరెస్ట్ చేయించారు. విచారణ పేరు చెప్పి రామోజీరావు, శైలజ ఫోటోలను బయటకు వదిలారు. ఇదంతా జగన్ రాజకీయ కక్షసాధింపు కాక మరేమిటి? ప్రజాస్వామ్యంలో ఎప్పుడైనా ఇలాంటివి చూశామా? అని సూటిగా ప్రశ్నించారు. చిట్ ఫండ్ యజమాని తన కమీషన్‌ను పెట్టుబడిగా పెట్టుకోవచ్చని 1982 చిట్ ఫండ్ చట్టమే చెబుతోంది కదా. కేవలం కంపెనీ ఆర్జించే కమీషన్, ఇతర ఆదాయ నిల్వలను మ్యూచువల్ ఫండ్స్, ఇతర షేర్లు పెట్టుబడులుగా పెట్టారు. చిట్ సంస్థలు వ్యాపారం చేయకూడదని జగన్ రాజ్యాంగం చెబుతోందా? అని నిలదీశారు. పాలకులకు అధికారులు గుడ్డిగా వంత పాడుతున్నారని విమర్శించారు. సీఐడీ అయినా ఏసీబీ అయినా రూల్స్‌కు విరుద్ధంగా జగన్ చెప్పినట్టల్లా తలాడిస్తున్నందుకు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా రూల్స్ అతిక్రమించి వ్యవహరిస్తున్న అధికారులు శిక్షార్హులే. సీఐడీ ఈ విషయం గుర్తుంచుకుంటే మంచిదని హితవు పలికారు. అగ్రిగోల్డ్ బాధితులను మోసం చేసి డిపాజిటర్లకు చేరాల్సిన నిధులను మళ్లించిన జగన్ ఏ మచ్చా లేని మార్గదర్శిపై కక్షసాధింపు చర్యలకు పూనుకోవడం దుర్మార్గం, అమానుషం. ఇకనైనా కక్షపూరిత రాజకీయాలకు జగన్ స్వస్తిపలకాలన్నారు. లేనిపక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

## టిడిపి కార్యకర్తలపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

చింతలపూడి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులపై అక్రమ కేసులను ఎత్తివేయాలని చింతలపూడి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. చింతలపూడి పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ముందు తెలుగుదేశం పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తే భయపడేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మారుమూడు థామస్, బోడ నాగభూషణం, బోడ అనీష్ కుమార్, ముళ్లగిరి సుందరమ్మ, పలురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

జాతీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/



యూపీలో ఇక మాఫియా పేరుతో ఎవ్వరినీ బెదిరించలేరు. 2017కు ముందు రాష్ట్రంలో శాంతి భద్రతలు దారుణంగా ఉండేవి. నిత్యం అల్లర్లతో చెడ్డపేరు ఉండేది. తాము అధికారంలోకి వచ్చాక మాఫియా అంతుచూశాము. యూపీ ప్రగతి బాటలో నడుస్తోందన్నారు.

- యోగి ఆదిత్యనాథ్ , యూపీ సీఎం

# అతిక్, అష్రఫ్‌ల హత్యపై 24న విచారణ

## పిటిషన్ స్వీకరించిన సుప్రీంకోర్టు



ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో రాజకీయ నాయకుడిగా మారిన గ్యాంగ్ స్టర్ అతిక్ అహ్మద్, అతని సోదరుడు అష్రఫ్ హత్యపై స్వతంత్ర దర్యాప్తును కోరుతూ దాఖలైన పిటిషన్‌ను ఏప్రిల్ 24న విచారించేందుకు సుప్రీంకోర్టు మంగళవారం అంగీకరించింది. పోలీసు సిబ్బంది వారిని చెకప్ కోసం ప్రయాగ్ రాజ్‌లోని మెడికల్ కాలేజీకి తీసుకువెళు తుండగా గత శనివారం రాత్రి మీడియా ఇంటరాక్షన్ మధ్యలో జర్నలిస్టులుగా నటిస్తున్న ముగ్గురు వ్యక్తులు ఇద్దరినీ పాయింట్-బ్లాంక్ రేంజ్‌లో కాల్చి చంపారు. తక్షణ విచారణను కోరుతూ న్యాయవాది విశాల్ తివారీ చేసిన సమర్పణలను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంది. ఉత్తరప్రదేశ్‌లో 2017 నుంచి ఇప్పటి వరకు జరిగిన 183 ఎన్‌కౌంటర్‌లపై విచారణ జరిపించాలని పిటిషన్‌లో కోరారు.కాల్పులకు కొన్ని గంటల ముందు, ఏప్రిల్ 13న ఝాన్సీలో జరిగిన పోలీసు ఎన్‌కౌంటర్‌లో అతని సహచరుల్లో ఒకరితో పాటు హతమైన అహ్మద్ కుమారుడు అసద్ అంత్యక్రియలు జరిగాయి. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని ప్రభుత్వం ఆరేళ్లలో ఎన్‌కౌంటర్లలో 183 మంది నేరస్థులను కాల్చిచంపిందని, ఇందులో అసద్, అతని సహచరులు కూడా ఉన్నారని చెబుతున్నారు. అతిక్, అష్రఫ్‌ల హత్యపై విచారణకు స్వతంత్ర నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని పిటిషన్‌లో కోరారు. 'ఉత్తరప్రదేశ్ స్పెషల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (లా అండ్ లా మరియు ఆదేశం), అతిక్, అష్రఫ్‌ల పోలీసు కస్టడీ హత్యపై కూడా విచారిందా'లని కోరారు. అతిక్ హత్యను ప్రస్తావిస్తూ "పోలీసుల ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్యానికి, చట్టానికి తీవ్రమైన ముప్పు. పోలీసు రాజ్యానికి దారితీస్తాయి" అని విజ్ఞప్తి చేసింది. "ప్రజాస్వామ్య సమాజంలో, పోలీసులు తుది న్యాయం అందించే విధానంగా మారడానికి లేదా శిక్షించే అధికారంగా మారడానికి అనుమతి. శిక్షించే అధికారం అనుమతించరాదు. ఆ అధికారం న్యాయవ్యవస్థకు మాత్రమే ఉంటుంది" అని పిటిషన్‌లో పేర్కొంది. చట్టవ్యతిరేక హత్యలు లేదా బూటకపు పోలీసు ఎన్‌కౌంటర్‌లకు చట్టంలో స్థానం లేదని పేర్కొంది. పోలీసులు "డేర్‌డెవిల్స్‌గా మారినప్పుడు, మొత్తం చట్టబద్ధమైన పాలన కుప్పకూలుతుంది. పోలీసులపై ప్రజల మనస్సుల్లో భయాన్ని సృష్టిస్తుంది. ఇది ప్రజాస్వామ్యానికి చాలా ప్రమాదకరం. ఇది మరిన్ని నేరాలకు కూడా దారి తీస్తుంది" అని పిటిషన్‌లో పేర్కొన్నారు.

## ఎన్‌సీపీలో ముసలం : బిజేపిలోకి అజిత్ పవార్ ?

మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, దేశంలోనే సీనియర్‌మోస్ట్ రాజకీయ నాయకుడు, ఎన్‌సీపీ వ్యవస్థాపకుడు శరద్ పవార్‌కు అజిత్ పవార్ షాక్ ఇవ్వబోతున్నారనే వార్త తీవ్ర సంచలనానికి దారితీస్తోంది. మహారాష్ట్రలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ)కి చెందిన అజిత్ పవార్ 30 మందికి పైగా ఎమ్మెల్యేలతో బీజేపీ చేరనున్నారని వార్తలు మంగళవారం మొత్తం దేశంలోనే సంచలనానికి కారణంగా నిలిచింది. అజిత్ పవార్ ముంబయిలో ఎమ్మెల్యేల సమావేశం ఏర్పాటు చేయనున్నారని సమాచారం. 30 నుంచి 34 మంది ఎన్సీపీ ఎమ్మెల్యేలు అజిత్ పవార్ బాటలో పయనించేందుకు వీలుగా బీజేపీ తీర్థం తీసుకోనున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. తిరుగుబాటు శివసేన నాయకుడు ఏక్‌నాథ్ షిండే ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సంవత్సరం లోపే ఎన్సీపీ నేత అజిత్ పవార్ బీజేపీలో చేరనుండటం కలకలం రేపుతోంది. రాబోయే రోజుల్లో తమ నాయకుడు అజిత్ పవార్ ఎలాంటి నిర్ణయం తీసుకున్నా ఆయనకు విధేయులుగా ఉంటామని ఎన్సీపీ ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. కాగా శివసేన (యూబీటీ) నాయకుడు సంజయ్ రౌత్ ఆదివారం ఎన్‌సీపీ అధినేత శరద్ పవార్ ఇటీవల ఉద్ధవ్ ఠాక్రేతో కలిసినపుడు తమ పార్టీ ఎప్పటికీ బీజేపీతో చేతులు కలపదని చెప్పినట్లు సమాచారం.

## రాజస్థాన్ మంత్రిపై ఎఫ్ఐఆర్

రాజస్థాన్ కేబినెట్ మంత్రి మహేష్ జోషితో పాటు మరికొందరిపై ఇక్కడ 38 ఏళ్ల వ్యక్తి ఆత్మహత్యకు సహకరించారనే ఆరోపణలపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు మంగళవారం తెలిపారు. సోమవారం సుభాష్ చౌక్ ప్రాంతంలోని ఓ గోడౌన్‌లో రాంప్రసాద్ అనే వ్యక్తి ఉరివేసుకుని చనిపోయాడు. కేబినెట్ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే మహేష్ జోషి, దేవేంద్ర శర్మ, లలిత్ శర్మ, హోటల్ రాయల్ పెరటన్ యజమాని ముంజ్ ట్యాంక్, దేవ్ అవస్థి, లాల్‌చంద్ దేవనానీలు తన కుటుంబాన్ని చాలా ఇబ్బందులకు గురిచేశారని తన జీవితాన్ని ముగించే ముందు రికార్డ్ చేసిన వీడియోలో వ్యక్తి ఆరోపించాడు.

## భారత్‌లో తొలి ఆపిల్ రిటైల్ స్టోర్ ప్రారంభం



ఐకానిక్ కన్స్యూమర్ టెక్నాలజీ కంపెనీ యాపిల్ దేశంలోని మొట్టమొదటి రిటైల్ స్టోర్‌ను మంగళవారం నాడు వినియోగదారుల కోసం చీఫ్ ఎగ్జిక్యూటివ్ టిమ్ కుక్ ప్రారంభించారు.

యు.ఎస్ ఆధారిత కంపెనీ ఇక్కడి బాంద్రా కుర్లా కాంప్లెక్స్ బిజినెస్ డిస్ట్రిక్ట్‌లోని ఒక మాల్‌లో తన స్టోర్‌ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన నాటి నుంచి పక్షం రోజులుగా ఉత్సాహం స్థాయిలు చాలా ఎక్కువగా ఉన్నాయి. 100 మంది సిబ్బంది, ఇతరుల హర్షధ్వానాల మధ్య, కుక్ లోపల నుంచి తలుపులు తెరిచి, అతిథులను వ్యక్తిగతంగా స్వాగతించారు. ముంబైలో ఈ స్టోర్‌ను ప్రారంభించిన తర్వాత గురువారం న్యూఢిల్లీలోని సాకేత్‌లో మరో స్టోర్ ప్రారంభం కానుంది.

## జీలకర్రకు రెక్కలు ఆకాశంలో విహరిస్తున్న ధరలు



దేశంలో సుగంధ ద్రవ్యాలు ధరలు పెరిగాయి. ద్రవ్యోల్బణం ప్రభావం వల్ల మసాలా దినుసులైన జీలకర్ర (జీరా) ధరలు ఆకాశన్నంటాయి. దేశంలో ప్రస్తుతం నెలకొన్న వాతావరణ సంక్షోభం వల్ల కిలో జీలకర్ర ధర 600 రూపాయలకు పెరిగింది. దేశంలో సుగంధ ద్రవ్యాల వ్యాపారానికి కేంద్రమైన గుజరాత్‌లోని ఉన్నా నగరంలో జీలకర్ర హోల్ సేల్ ధర క్వింటాల్‌కు 56 వేల రూపాయలకు చేరింది. జీలకర్ర సాగు చేసే రాజస్థాన్‌లో వాతావరణ పరిస్థితుల వల్ల దిగుబడి తగ్గింది. దీంతో డిమాండ్ మేర సరఫరా లేకపోవడంతో వీటి ధరలు పెంచారు. దీని సాగు విస్తీర్ణం గత ఏడాది కంటే 13 శాతం పెరిగినా దిగుబడి తగ్గడంతో ధరలు పెరిగాయి.

## 13కు చేరిన మహా 'వడదెబ్బ' మృతులు

మహారాష్ట్రలో బీజేపీ ప్రభుత్వాన్ని 'వడదెబ్బ మృతుల ఘటన' సెగ గట్టిగానే తగులుతోంది. మృతుల కుటుంబాలకు పరిహారం అందజేస్తామని, అస్వస్థతకు గురైన వారికి ఉచిత చికిత్స అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించినా, విపక్షాలు శాంతించడం లేదు. ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ ఏక్‌నాథ్ షిండే సర్కారు గద్దె దిగాలంటూ డిమాండ్ చేస్తున్నాయి. పైగా మహారాష్ట్ర రాయ్‌ఘడ్‌లో జరిగిన అవార్డు కార్యక్రమంలో భానుడి ప్రకోపం కారణంగా విషాదాన్ని మిగిల్చిన ఘటనలో మృతుల సంఖ్య 13కు చేరింది.

## హర్యానాలో రైస్ మిల్లు కూలి నలుగురు మృతి

మంగళవారం తెల్లవారుజామున హర్యానాలోని కర్నాల్ జిల్లాలోని గల తారావోరిలో మూడు అంతస్తుల రైస్ మిల్లు భవనం కూలిపోవడంతో బిహార్‌కు చెందిన నలుగురు వలస కూలీలు మృతి చెందగా, మరో 20 మంది గాయపడినట్లు పోలీసులు తెలిపారు. తెల్లవారుజామున 3 గంటల సమయంలో ఈ ఘటన జరిగినప్పుడు భవనంలో 150 మందికి పైగా కూలీలు ఉన్నారు. కర్నాల్ డిప్యూటీ కమీషనర్ అనిష్ యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ, "ఈ సంఘటనలో మొత్తం 24 మంది ప్రభావిత వ్యక్తులున్నారు. దాదాపు 150 మంది నివసించారు. కొంతమంది కిటికీల నుండి సకాలంలో బయటకు రాగలిగారు. బాధిత 24 మందిలో 20 మంది గాయపడ్డారు. నలుగురు చనిపోయారు".

## ఢిల్లీలోనే ఉన్నా : ముకుల్ రాయ్

సోమవారం సాయంత్రం నుంచి తన జాడలేదని కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తంచేసిన నేపథ్యంలో తాను వ్యక్తిగత పనుల నిమిత్తం ఢిల్లీలో ఉన్నానని టీఎంసీ సీనియర్ నాయకుడు ముకుల్ రాయ్ ప్రకటించారు. తాను దేశ రాజధానికి చేరుకున్నానని, అయితే "నిర్దిష్ట ఎజెండా ఏమీ లేదని" రాయ్ విలేకరులతో అన్నారు. "నేను చాలా ఏళ్లుగా ఎంపీగా ఉన్నాను. ఢిల్లీకి రాలేకపోతున్నా.. ఇంతకు ముందు క్రమం తప్పకుండా ఢిల్లీకి వచ్చేవాడిని" అని రాయ్ అన్నారు. రాయ్ తన పర్యటన ఎజెండా గురించి గట్టిగా మాట్లాడినప్పటికీ, పశ్చిమ బెంగాల్‌లోని రాజకీయ వర్గాలు అతని తదుపరి రాజకీయ ఎత్తుగడపై ఊహాగానాలతో నిండిపోయాయి. మాజీ రైల్వే మంత్రి కుమారుడు సుభ్రాగ్షు రాయ్ తన తండ్రి జాడ కనుగొనబడలేదని పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

అమెరికా నుంచి 400 హార్పూన్ నౌక విధ్వంసక క్షిపణులను తైవాన్ కొనుగోలు చేయనుంది. చైనా ఆక్రమణ నుంచి కాపాడుకోవడానికి వీటిని వినియోగించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.



# సూడాన్‌లో కొనసాగుతున్న వీధి పోరు

## 185 మంది మృతి, 1800 మంది గాయాలు

ఖార్టూమ్ - పేలుళ్ల ప్రతిధ్వనులు. దూసుకొస్తున్న బుల్లెట్లు , రాకెట్లు, తుపాకుల్ల షికార్లు, ఆకాశాన్నంటుతున్న నల్లటి పొగ. దైనందిన జీవితాన్ని నిమిష నిమిషం భయంతో గడపడం. ఆకాశమంతా నల్లటి మబ్బులు కప్పినట్లుగా కనిపిస్తున్న పొగ... ఇదీ ప్రస్తుతం సూడాన్ రాజధాని ఖార్టూమ్‌లో కనిపిస్తున్న దృశ్యాలు. సూడాన్ రాజధాని ఖార్టూమ్, దేశంలోని అనేక ఇతర ప్రాంతాల్లో జీవితం అకస్మాత్తుగా, చాలా నాటకీయంగా అధ్వానమైన స్థితిలోకి మారింది. సూడాన్‌లో రెండు తిరుగుబాటు వర్గాల మధ్య ప్రారంభమైన పోరు సోమవారం మూడోరోజూ కొనసాగింది. ఈ రెండు దళాలు దేశంపై నియంత్రణ కోసం సైనిక ప్రభుత్వంతో పోరు సలుపుతున్నవే అయినప్పటికీ ఎవరికి వారు ఆధిపత్యం కోసం పరస్పరం ఒకరిపై మరొకరు గత మూడు రోజులుగా జరుపుతున్న యుద్ధంలో ఇప్పటికి 185 మంది మరణించారు. వీరిలో పౌరులు కూడా ఉన్నారు. ఈ పోరులో మరో 1800 మంది గాయపడ్డారు. ఈ ఘర్షణ వాతావరణాన్ని ఇద్దరు జనరల్స్ నియంత్రిస్తున్నారు.



సూడానీస్ సాయుధ దళాల (ఎస్ఏఎఫ్) నాయకుడు అబ్దేల్ ఫత్తా అల్-బుర్హాన్, పారామిలిటరీ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ (ఆర్ఎస్ఎఫ్) అధిపతి హేమెడ్టీ అనే మొహమ్మద్ హమ్దాన్ దగాలో. ఇద్దరూ కలిసి పనిచేశారు, కలిసి తిరుగుబాటు చేశారు. ప్రస్తుతం వారిద్దరి మధ్యా ఆధిపత్యపోరు సూడాన్‌ను అతలాకుతలం చేస్తోంది. తిరుగుబాటుదారులతో పోరాడటానికి సాధారణ దళాలు, హెమెడ్టీ ఆర్ఏఎఫ్‌కు కమాండర్ అయ్యాడు. చివరికి నెలల తరబడి ప్రజల నిరసనల తర్వాత 2019 ఏప్రిల్‌లో బషీర్‌ను పడగొట్టడానికి జనరల్స్ కలిసిపోయారు. తరువాత వారు పౌర-నేతృత్వంలోని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు 2003లో ప్రారంభమైన సూడాన్ పశ్చిమ ప్రాంతంలో జరిగిన అంతర్యుద్ధంలో డార్ఫుర్ తిరుగుబాటుదారులకు వ్యతిరేకంగా జరిగిన పోరులో ఇద్దరూ కీలక పాత్రలు పోషించారు. డార్ఫర్‌లో సుడానీస్ సైన్యాన్ని నియంత్రించడానికి జనరల్ బుర్హాన్ రంగంలోకి దిగాడు. హేమెడ్టీ అనేక అరబ్ మిలీషియాల్లో ఒకదానికి కమాండర్, దీనిని సమిష్టిగా జంజావీద్ అని పిలుస్తారు. గత మూడు రోజులుగా ఆధిపత్యం కోసం పోరు సలుపుతున్న ఈ రెండు దళాలను నియంత్రించేందుకు అధికారంలో ఉన్న ప్రభుత్వ సైనికులు కూడా వీధిపోరాటంలో పాల్గొంటున్నారు.
దీంతో సాధారన పౌరులు భయాందోళనలతో ఇళ్లకే పరిమితమయ్యారు. పోరాటం చెలరేగినప్పటి నుంచి కనీసం 185 మంది మరణించాని. 1,800 మందికి పైగా గాయపడ్డారని ఐరాస రాయబారి వోల్కర్ పెర్థెస్ విలేకరులతో అన్నారు. ఎంత మంది పౌరులు లేదా పోరాట యోధులు మరణించారనే దానిపై అధికారిక సమాచారం లేదు. ఇద్దరు జనరల్స్‌కు మానవ హక్కుల ఉల్లంఘన, సుదీర్ఘ చరిత్ర ఉంది

## పాక్‌లో విరిగిపడిన కొండచరియలు

ఇస్లామాబాద్ - పాకిస్తాన్‌లోని టోర్ఖమ్ సరిహద్దుకు దగ్గరగా ఉన్న రహదారిపై కొండచరియలు విరిగి పడడంతో అనేక ట్రక్కులు, పౌరులు చిక్కుకుపోయి వుంటారని భావిస్తున్నారు. వాయువ్య పాకిస్థాన్‌లోని ఖైబర్ పాస్ గుండా ప్రధాన రహదారిపై ఉరుములు మెరుపులతో కూడిన తుఫాను కారణంగా మంగళవారం కొండచరియలు వరిగిపడంకనీసం 10 ట్రక్కులు శిథిలాల కింద చిక్కుకుపోయాయి. డజన్ల కొద్దీ ప్రజలు చిక్కుకున్నారని అధికారులు తెలిపారు. "తుఫాను సమయంలో కారణంగా టోర్ఖమ్ సరిహద్దుకు సమీపంలో కొండచరియలు విరిగిపడటంతో పది నుంచి 15 ట్రక్కులు పూర్తిగా లేదా పాక్షికంగా కప్పబడి ఉన్నాయి" అని ఖైబర్ జిల్లా డిప్యూటీ కమిషనర్ అబ్దుల్ నాసిర్ ఖాన్ రాయిటర్స్‌తో అన్నారు. గాయపడిన ముగ్గురిని గుర్తించామని, మరింత మంది ప్రాణాలతో బయటపడిన వారి కోసం రెస్క్యూ బృందాలు వెతుకుతున్నాయని అధికారులు తెలిపారు.

## కాలిఫోర్నియా గురుద్వారా కాల్పులు 17 మంది అరెస్టు



వాషింగ్టన్- శాక్రమెంటోలోని గురుద్వారా వద్ద జరిగిన 11 కాల్పులకు సంబంధించి 17 మందిని అరెస్టు చేశారు. ఇందులో ఎక్కువ మంది స్థానిక సిక్కు సమాజానికి చెందినవారు, ఒక బహుళ-ఏజెన్సీ దర్యాప్తులో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. 20 చోట్ల వరుస దాడులు నిర్వహించినట్లు అధికారులు ప్రకటించారు. ఉత్తర కాలిఫోర్నియాలోని లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సోమవారం మాట్లాడుతూ, ఈ గ్రూపుల సభ్యులు స్టాక్‌టన్ సిక్కు దేవాలయంలో సామూహిక కాల్పులకు పాల్పడ్డారని ఆరోపిస్తూ, 2022 ఆగస్టు 27న గురుద్వారా వెలుపల ఐదుగురు వ్యక్తులు కాల్చిచంపబడ్డారు. మార్చి 23న శాక్రమెంటో సిక్కు ఆలయంలో కాల్పులు జరిపారు. . 2023లో ఇక్కడ ఇద్దరు వ్యక్తులు కాల్చబడ్డారు. కాలిఫోర్నియా అటార్నీ జనరల్ రాబ్ బొంటా, యుబా సిటీ పోలీస్ చేసిన ప్రకటన ప్రకారం, ఉత్తర కాలిఫోర్నియాలోని 20 ప్రదేశాలలో ఆదివారం సెర్చ్ వారెంట్‌లను అమలు చేస్తున్న ఏజెంట్లతో పెద్ద ఎత్తున ఆపరేషన్‌లో 17 మంది నేరస్థుల అరెస్టులు. ప్రధానంగా స్థానిక సిక్కు కమ్యూనిటీ సభ్యులు జరిగాయి.

## భార్య వ్యాపార సంబంధం సునాక్‌పై విచారణ

లండన్ - బ్రిటీష్ ప్రధాని రిషి సునాక్ తన భార్య అక్షతా మూర్తికి పిల్లల సంరక్షణ సంస్థలో వ్యాపార ఆసక్తి ద్వారా ప్రయోజనం చేకూర్చే బడ్జెట్ పాలసీకి సంబంధించిన వడ్డీ బాధ్యతల పార్లమెంటరీ ప్రకటన కింద వాచ్‌డాగ్ విచారణను ఎదుర్కొంటున్నారు. యు.కె. పార్లమెంటరీ కమీషనర్ ఫర్ స్టాండర్డ్స్, హౌస్ ఆఫ్ కామన్స్ స్వతంత్ర అధికారి, పార్లమెంటులోని వ్యక్తిగత బ్రిటీష్ సభ్యులు 'కోడ్ ఆఫ్ కండక్ట్' కింద నియమాన్ని ఉల్లంఘించిన సాక్ష్యాలను చూసే బాధ్యతను కలిగి ఉన్నారు. డౌనింగ్ స్ట్రీట్ ప్రకారం మంత్రి వర్గ ప్రయోజనాలు "పారదర్శకంగా ప్రకటించబడ్డాయి" అని డౌనింగ్ స్ట్రీట్ చెప్పినట్లుగా, వాచ్‌డాగ్ జాబితాలోని క్రియాశీల విచారణలలో గత గురువారం ప్రవర్తనా నియమాలలోని పేరా 6 కింద సునాక్. విచారణ ప్రారంభమైంది.

## 'పంజాబ్'కు నిధులు లేవు: పాక్ పార్లమెంట్

ఇస్లామాబాద్ - పంజాబ్ ప్రావిన్స్‌లో ఎన్నికల ఖర్చులు భరించేందుకు ఫెడరల్ ప్రభుత్వానికి పీకేఆర్ 21 బిలియన్లు అందించాలనే అనుబంధ డిమాండ్‌ను పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీ తిరస్కరించింది. తద్వారా సుప్రీం కోర్టు ఆదేశాలను ధిక్కరించింది. పంజాబ్ ప్రావిన్స్‌లో ఎన్నికలకు నిధులు విడుదల చేయాలని, భద్రత కల్పించాలని పాకిస్తాన్ సుప్రీంకోర్టు ఫెడరల్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పంజాబ్‌లో సాధారణ ఎన్నికలు నిర్వహించేందుకు పాకిస్థాన్ ఎన్నికల కమిషన్ (ఈసీపీ)కి నిధులు విడుదల చేయాలని ఫెడరల్ ప్రభుత్వాన్ని కోరింది. పాకిస్తాన్ న్యాయ మంత్రి అజం తరార్ అవసరమైన నిధులను మంజూరు చేయడానికి సారాంశాన్ని తరలించిన తర్వాత జాతీయ అసెంబ్లీ మెజారిటీ ఓటుతో అనుబంధ డిమాండ్‌ను తిరస్కరించింది. స్పీకర్ రాజా పర్వైజ్ అష్రఫ్ వాయిస్ ఓటింగ్ కోసం సభ ముందు ఉంచారు. తర్వాత జాతీయ అసెంబ్లీ సభ్యులు దానిని తిరస్కరించారు. ఎన్నికల కోసం



నిధులు విడుదల చేయనందుకు ప్రధాని షెహబాజ్ షరీఫ్‌పై ధిక్కార చర్యలు చేపట్టాలని పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పిటిఐ) సోమవారం సుప్రీంకోర్టును డిమాండ్ చేసింది. కోర్టు ధిక్కారానికి పాల్పడినందుకు ప్రధానమంత్రి, ఆయన మంత్రివర్గంపై న్యాయస్థానం విచారణ ప్రారంభించి. అసమానత్వం వహించాలని పిటిఐ ఉపాధ్యక్షుడు చౌదరి అన్నారు. పాక్ అత్యున్నత న్యాయస్థానం అధికారులను పిలిపించి, ధిక్కార చర్యలను ఎప్పుడైనా ప్రారంభించే అవకాశం ఉందని పరిణామాలతో తెలిసిన వ్యక్తులు తెలిపారు.

## పుతిన్ విమర్శకుడికి 25 ఏళ్ల జైలు

న్యూయార్క్ - ఉక్రెయిన్‌లో రష్యా యుద్ధం, క్రెమ్లిన్ అసమ్మతిని అణచివేయడంపై దేశద్రోహానికి పాల్పడినట్లు నిర్ధారించిన తరువాత మాస్కో కోర్టు సోమవారం అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై విమర్శలు చేసే ప్రముఖ విమర్శకుడు వ్లాదిమిర్ కారా-ముర్జాకు 25 సంవత్సరాల జైలు శిక్ష విధించింది. కారా ముర్జా మద్దతుదారులు ఈ తీర్పు రష్యా మరియు వెలుపల ఉన్న క్రెమ్లిన్ వ్యతిరేక కార్యకర్తలకు చిల్లింగ్ సందేశాన్ని పంపుతుందని అన్నారు. 'ఇది ఒక రాజకీయ నాయకుడిగా, పౌరుడిగా అతని పనిని భయపెట్టేది. కానీ చాలా ఉన్నతమైన అంచనా' అని కారా-ముర్జా న్యాయవాదులలో ఒకరైన మరియా ఈస్మాంట్ కోర్టు వెలుపల చెప్పారు. కార్యకర్త, చరిత్రకారుడు. పాత్రికేయుడు కారా-ముర్జా, 41, సంవత్సరాలుగా పుతిన్‌కు వ్యతిరేకంగా అత్యంత రాజీపడని స్వరంలో ఒకటిగా ఉన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

సాధారణంగా నెలలు నిండుతున్న గర్భిణీలకు ఆహార కోరికలు పెరుగుతాయి. ఇది చలికాలం. సరైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం కాబట్టి గర్భిణీ స్త్రీలు ఈ చలికాలంలో మంచి పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి.



# పైసా పైసా కూడబెట్టి గ్రామాభివృద్ధికి బాటలు



అల్లూరి సీతారామరాజు జిల్లా.. జోలాపుట్ పంచాయతీలో కొండపై ఉంటుంది తోటగొడిపుట్ అనే గిరిజన గ్రామం. అక్కడికి వెళ్లాలంటే మట్టి మార్గమూ లేదు. ఊళ్లోకి వెళ్లాలంటే రాళ్లురప్పలు, ముళ్లు దాటుకుని మూడు కిలోమీటర్లు సన్నని మార్గంలో నడవాలి. తిరుగు ప్రయాణం ఆలస్యమైందో.. చీకటి భయం. అనుకోని ప్రమాదాలు సంభవించినా.. చేతిలో ఎంత బరువు ఉన్నా సరే.. కొండ దిగి, ఎక్కాల్సిందే. ఈ కారణంగానే గ్రామంలోని కుటుంబాలెన్నో వేరే ఊళ్లకి వలస వెళ్లిపోయాయి. అధికారుల వద్ద ఎన్నిసార్లు రోడ్డు విషయం ప్రస్తావించినా పట్టించుకున్న నాథుడే లేడు. ఏళ్లుగా పరిస్థితి మారకపోవడం, ఊళ్లో ఇంకా కొన్ని కుటుంబాలే మిగలడంతో జమ్మే ఆవేదనకు గురైంది. ఎలాగైనా రోడ్డు వేయించాలని పూనుకుంది ఆమె. ఆమె ఏ రాజకీయ నాయకురాలో, ఉన్నత కుటుంబానికి చెందిన వ్యక్తో కాదు.. ఓ సామాన్య ఆరోగ్య కార్యకర్త. మంచి ఇల్లూ లేదామెకు. ఇంటి కోసమని పైసా పైసా కూడబెడుతూ వచ్చింది. ఆ సొమ్ముతో ఊరి కష్టం తీర్చాలనుకుంది. భర్త సహకారంతో నాలుగేళ్లుగా పోగేసిన రూ.2 లక్షలతో మూడు కిలోమీటర్ల మేర మట్టి రోడ్డు వేయిస్తోంది. ఇప్పటికే దాదాపు రెండు కిలోమీటర్ల మేర పూర్తయింది.

## అందరికీ సాయపడే రోడ్డే ముఖ్యమనిపించింది



'మాది అరకు పక్కన గ్రామం. నా చిన్నతనంలోనే నాన్న చనిపోయారు. ఇద్దరు అన్నయ్యల్ని, నన్ను అమ్మే కష్టపడి పెంచింది. 2017లో పెళ్లై తోటగొడిపుట్‌కి కాపురానికొచ్చా. ఇద్దరు అబ్బాయిలు. అందరూ వలస వెళ్లడంతో ఊళ్లో 9 కుటుంబాలే మిగిలాయి. అందరూ అలా వెళ్లిపోతుంటే బాధేసేది. నేను ఆరోగ్య కార్యకర్తని. నెలకు రూ.4 వేలు జీతం. కొన్ని రోజుల క్రితం.. ఓ గర్భిణికి ఆరోగ్యం పాడైంది. డోలీలో ఆసుపత్రికి తీసుకెళ్దామంటే మోయడానికీ మనుషులు లేరు. అందరూ పని కోసమని కొండ దిగారు. ఆ అమ్మాయి పరిస్థితి విషమించి గర్భస్రావమైంది. చనిపోయే పరిస్థితి. కబురు పెడితే ఏఎన్ఎమ్‌లు, డాక్టర్ పైకొచ్చి చికిత్స చేయడంతో బతికింది. అనారోగ్యమొస్తే ఊళ్లో వృద్ధుల పరిస్థితీ ఇంతే! తాగునీటికీ ఎంతో దూరం వెళ్లి తెచ్చుకోవాలి. అదీ ఇబ్బందే! ఇవన్నీ చూశాక నాకు మాత్రమే ఉపయోగపడే ఇంటికంటే అందరికీ సాయపడే రోడ్డే ముఖ్యమనిపించింది' - జమ్మే

హెల్ప్ డెస్క్

## నిమ్మరసంతో పాదాలపై ట్యాన్‌ను వదిలిద్దాం..

పాదాలపై ట్యాన్‌ను నిమ్మరసం వదలగొడుతుంది. దీని కొద్దిగా నిమ్మరసం తీసుకొని దానిలో సరిపడా పంచదారను కలిపి మిశ్రమంగా తయారుచేయాలి. ఇది స్క్రబ్‌లా పనిచేస్తుంది. దీంతో పాదాలను కాసేపు మర్దన చేసుకొంటే సరిపోతుంది. ట్యాన్‌తో పాటు మృతకణాలు సైతం ఈ ప్యాక్ ద్వారా తొలగిపోతాయి. చర్మం కాంతివంతంగానూ తయారవుతుంది. ఈ ప్యాక్‌ని తరచుగా ఉపయోగిస్తూ ఉంటే.. పాదాలపై ట్యాన్ పేరుకోకుండా కూడా జాగ్రత్తపడచ్చు. నిమ్మరసం, పంచదార మిశ్రమమే కాకుండా కొద్దిగా నిమ్మరసాన్ని పాదాలకు రాసి అరగంట సమయం ఆరనిచ్చిన తర్వాత కడిగేసినా ఫలితం ఉంటుంది. అలాగే నిమ్మరసంలో కొద్దిగా తేనెను కలిపి ఆ మిశ్రమాన్ని పాదాలకు రాసుకోవాలి. ఆరిన తర్వాత శుభ్రం చేసుకొంటే పాదాలు అందంగా కనిపిస్తాయి.

## ఆహార మార్పులతో హార్మోన్ల సమస్యకు పరిష్కారం



హెల్దీ ఫుడ్

మహిళల్లో హార్మోన్ల అసమతుల్యత ఎక్కువే. అధిక ఒత్తిడి, నెలసరి, గర్భధారణ.... వంటి వివిధ సందర్భాల్లో మనకు ఈ సమస్య ఎదురవుతూ ఉంటుంది. ఇలాంటప్పుడు కొన్నిసార్లు ఈస్ట్రోజెన్ స్థాయులు పెరిగేందుకు మందులు వాడతాం... కానీ, ఆహారంలో కొన్ని మార్పులు చేసుకున్నా సరిపోతుందని అంటారు పోషకాహార నిపుణులు. వెల్లుల్లి... కూరలూ, పచ్చళ్లు, పాస్తా, సూపులు, సలాడ్‌లు...ఏ రకమైన ఆహారపదార్థమైనా సరే అందులో వెల్లుల్లి ఉండేలా చూసుకోండి. వీటిల్లో ఉండే ఐసోఫ్లేవనాయిడ్లు మహిళల్లో ఈస్ట్రోజెన్ స్థాయిని పెంచుతాయి. ఎముకల్ని కూడా పటిష్టంగా ఉంచుతాయి. క్యాలీఫ్లవర్, బ్రకలి, మొలకలు వంటివి రోజూ తీసుకోవాలి. ఇవి క్యాన్సర్ నిరోధకాలుగా పనిచేస్తాయి. వీటి నుంచి యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు పుష్కలంగా లభిస్తాయి. అన్ని కూరగాయలనూ ఆహారంలో భాగం చేసుకుంటే చాలు..హార్మోన్ల అసమతుల్యతను అధిగమించొచ్చు. పిస్తా, బాదం, అంజీరా వంటి డ్రైఫ్రూట్స్‌లో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఈస్ట్రోజెన్ శాతాన్ని పెంచేందుకు సాయపడతాయి. రోజూ కొంత పరిమాణంలో నట్స్ నానబెట్టి తీసుకుంటే శరీరానికి చాలా మేలు చేస్తాయి. ఈస్ట్రోజెన్ అధికంగా అందించే వాటిలో అవిసెగింజలు ముందుంటాయి. అవిసెల్లో లిగ్నెన్స్ శాతం ఎక్కువ. ఇవి ఈస్ట్రోజెన్‌ను పెంచేందుకు సాయపడతాయి. రాత్రి ఒక చెంచా గింజల్ని నీళ్లల్లో నానబెట్టి పరగడపున తీసుకుంటే సరి. ఇతర అనారోగ్య సమస్యలకు కూడా ఇవి చెక్ పెడతాయి.

హెల్ప్ డెస్క్

## జుట్టు సమస్యలకు చెక్ పెట్టే మసాజ్

కేశ సౌందర్య సమస్యలన్నింటికీ చెక్ పెట్టే అద్భుత సాధనం మసాజ్ అంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో వారానికోసారి హెయిర్ మసాజ్ చేసుకోవడం వల్ల కుదుళ్లకు దృఢత్వాన్ని చేకూర్చడంతో పాటు జుట్టు ఆరోగ్యాన్ని సైతం పెంపొందించుకోవచ్చని చెబుతున్నారు. జుట్టు నిర్జీవంగా మారడం, పీసీఓఎస్, థైరాయిడ్.. వంటి సమస్యలతో బాధపడే వారితో పాటు ఇతరుల్లోనూ జుట్టు విపరీతంగా రాలిపోవడం, చుండ్రు, అలోపేసియా (కుదుళ్లలో అక్కడక్కడా జుట్టు ప్యాచుల్లా రాలిపోవడం).. తదితర జుట్టు సమస్యలన్నీ కుదుళ్ల నుంచే మొదలవుతాయి. అందుకే ముందుగా దాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ క్రమంలో వారానికోసారి కుదుళ్లను మసాజ్ చేసుకోవడం చాలా ముఖ్యం. అలాగని పార్లర్లు/స్పాలకే వెళ్లక్కర్లేదు. ఇంట్లోనే సులభంగా ఎవరికి వారు మసాజ్ చేసుకోవచ్చు. అయితే ఇందుకోసం ఈ ప్రత్యేకమైన నూనెను తయారుచేసుకోవాల్సి ఉంటుంది.

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/



"ప్రతి భాషలోనూ ఓ ప్రత్యేకమైన శక్తి కనిపిస్తుంటుంది. అందుకే పలు భాషల్లో నటించడాన్ని గౌరవంగా భావిస్తుంటా. నటిగా నాకు ఇంకా చాలా లక్ష్యాలే ఉన్నాయి. ముఖ్యంగా మహిళల్లో స్ఫూర్తిని నింపే పాత్రలు చేయాలని ఉంటుంది"

- పూజాహెగ్డే



30

ఎన్టీఆర్ 30వ చిత్రం హైదరాబాద్‌లో కీలకమైన రెండో షెడ్యూల్‌ను మొదలుపెట్టారు. కథానాయిక జాన్వీకపూర్ పాల్గొంటున్నట్లు తెలిసింది.



## 'గ్రాండ్ వెల్‌కమ్ టూ మై గ్రాండ్ బేబీ'..

ఇలియానా పెట్టిన ఓ ఇన్‌స్టా పోస్ట్ తెగ వైరలవుతోంది. తాను తల్లి కాబోతున్నట్లు అర్థం వచ్చేలా ఓ ఫొటోను షేర్ చేసింది. ఇది చూసిన అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. సరికొత్త సాహస యాత్ర మొదలు కానుంది అని రాసి ఉన్న చిన్న పిల్లల టీ షర్ట్ షేర్ చేసిన గోవా బ్యూటీ.. మెడలో అమ్మ అని రాసి ఉన్న లాకెట్ ఫొటోతో షాక్ ఇచ్చింది. అంతే కాదు.. "నా లిటిల్ డార్లింగ్‌ను చూసేందుకు ఆత్రుతగా ఎదురుచూస్తున్నాను. కమింగ్ సూన్" అనే క్యాప్షన్‌ను రాసింది. ఇక ఇలియానా పోస్ట్‌కు ఆమె తల్లి కామెంట్ చేశారు. 'గ్రాండ్ వెల్‌కమ్ టూ మై గ్రాండ్ బేబీ' అంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ పోస్ట్ చూసిన పలువురు నెటిజన్లు, ప్రముఖులు ఇలియానాకు కంగ్రాట్స్ చెబుతున్నారు. మరికొందరేమో 'పెళ్లి ఎప్పుడు జరిగింది... ఫ్యామిలీ ఫొటో పెట్టండి' అంటూ కామెంట్స్ చేస్తున్నారు.



## 'విరూపాక్ష' నటుడిగా పునర్జన్మనిస్తుంది

సాయిధరమ్ తేజ్ హీరోగా నటించిన సినిమా 'విరూపాక్ష'. సంయుక్త మీనన్ నాయిక. కార్తీక్ దండు దర్శకత్వం వహించారు. ఈ చిత్రాన్ని బాపినీడు సమర్పణలో శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్ఎల్‌పీ, సుకుమార్ రైటింగ్స్ పతాకాలపై బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ నెల 21న పాన్ ఇండియా స్థాయిలో విడుదలకానుంది. తాజాగా ఈ చిత్ర ప్రీ రిలీజ్ కార్యక్రమాన్ని ఏలూరులో నిర్వహించారు. హీరో సాయిధరమ్ తేజ్ మా ట్లాడుతూ బైక్ యాక్సిడెంట్ జరిగాక ఎంతో బాధను అనుభవించాను. నేను మళ్లీ నిలదొక్కుకోవాలి అనే పట్టుదలతో ఆ కష్టాన్ని ఎదుర్కొన్నాను. సుకుమార్ ఈ సినిమాకు నిర్మాత కావడం సంతోషాన్నిచ్చింది. ఈ సినిమా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుంది' అన్నారు. సుకుమార్ మాట్లాడుతూ 'ప్రమాదం నుంచి బయటపడ్డాక సాయితేజ్ నటిస్తున్న సినిమా ఇది. ఈ చిత్రం కోసం ఆయన ఎంతో కష్టపడ్డారు. నటుడిగా ఇది సాయిధరమ్ తేజ్‌కు పునర్జన్మ లాంటిది' అన్నారు.

# క్రీడలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ మే 28 వరకు జరగనుంది.



## పేద క్రికెటర్ల కోసం హాస్టల్ నిర్మిస్తున్న రింకు

ఆర్థికంగా ఇబ్బందిపడుతోన్న వర్ధమాన క్రికెటర్ల కోసం అలీగఢ్‌లో హాస్టల్ నిర్మిస్తున్నాడు కోల్‌కతా నైట్‌రైడర్స్ రింకూ సింగ్. ఇందుకోసం రూ.50 లక్షలు వెచ్చిస్తున్నాడు. "ఆర్థిక వనరులు లేని యువ ఆటగాళ్ల కోసం హాస్టల్ నిర్మించాలని అతడు ఎప్పటి నుంచో అనుకుంటున్నాడు. ఇప్పుడు ఆర్థికంగా నిలదొక్కుకోవడంతో హాస్టల్ నిర్మించాలని నిర్ణయించుకున్నాడు" అని అలీగఢ్‌కు చెందిన రింకూ చిన్నప్పటి కోచ్ జాఫర్ చెప్పాడు. జాఫర్.. జిల్లా క్రికెట్ సంఘానికి చెందిన 15 ఎకరాల స్థలంలో అలీగఢ్ క్రికెట్ స్కూల్, అకాడమీ నడిపిస్తున్నాడు. అక్కడే ఇప్పుడు రింకూ హాస్టల్‌ను నిర్మిస్తున్నాడు.

### ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు

రాజస్థాన్ x లఖ్‌నవూ

జైపూర్ - రా.7.30

# గెలిచే మ్యాచ్‌లో ఓడిపోయారు ఆర్‌సీబీ ఓటమికి కారణాలివే..



చెన్నై, బెంగళూరు జట్ల మధ్య జరిగిన మ్యాచ్ చాలా థ్రిల్లింగ్‌గా జరిగింది. భారీ స్కోర్లు నమోదైన ఈ మ్యాచ్‌లో ఆర్‌సీబీ పోరాడినా, చివరకు ఓటమి తప్పలేదు. డుప్లెసిస్, మ్యాక్స్‌వెల్ క్రీజులో ఉన్నప్పుడు బెంగళూరు ఈజీగా గెలిచేస్తుందకున్నారు. ఆర్‌సీబీ ఓటమికి ప్రధానంగా రెండు కారణాలు కనిపిస్తున్నాయి. అవేంటంటే.. బౌలింగ్ వేసేప్పుడు కాన్వే(83), దూబే(50)లను అవుట్ చేయడానికి ఆర్‌సీబీ వద్ద ఎలాంటి ప్లాన్ కనిపించలేదు. వీళ్లను ట్రాప్ చేసేందుకు ఎవరూ ప్రయత్నించలేదు. ఇది చెన్నై భారీ స్కోరు చేయడానికి బాగా ఉపయోగపడింది. ఆ సమయంలోనే మ్యాచ్ ఆర్‌సీబీ చెయ్యి జారిందని చెప్పాలి. ఇక ఛేజింగ్‌లో బెంగళూరు అదరగొట్టిందనే చెప్పాలి. కానీ కీలక సమయంలో ధోనీ తెలివైన కెప్టెన్సీతో డుప్లెసిస్, మ్యాక్స్‌వెల్ ఇద్దరూ అవుట్ అయ్యారు. ఆ తర్వాత దినేష్ కార్తీక్ కూడా పెవిలియన్ చేరాడు. ఇలాంటి సమయంలో కొంచెం భారీ షాట్లు ఆడగలిగే హసరంగను బ్యాటింగ్‌కు పంపాల్సింది. కానీ ఇంపాక్ట్ ప్లేయర్‌గా సూయష్ ప్రభుదేశాయిని పంపించింది. అతను తన శక్తిమేర ప్రయత్నించాడు కానీ ఫలితం లేకపోయింది. ఆ తర్వాత చివర్లో బ్యాటింగ్ చేయడానికి వచ్చిన హసరంగ చేయడానికి ఏం మిగల్లేదు. తీవ్రమైన ఒత్తిడిలో ఉన్న సమయంలో అతనికి పెద్దగా బ్యాటింగ్ చేసే అవకాశమూ రాలేదు. దీంతో ఆర్‌సీబీ ఓటమి ఖాయమైంది. షాబాజ్ అహ్మద్ స్థానంలో హసరంగను పంపితే మ్యాచ్ ఫలితం వేరేలా ఉండేది. ఎందుకంటే హసరంగ నాణ్యమైన ఆల్‌రౌండర్. కానీ అతన్ని ఉపయోగించుకోవడం ఆర్‌సీబీకి చేతకాలేదు.

చైతన్యరథం

# కరీంనగర్‌లో ఇంటింటికి తెలుగుదేశం



కరీంనగర్ నగరంలోని గణేష్ నగర్ (50వ డివిజన్) లో డివిజన్ నాయకులు సిద్ధం నర్సయ్య ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటా తెలుగుదేశం ప్రభుత్వకాలంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కరపత్రంలను పంపిణీ చేస్తూ రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలుపాలని, సి.పి.ఐ. నాయకులను కలుసుకొని కోరారు. తెలుగుదేశం ప్రభుత్వంలో చేసిన అభివృద్ధిని ఎవరు చేయలేదని, టి.ఆర్.ఎస్ లో దోచుకోవడం, దాచుకోవడంలో మాత్రం అభివృద్ధి జరిగినదని అన్నారు. ప్రజాసంపదను దోచుకొనేవారు మనకు అవసరమా ప్రజలు అలోచించాలన్నాను. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న 8ఏళ్ల కాలంలో ఒక్కపైస కూడ దోపిడి జరగలేదు నీతి మంతమైన పాలనను అందించిన ఘనత ఈదేశంలో ఎన్టీఆర్ కే దక్కిందన్నారు. చంద్రబాబు పాలనలో జన్మభూమి ద్వారా పల్లెలు, పట్టణాలు అభివృద్ధి జరిగిన విషయం ప్రజలు మరువరాదని కోరారు. అందుకే ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీని ప్రజలకోసం ఆదరించాలని ఈ సందర్భంగా నియోజకవర్గ కోఆర్డినేటర్ కళ్యాడపు ఆగయ్య కోరారు. ఈ కార్యక్రమంలో సిద్ధం గంగాభావాని, అశోక తదితరులు పాల్గొన్నారు.



తనను తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర అర్గనైజింగ్ సెక్రటరీగా నియమించినందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకు సంధ్య పోగు రాజశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.

# రోటిబండతండా ఇంటింటికి తెలుగుదేశం



"ఇంటింటికి తెలుగు దేశం పార్టీ "కార్యక్రమంలో భాగంగా మంగళవారం మహబూబాబాద్ జిల్లా రోటిబండతండా గ్రామ పంచాయతిలో కోండపల్లి రామచంద్రమ్మ ఏంపిటిసి ఆద్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కోండపల్లి మహబూబాబాద్ టిడిపి పార్లమెంట్ అద్యక్షలు, రామచందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో టిడిపి ప్రభుత్వ హయంలోనే గ్రామాల అబివృద్ధి జరిగిందని. చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్నప్పుడు గ్రామాలకు, తండాలకు జన్మభూమి ద్వారా మంచినీటి ట్యాంకులు,రోడ్లు,పాఠశాలలు ,రైతులకు సాగునీటికాలువలు ఏర్పాటు చేశారని గుర్తుచేసారు. రాష్ట్రంలో కాసాని జ్ఞానేశ్వర్ నాయకత్వంలో పార్టీ బలపడు తుందని. రాబోయే ఎన్నికల్లో టిడిపి అత్యధిక స్థానాల్లో గెలిచి కీలకంగా మారుతుందని తెలిపారు. అనంతరం పార్టీ సభ్యత్వం నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ నాయకులు ప్రేమ్ చంద్ వ్యాస్,టిడిపి మండల ప్రదాన కార్యదర్శి అజ్మీర సుమన్, జిల్లా నాయకులు బాలు, యువత నాయకులు రాజేశ్ ,తండా నాయకులు అజ్మీర వీరన్న, బానోత్ వీరన్న, బానోత్ రంగ్యా, గణేశ్, మంచ్యా, బారతి, దశ్మిలు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు నేడు రావుల ఇఫ్తార్ విందు



వనపర్తి జిల్లా కేంద్రంలో ముస్లిం సోదరులకు మాజీ ఏంపి, తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, రావుల చంద్రశేఖర్ రెడ్డి బుధవారం సాయంత్రం 6.30 గంటలకు ఇఫ్తార్ ఇస్తున్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా వనపర్తి పట్టణ ముస్లిం సోదరులకు ప్రతి రంజాన్‌కు రావుల చంద్రశేఖర్ రెడ్డి ఇఫ్తార్ ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది.

# వివేకా హత్యలో తన పాత్రపై జగన్ జవాబు చెప్పాలి !



డాక్టర్ ఎస్ బి సుధాకర్ రెడ్డి
రాష్ట్ర అధికార ప్రతినిధి

వై ఎస్ వివేకానంద రెడ్డి హత్యలో తన పాత్ర ఉందని వస్తున్న ఆరోపణలకు సీఎం వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి జవాబు చెప్పాలి. ఈ హత్య వెనుక జగన్, ఆయన కుటుంబ సభ్యుల హస్తం ఉందని రాష్టంలో ప్రచారం జరుగుతున్నది. జగన్ భార్య భారతి మేనమామ భాస్కర్ రెడ్డిని సిబిఐ అధికారులు అరెస్టు చేయగానే ఈ వాదనకు మరింత బలం చేకూరింది. వివేక రక్తచరిత్ర రచన. స్క్రీన్ ప్లే. దర్శకత్వం, నిర్వహణ మొత్తం జగన్ కనుసన్నల్లో జరిగిందని పులివెందులలో ఎవరిని అడిగినా చెపుతారు. హత్య జరిగిన తరువాత జరిగిన అన్ని పరిణామాలు విశ్లేషిస్తే అన్ని వేళ్ళూ జగన్ వైపు చూపుతున్నాయి. హత్యను అందరికంటే ముందు గుండెపోటుగా చిత్రీకరించిన ఎంపి విజయ సాయి రెడ్డి ఇప్పుడు కనిపించడం లేదు. తన బాబా యిని చంద్రబాబు హత్య చేయించారని ఆరోపించిన జగన్ ఇప్పుడు అసలు హంతకులకు వంతపాడుతున్నారు. వివేకా కూతురు డాక్టర్ సునితా రెడ్డి హంతకులను పట్టుకోవడానికి చేస్తున్న కృషికి అవరోధాలు కల్పిస్తున్నారు. జగన్ లాయర్లు సునీత రెడ్డికి వ్యతిరేకంగా, నిందితులకు అనుకూలంగా వాదిస్తున్నారు.వై ఎస్ భాస్కర్ రెడ్డి అరెస్టు కాగానే జగన్ కార్యక్రమాలు అన్నీ రద్దు చేసుకున్నారు. లాబీయిస్టు, జ్యోతిష్కుడు విజయకుమార్ ను తాడేపల్లి ప్యాలెస్‌కు పిలిపించి తప్పించుకునే మార్గం వెదికారు. కనీసం తనదాకా రాకుండా చూడమని ప్రాధేయ పడ్డారు. విజయ కుమార్ తరచూ ప్రముఖులతో తిరుమలలో శ్రీవారిని దర్శించు కోవడం అందరికీ తెలుసు. జగన్, గతంలో 50 మంది టీటిడి ప్రత్యేక ఆహ్వానితులలో ఆయనను ఒకరిగా నియమించారు. కోర్టు ఈ నియామకం చెల్లదని తీర్పు చెప్పింది. అయినా ఆయన టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి, కార్య నిర్వహణాధికారి ధర్మా రెడ్డి ప్రాపకంతో తిరుమలలో ప్రముకుఖునిగా చలామణి అవుతున్నారు. వారే అయనను బెంగళూరు నుంచే చార్టెడ్ విమానంలో అమరావతికి తీసుకొచ్చారు. ఎంపి వై ఎస్ అవినాష్ రెడ్డి అరెస్టు కాకుండా కోర్టులో ముందస్తు బెయిలు పిటీషన్ వేశారు.జగన్ ఈ నెల 21న లండన్ పర్యటనను కూడా రద్దు చేసుకుంటారని వార్తలు వస్తున్నాయి. నిజానికి ఇందులో ఆయన ప్రమేయం లేక పోయి ఉంటే చట్టం తన పని తాను చేస్తుందని చెప్పేవారు. భాస్కరరెడ్డి, అవినాష్ రెడ్డిలను పార్టీ నుంచి బహిష్కరించి ఉండే వారు. అలా కాకుండా హత్యకు రకరకాల కారణాలు ఉన్నాయంటు వైకాపా శ్రేణులు పుకార్లు పుట్టిస్తున్నా ఖండించడం లేదు. తొలి నుంచీ జగన్ కు వివేకాపై కోపం పగ ఉందని పలు సంఘటనలు పరిశీలిస్తే తెలుస్తుంది. ఆయనకు ఎమ్మెల్యే, ఎంపి టిక్కెట్టు ఇవ్వలేదు. స్తానిక సంస్థల ఎన్నికల్లో బలం ఉండీ వివేకా ఓడిపోతే కారణాలు తెలుసుకునే ప్రయత్నం చేయలేదు.భాస్కర్ రెడ్డి, అవినాష్ రెడ్డి తన ఓటమికి కారణం అంటూ వివేకా ఆగ్రహం వ్యక్తం చేసినా జగన్ పట్టించుకోలేదు. ఆయన హత్యను గుండె పోటు లేదా సహజ మరణంగా చిత్రీకరించే ప్రయత్నాలు చేశారు.వారి స్వంత పత్రిక, చానల్లో అలా ప్రచారం చేయించారు. అది కుదరక పోవడంతో చంద్రబాబుపై నేరం నెట్టేసి లభపడాలని కుట్ర పన్నారు. ఆయనతో పాటు లోకేష్, బిటెక్ రవి, ఆదినారాయణ రెడ్డిపైన అభాండాలు వేశారు.అప్పటిలో చంద్రబాబు ముఖ్య మంత్రిగా ఉన్నందు వల్ల పోలీసులపై నమ్మకం లేదన్నారు. ఆయనే స్వయంగా సీబీఐ విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు సిబిఐ అధికారులు చంద్రబాబు, సునితా రెడ్డితో కుమ్మక్కు అయ్యారని బురద చల్లిస్తున్నారు. అడుగడుగునా కేసును నీరు కార్చడానికి జరుగుతున్న ప్రయత్నాల వెనుక జగన్ హస్తం ఉందని అందరికీ తెలుసు. భాస్కర్ రెడ్డి అరెస్టు కాగానే కుట్రలు, కుతంత్రాలతో ఆరితేరిన సజ్జల రామకృష్ణా రెడ్డి ఇతర నాయకులతో సుదీర్ఘ చర్చలు జరిపారు. ఆయన ప్రతి చర్య అనుమానాస్పదంగానే ఉంది. ఇప్పుడు సిబిఐ దర్యాప్తుపైనే అనుమానాలు వ్యక్తం చేస్తూ ప్రచారం మొదలు పెట్టారు. కళ్ళు మూసుకుని పాలు తాగుతూ తనను ఎవరూ చడాలేదని భావించే పిల్లిలాగా జగన్ ప్రవర్తిస్తున్నారు. ఇప్పటికైనా ఆయన మీడియా ముందుకు వచ్చి వాస్తవాలు మాట్లాడాలి. నైతిక విలువలకు కట్టు బడి సీఎం పదవికి రాజీనామా చేసి పరువు కాపాడు కోవాలి. మహేష్ బాబు హీరోగా నటించిన అతడు సినిమాలో కోటా శ్రీనివాస్ రావు పాత్రను జగన్ ఒక సారి గుర్తుకు తెచ్చుకుంటే వివేకం కలుగుతుంది.

Chaitanyaratham Multimedia Digital Edition uploaded by Gurajala Malyadri on behalf of TELUGU DESAM PARTY. Phone: 9848032773